ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 306, పేజీలు : 16 వెల : 6.50

'ఇండియా' కూటమి భేటీకి పలు పార్టీలు డుమ్మా

అత్యంత సురక్షిత నగరం కోల్‌కతా

5లో


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పైకప్పులు ఎగిరిపోయిన ఇండ్లు


కృష్ణాజిల్లాలో వరదనీటిలో మునిగిన పంటపొలాలు


జంగారెడ్డిగూడెంలో నీట మునిగిన వరిపంట

## తేరుకున్న తిరుపతి జిల్లా

**తిరుపతి, డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగురోజులు తిరుపతిజిల్లా ప్రజల జన జీవనంస్తంభింపజేసి, కాలువలు,చెరువులు, నదులు పొంగి ప్రవహించేలా జలమయం చేసిన మిచౌంగ్ తుఫాన్ మంగళవారం ఉదయం తీరం దాటడంతో తిరుపతి జిల్లాలో వర్షం వీడింది. మంగళవారం నెల్లూరు–బాపట్లవద్ద తీరం దాటడంతో తిరుపతి జిల్లా వర్షం బారినుండి తేరుకుంది. ఉదయం నుండి మేఘావృతమైనప్పటికీ చినుకుపడలేదు. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో సూర్యుడు కనిపించడంతో ప్రజలు కొంత వరదనుండి తేరుకున్నారు. ముఖ్యంగా తుఫాన్‌తో భారీ వరదలతో తిరుమల కొండల్లోంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో తిరుమలలోని ఐదు జలాశయాలు నిండాయి. గేట్లు ఎత్తివేయడంతో వరదనీరు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయంకు ఉధృతంగా చేరుతోంది. ఈ నీరు తిరుపతి చుట్టుపక్కల చెరువుల్లోకి చేరింది. లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయంగా మారాయి. కాలనీలు నీటిలో మునిగాయి. గతం కంటే ఈవరదలకు కొన్ని కాలనీలు వర్షంనీటి నుండి విముక్తి లభించింది. గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి పరిసరాల్లోనే 30సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి జిల్లాలో 5,994మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి నగరంలోనే 120.2 మిల్లీమీటర్లు, రూరల్‌లో 98.4 మిల్లీమీటర్లు, రేణిగుంట 104.2, గూడూరులో 271.6మిల్లీ మీటర్లు, నాయుడుపేట 241.4, శ్రీకాళహస్తి 226.4 మిల్లీ మీటర్లు, సూళ్లూరు ≫2

# మిచౌంగ్ తుపాను కల్లోలం

స్తంభించిన జనజీవనం - రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం

వంద కి.మీ వేగంతో ఈదురుగాలులు

రెండు లక్షలకు పైగా హెక్టార్లలో పంట నష్టం

134 రైళ్లు, 50 విమాన సర్వీసులు రద్దు

ఉద్యాన పంటలకు తీరని నష్టం

నాలుగు మీటర్ల ఎత్తు ఎగసిన సముద్రపు అలలు

విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

5 జిల్లాల్లో తుపాను విధ్వంసం

బాపట్లకు సమీపంలో తీరం దాటిన తుపాను


ఏలూరు జిల్లాలో నీట మునిగిన వరిపనలు


అన్నమయ్య జిల్లాలో తుపాను ధాటికి నేలకొరిగిన అరటితోటలు

**విజయవాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** మిచౌంగ్ తుఫాను రాష్ట్రాన్ని కుదిపివేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు ఐదుజిల్లాలు అల్లాడిపోయాయి. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు భారీ నష్టం సంభవించింది. రహదారులు కొట్టుకుపోవడంతో అనేక ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. సముద్రతీర ప్రాంతంలో సుమారు నాలుగు మీటర్ల మేర రాకాసి అలలు ఎగసి పడ్డాయి. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడంతో విద్యుత్ స్థంభాలు నేలకొరిగిపోగా,ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆదివారం అర్థరాత్రి నుంచి ప్రారంభమైన వర్షం ఏకధాటిగా మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. మచిలీపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో పదో నెంబరు, కాకినాడ పోర్టులో 9వనెంబరు ప్రమాద హెచ్చరిక సూచిక ఎగురవేశారు. బాపట్లకు సమీపంలో తీరందాటడంతో తుఫాను తీవ్రత కొంతతగ్గింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విశాఖపట్నం నుంచి నేవీ బృందాలు రంగంలో దిగాయి. కృష్ణా జిల్లాలో 25మండలాల్లో తుఫాను ప్రభావం చూపించింది. 68 వేల హెకార్లలో వరి, 212 హెక్టార్లలో పత్తి, 162 హెక్టార్లలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. 11వేల మందిని ఈ కేంద్రాలకు తరలించారు. 22 కోట్ల రూపాయలను తక్షణ సహాయక చర్యలకు కేటాయించారు. నాలుగు లక్షల టన్నుల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నట్లు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి తెలిపారు. భారీ వర్షాలతో తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. ద్విచక్రవాహనాలను రాత్రి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఇచ్చారు. తుఫానుతో రైల్వే శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ నుంచి దక్షిణాదికి వెళ్లే రైళ్లను రద్దు చేశారు. ఉత్తరాది నుంచి వచ్చే రైళ్లను హైదరాబాద్‌లో నిలిపివేశారు.మొత్తం 134రైళ్లను పాక్షికంగాను, పూర్తిగాను రద్దు చేశారు. నెల్లూరుజిల్లాలో సోమశిలకు వరదనీరు పోటెత్తింది. ఈ జలాశయానికి సాయంత్రం వరకు సుమారు 32 టిఎంసిల నీరు చేరింది.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, మంత్రులు, శాసన సభ్యులు సహయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సీఎం జగన్ తుఫాను పరిస్థితులపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జోగి రమేష్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో వర్షం ప్రభావంతో పంటల కు తీరని నష్టం వాటిల్లింది. తుఫాను ≫2

# దెబ్బతిన్న ధాన్యానికి పరిహారం



రైతులకు భరోసా ఇచ్చిన సీఎం జగన్

తుపాను సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష

211 సహాయక శిబిరాల్లో 9,500 మందికి ఆశ్రయం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను ప్రభా విత జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం కచ్చితంగా నష్ట పరిహారాన్ని అందిస్తుందని సీఎం జగన్ స్పష్టం చేసారు. ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని,ఏ స్థితిలో ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.చేతికి అంది వచ్చిన ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధరను చెల్లించి కొనుగోలు చేస్తోందన్నారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా గట్టి భరోసాను ఇవ్వా లన్నారు.సైక్లోన్ ఎఫెక్ట్ ఉన్న చోట్ల సహయక చర్యలు ముమ్మరం గా ఉండాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాలో సహా యకార్యక్రమాలపై మంగళవారం ఉదయం సీఎం జగన్ తన మజిలీ కార్యాలంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తుఫాను పరిస్థితులపై ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెల్లూరు–కావలి మధ్య సగం ల్యాండ్‌ఫాల్, సగం సముద్రంలో తుఫాను గమనం ఉందని అధికారులు తెలిపారు,చీరాల బాపట్లమధ్య పయనించి అక్కడ తీరం దాటుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. తిరుపతి.నెల్లూరు జిల్లాలో తుఫాను ప్రభావం నేటి ఉదయం నుంచి తగ్గుముఖం పడుతుందన్నారు. తిరుపతి,నెల్లూరు జిల్లాలో తుఫాను సహాయక చర్యలు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రకాశం,గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లును అప్రమత్తం చేసామన్నారు. ఇప్పటి వరకు 211 సహాయక శిబిరాల్లో సుమారు 9500 మంది ఉన్నారని వెల్లడించారు.వారందరికి మంచి సదుపాయాలు అందించాలని సీఎం ఆదేశించారు.నెల్లూరు.తిరుపతి సహా తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. మనుషులు,పశువులు మరణించినట్లు సమాచారం అందితే 48గంటల్లో పరిహారం అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.తుఫాను తగ్గిన వెంటనే వెంటనే పంట నష్టానికి సంబంధించి ఎన్యుమరేషన్ కుడా ప్రారంభం కావాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్ధవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశించారు. తుఫాను సహయక శిబిరాల్లో ఉన్న పునరావాశితలకు మంచి ఆహారం, నీరు, పాలు అందించాలన్నారు. విధిగా ప్రతి శిబిరంలో వైద్యుసేవలు అందుబాటులో ఉండా లన్నారు.తక్షణ సహాయక చర్యల కోసం రూ.రెండు కోట్లు చొప్పున తుఫాను ప్రభావిత జిల్లాలకు కేటాయించామని తెలిపారు.తుఫాను ప్రాంతాలో రవాణా వ్యవస్థ దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ, విపత్తునిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార ్యదర్శి జి,సాయిప్రసాద్,సీసీఎల్‌ఏ కార్యదర్శి ఇంతియాజ్, సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# తుపాను బాధితులకు అన్నం పెట్టలేరా?

ప్రభుత్వానికి సన్నద్ధతా లేదు... బాధితులకు సాయమూ లేదు: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్ బాధిత ప్రజలకు తక్షణమే అవసరం అయిన ఆహారం, నీరు, షెల్టర్ ఇవ్వటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధతా లేదని బాధితులకు సాయం లేదని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు.తమకు కనీసం భోజనం కూడా పెట్టలేదని, ప్రభుత్వం స్పందన సరిగాలేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు తెలిపారు. తుఫాన్ ప్రభావంపై దాదాపు 12వేలమంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో చంద్రబాబు మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడకుండా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వెంటనే భోజనం, మంచినీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదన్నారు. దీనికి క్షేత్రస్థాయి పరిస్థితులే నిదర్శనమని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా ప్రజలను అలర్ట్ చేయటంలో విఫలమయ్యారని, వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు.

**హుద్‌హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో సాయం:** విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవటానికి టిడిపి ≫2

## తెలంగాణ కొత్త సిఎంగా రేవంత్



పలువురు సీనియర్లు పోటీపడినా ఆయన్నే ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం

**హైదరాబాద్,డిసెంబర్5,ప్రభాతవార్త:** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తీసుకొంది. ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించగానే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. తెలంగాణ సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డి ఎంపిక చేశామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ≫2

# జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

## ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు 18 నుంచి

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు.అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2ప్రారంభించాలన్నారు.ఈ రెండో దశ కార్యక్రమంలో గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో పలు అంశాలు ప్రస్తావించారు.రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య,,ఆరోగ ్యసేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్మశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు,ఎఎన్ఎంలు,ఆశావర్కరులు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు.డిసెంబరు10 నుంచి కొత్త ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వాలన్నారు.కొత్త ఆరోగ్యశ్రీకార్డులను ఈ నెల 20 నుంచి ఇవ్వాలని భావించామన్నారు..అయితే ముందస్తు షెడ్యూల్‌ను అనుసరించి 18నుంచే ఇవ్వాలని నిర్ణయణం తీసుకున్నామని తెలిపారు.1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లుప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు,జగనన్న ఆరోగ సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు.ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు. దిగువ స్దాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందురన అదే సమయంలో వారికి మందులు అందాయా?, లేవా? అనే దానిపై పరిశీలన చేయాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9 ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆయన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఆస్పత్రుల వారిగా ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు. చికిత్స అవసరమై వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు.అధికారుల నివేదికలను అనుసరించి ప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైనవారు 86,690మంది ఉన్నారన్నారు.ఇందులో ≫2

06-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:50 AM Page 1





నెల్లూరు జిల్లాలో కనుపురు కాల్వ కట్టతెగి పంట పొలాలను ముంచెత్తిన దృశ్యం



బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ వద్ద ఈదురుగాలులకు దెబ్బతిన్న పోలీసు చెక్‌పోస్టు

# మిచౌంగ్ తుపాను కల్లోలం

≫ తీరందాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరికలు జారీ చేశారు. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తిరుమలలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. తుఫాను ప్రభావంతో నెల్లూరు. ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 10 సెంటీమీటర్లు కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. మచిలీపట్నంలో 14.9 సెంటీ మీటర్లు, బాపట్ల 21 సెంటీమీటర్లు, ఎడ్లలిలో 24 సెంటీ మీటర్లు, నాయుడుపేటలో 28.7 సెంటీ మీటర్లు, చిల్లకూరులో 33 సెంటిమీటర్లు, తిరుపతి జిల్లా చిట్టేడులో అత్యధికంగా 39 సెంటీమీటర్లు, నెల్లూరు జిల్లా మనుబోలులో 36.8 సెంటీమీటర్లు, తిరుపతి జిల్లా అల్లంపాడులో35 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఎగురామాపురం ప్రాంతాల్లో 80 ఎకరాల్లో వరి, 500ల ఎకరాలకు పైగా మొక్కజొన్న, 100 ఎకరాల వరకు మిర్చి, రెండువేల ఎకరాలకుపైగా పొగాకు, 30 ఎకరాల్లో పసుపు, 100 ఎకరాల్లో మినుము, ఉలవ పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం 20 మీటర్లు ముందుకు వచ్చింది. అక్కడి తుఫాను రక్షిత భవనంలో స్థానిక గిరిజనులకు పునరావాసం కల్పించారు. వర్షం, ఈదురుగాలు తీవ్రతకు సూర్యలం బీచ్ పోలీస్ అవుట్ పోస్టు కూలిపోయే స్థితికి చేరుకుంది. భారీ వర్షాలకు బాపట్ల పట్టణంలో రోడ్లపై రెండు అడుగల లోతులో నీరు వచ్చి చేరింది. రోడ్లపై చెట్లు ,విద్యుత్తు స్తంభాలు కూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్పకట్లలో వేలాది ఎకరాల వరిపంట నీట మునిగింది, కర్లపాలెంలో పచ్చిమిర్చి, కొరిసపాడులో పొగాకు పంటలు నీటమునిగాయి, కృష్ణా జిల్లా దివిసీమలో పంటలకు తీవ్రనష్టం జరిగింది. అరటి, తమలపాకు తోటలు దెబ్బతిన్నాయి. వరితో పాటు ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్తు స్తంబాలు కూలిపోయాయి. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంలో అరటి తోటలకు తీరని నష్టం జరిగింది. నేతివారిపల్లి, నగరిపాడు పరిధిలో 25వేల ఎకరాల్లో అరటి చెట్లు నేలకులాయి. నెల్లూరు జిల్లాల్లో వెంకటాచలం మండలం పులతిగలపాడు వద్ద కనుపురు కాలవ తెగి పంట పొలాలను ముంపుకు గురిచేసాయి. ఈ ప్రాంతాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. ప్రత్యేకాధికారి హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణ్ పరిశీలించారు. కడప నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాలు గ్రామాల్లో రోడ్లు కాల్వలను తలపిస్తున్నాయి. తుఫాను కారణంగా ప్రభుత్వం ఎక్కడిక్కడ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది.

# తేరుకున్న తిరుపతి జిల్లా

≫ పేట 222.2,తడ 199 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. అన్ని చోట్లా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జలమయంగామారింది. మంగళవారం ఉదయం మళ్లీ వర్షం కురిస్తే జనజీవనం స్తంభించిపోయే ప్రమాదం కనిపించింది. అయితే తుఫాన్ తీరందాటడంతో తిరుపతి జిల్లా వాసులు కొంతవరకు ఊపిరిపీల్చుకునే పరిస్థితులు వచ్చాయి. కాగా రోడ్లన్నీ జలమయంగా మారడం, వంకలు, నదులుపొంగి ప్రవహించడంతో చాలా వరకు వాహనాలు రాకపోకలకు పూర్తిగా స్తంభించిపోయాయి. రెండురోజులు వరదనీటితో తిరుపతి జిల్లాను ముంచెత్తింది. రేణిగుంట విమానాశ్రయం రన్‌వే కూడా నీటమునిగింది. రెండురోజులు విమానాశ్రయం మూసివేసి విమానాలు రద్దయ్యాయి. మంగళవారం వర్షం లేకపోవడంతో బుధవారం పరిస్థితులు పూర్తిగా తేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# తుపాన్ బాధితులకు అన్నం పెట్టలేరా?

≫ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించామని, హుద్‌హుద్ సమయంలో జీఓ 9 ద్వారా , తిత్లీ సమయంలో జీఓ 14 ద్వారా నష్టపరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా, ఉదారంగా వ్యవహరించాలన్నారు. టిడిపి హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఎలా కోతలు పెట్టిందీ.. అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు.. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతరు భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అప్రూవర్‌గా ఏ-13 నిందితుడు చంద్రకాంత్

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ13 నిందితుడు చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారారు. ఆయనను మంగళవారం సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచింది. స్కిల్ స్కామ్ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు నిందితుడు చంద్రకాంత్‌షా న్యాయమూర్తి కి వివరించారు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారి స్కిల్ స్కాంకు కీలక బాధ్యులు, చోటు చేసుకున్న పరిణామాలు తెలియజేస్తానని చంద్రకాంత్ కోర్టుకు తెలిపారు. తనను ఈ కేసులో సాక్షిగా పరిగణించాలని కోరారు. చంద్రకాంత్‌షా వాంగ్మూలాన్ని నమోదు చేస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి5కి వాయిదా వేసింది. అప్రూవర్‌గా మారే అంశంపై చంద్రబాబు గత నెలల్లో ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసారు. ఈ కేసులో నిందితునిగా ఇప్పటికే చంద్రకాంత్ అరెస్టయి బెయిల్‌పై వచ్చారు. ఆయన గతంలోను స్కిల్ స్కాం కేసులో బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నిధులను ఎలా కొల్లగొట్టిందీ వివరిస్తూ గుంటూరులోని న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చారు. స్కిల్ స్కామ్‌లో విపక్షనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన 52 రోజులు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. గత నెలలో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ పరిణామాల నడుమ కేసులో ఏ-13 నిందితుడు అప్రూవర్‌గా మా రేందుకు ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## చంద్రబాబుపై పిటి వారెంట్లను

# తిరస్కరించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్లుకు విచారణ అర్హత లేదని స్పష్టం చేసింది. చంద్రబాబు సిల్కడెవలప్‌మెంట్ స్కాంలో నిందితునిగా అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో ఆయనకు విజయవాడ ఏసీ కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు జ్యూడిషియల్ రిమాండ్‌ను విధించింది. 52 రోజుల పాటు ఆయన రిమాండ్‌లో ఉండి, తరువాత ఆరోగ్య కారణాలరీత్యా ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన ప్రస్తుతం బయట ఉన్నారు. ఆయనకు తొలుత ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా తరువాత సాధారణ బెయిల్ ఇచ్చింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఆ కేసు సుప్రీంకోర్టు విచారణ పరిధిలో ఉంది. చంద్రబాబు రిమాండ్‌లో ఉండగానే ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో విచారించాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్లు కోసం పిటిషన్ దాఖలుచేసింది. ఈ కేసుల్లో చంద్రబాబు ముం దస్తు బెయిల్ బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తొందరపడి ఈ కేసుల్లో చంద్ర బాబును అరెస్ట్ చేయవద్దని ఏపీ హైకోర్టు ఆదే శాలు ఇచ్చింది. ఈ పరిణామాల నడుమ చంద్రబాబు బెయిల్‌పై సామాన్య జీవితంలో ఉన్నందున ఆయన కేసుల విషయంలో పీటీ వారెంట్లు వర్తించవని విజయవాడ ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. వాటికి విచారణ అర్హత లేదని ఏసీబీ కోర్టు వెల్లడించింది.

# రాయలసీమ వర్సిటీ విసి, రిజిస్ట్రార్‌లకు హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు ఏపీ హైకోర్టు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసింది. ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వలేదని, గతంలో కళాశాలల యాజమాన్యాలు ఏపీ హైకోర్టులో వ్యాజ్యం వేసాయి. దీనిపై విచారణను హైకోర్టు చేపిటి ్ఠంది. విద్యా సంవత్సరం నష్టం కాకుండా ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని పిటిషన్‌దారులు హైకోర్టులో అభ్యర్థించారు.

అన్ని సదుపాయాలు నిబంధనలను అనుసరించి తమ కళాశాలలకు ఉన్నాయని తెలిపాయి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని వారు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేసారు. ఈ కేసును విచారించిన హైకోర్టు కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని ఆదేశించింది. ఆ మేరకు రాయలసీమ విశ్వవి ద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదే శాలను రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు అమలు చేయ లేదు. దాంతో కళాశాలల యాజమాన్యాలు మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చాయి. ఈ కేసును విచారణను చేపట్టిన హైకోర్టు మంగళ వారం రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు న్యాయస్థానం ముందుకు హాజరు కావాల్సి ఉందని స్పష్టం చేసింది. ఇది తప్పని సరైన పరిస్థితుల్లో రాయల సీమ విశ్వవి ద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు కోర్టుకు రానందున ఇరువురికి హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంటును జారీ చేసింది.

# జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

≫ 73,602 మందిని ఇప్పటికే చికిత్స కు పంచారు. వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు. వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు. ఇందులో 15,786 మందికి సర్జరీలు, ట్రీట్‌మెం టులు పూర్తయ్యాయని అధికారుల వెల్లడిం చారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ముద్దా తిరుమల కృష్ణ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె. నివాస్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల. డిహెూసమణి. ఏపీఎంఎస్‌డీఐడీసీ వీపీ అండ్ ఎండీ డి. మురళీధర్‌రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ సీఈఓఎస్ వెంకటేశ్వర్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్. గుల్జార్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 562279
2nd Prize Rs.7000/- 97168
3rd Prize Rs.3500/-
05015 16608 32537 34667 58625
62042 66320 69725 82557 87111
4th Prize Rs.200/-
1075 2186 3168 6963 7838 7931 8826
9384 9421 9661
5th Prize Rs.100/-
1168 1260 1619 2137 2464 5039 5968
6255 8921 9635
6th Prize Rs.50/-
0235 1263 3058 4559 6147 7281 8794
0315 1313 3563 4572 6221 7420 8866
0551 1426 3614 4748 6242 7513 9193
0575 1494 3722 4786 6308 7538 9371
0611 1508 3747 4942 6529 7777 9377
0699 1549 3927 4972 6582 8000 9539
0757 1695 3930 4987 6772 8050 9586
0848 1818 4044 5121 6804 8086 9601
0921 2049 4119 5199 7007 8251 9652
0943 2066 4200 5375 7053 8257 9957
0973 2293 4222 5457 7084 8373
1011 2441 4294 5719 7097 8382
1078 2596 4380 5960 7098 8424
1195 2747 4487 6085 7151 8673
1232 2961 4489 6095 7252 8769

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 635909
2nd Prize Rs.7000/- 65061
3rd Prize Rs.3500/-
03154 10322 19529 29968 39953
45112 50851 51521 58837 83342
4th Prize Rs.200/-
0551 0854 1631 3000 3114 3747 3858
4567 6807 7572
5th Prize Rs.100/-
0187 0813 0865 1804 2601 3285 3608
7745 9095 9567
6th Prize Rs.50/-
0141 1608 3462 4610 5865 7040 8695
0257 1663 3524 4638 5932 7097 8951
0381 2020 3582 4711 5963 7102 9126
0408 2050 3646 5012 5971 7107 9151
0517 2165 3757 5016 6050 7202 9177
0539 2212 3800 5022 6070 7231 9184
0568 2389 3845 5043 6282 7245 9237
0590 2426 4040 5176 6504 7415 9307
0621 2788 4156 5234 6586 7525 9780
0738 2841 4257 5249 6615 7759 9899
0978 2941 4366 5368 6681 7782
1091 3011 4391 5388 6707 7817
1250 3090 4447 5634 7008 7854
1316 3188 4467 5704 7027 8516
1399 3247 4509 5754 7031 8647

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 839737
2nd Prize Rs.7000/- 41335
3rd Prize Rs.3500/-
03791 03820 18802 20337 29008
37986 53652 62853 80224 99946
4th Prize Rs.200/-
0424 2871 3464 3625 4332 4528 5173
8013 8743 9876
5th Prize Rs.100/-
1471 2255 4183 4239 4350 7976 8336
9037 9203 9434
6th Prize Rs.50/-
0089 1426 3185 4234 6258 7815 9036
0178 1490 3283 4303 6260 7943 9211
0187 1594 3318 4521 6520 8077 9253
0200 1848 3483 4663 6543 8089 9267
0222 2013 3556 4712 6646 8163 9520
0388 2126 3588 5046 6746 8222 9658
0521 2171 3658 5594 6894 8242 9663
0635 2311 3698 5677 6953 8412 9699
0930 2377 3935 6000 7024 8470 9794
0961 2545 4091 6010 7110 8494 9949
1008 2711 4170 6047 7329 8561
1081 2886 4177 6064 7443 8586
1109 2920 4220 6075 7510 8767
1210 3114 4222 6079 7529 8798
1327 3125 4229 6144 7690 8825

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 481628
2nd Prize Rs.7000/- 53397
3rd Prize Rs.3500/-
18123 28732 32946 33782 59984
62251 72018 81890 87304 97051
4th Prize Rs.200/-
0753 1241 1930 2657 4249 4329 4884
7053 7801 8703
5th Prize Rs.100/-
2038 4614 4926 5319 5365 6679 8194
8614 8870 9462
6th Prize Rs.50/-
0003 1912 3355 4654 5771 6730 8605
0105 2007 3369 4707 5786 6735 8628
0169 2008 3395 4785 5890 6850 8734
0194 2107 3557 4817 5905 6934 8738
0427 2129 3617 4954 5971 7006 8792
0522 2512 3749 5119 5977 7105 8942
0630 2519 3876 5170 6010 7141 9023
0749 2549 3947 5226 6013 7373 9439
0758 2555 4058 5254 6382 7409 9639
1080 2619 4210 5366 6414 7472 9744
1102 2844 4448 5467 6424 7574
1165 2967 4500 5486 6451 7746
1184 3107 4601 5505 6559 7966
1321 3341 4630 5535 6599 8357
1669 3345 4634 5645 6703 8565

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 276263
2nd Prize Rs.7000/- 04271
3rd Prize Rs.3500/-
09366 09548 22983 30171 33481
40599 53404 73903 75103 97561
4th Prize Rs.200/-
0871 1131 2042 3904 4177 7965 9167
9340 9649 9922
5th Prize Rs.100/-
0966 1286 1380 1614 2266 3960 5510
6869 6908 7582
6th Prize Rs.50/-
0164 1546 3118 5137 7267 8328 9311
0167 1747 3218 5191 7271 8331 9338
0180 1796 3239 5195 7307 8367 9394
0184 1877 3448 5289 7488 8428 9722
0288 1987 3505 5341 7568 8445 9728
0448 2024 3598 5343 7599 8505 9743
0462 2114 3947 5401 7674 8624 9762
0510 2204 3966 5580 7700 8831 9820
0786 2207 4125 6270 7709 8835 9901
0854 2396 4157 6451 7788 8851 9972
1143 2502 4258 6763 7929 8871
1171 2579 4400 6983 7979 8974
1235 2864 4542 7030 8071 9045
1311 2950 4668 7048 8253 9132
1391 2973 4678 7139 8319 9210

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 187586
2nd Prize Rs.7000/- 90216
3rd Prize Rs.3500/-
01414 08353 16468 35402 39987
60582 77562 83755 93147 96794
4th Prize Rs.200/-
0243 0690 1910 2248 2444 5777 6808
7222 9364 9898
5th Prize Rs.100/-
0008 0141 0788 1347 2405 4259 4864
5728 6960 8494
6th Prize Rs.50/-
0207 1740 3545 4914 5818 7092 8498
0261 1916 3677 5054 5829 7160 8609
0267 2011 3718 5145 5838 7479 8720
0350 2101 3818 5149 6023 7503 8725
0445 2366 3989 5154 6061 7512 8740
0720 2392 4043 5158 6103 7642 8804
0806 2533 4088 5168 6373 7701 9175
0919 2598 4309 5173 6406 7992 9423
1108 2629 4312 5249 6422 8054 9607
1296 2705 4343 5352 6440 8058 9664
1304 2897 4434 5359 6737 8121
1312 3023 4525 5420 6876 8179
1506 3088 4650 5435 6932 8261
1592 3422 4711 5533 6994 8396
1693 3526 4812 5572 7055 8405

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 315223
2nd Prize Rs.7000/- 20243
3rd Prize Rs.3500/-
01455 02007 24414 24650 29348
61591 62148 64438 77199 82086
4th Prize Rs.200/-
0181 0708 1604 1718 1806 5548 5677
6151 8881 9626
5th Prize Rs.100/-
2044 2172 3695 3737 4467 5341 7245
7915 8075 9221
6th Prize Rs.50/-
0145 1932 3189 4379 5058 7159 8845
0152 1976 3355 4392 5221 7309 9051
0673 2197 3435 4446 5343 7396 9225
0752 2302 3477 4490 5367 7442 9250
0788 2462 3588 4511 5674 7485 9256
1062 2596 3648 4541 5679 7537 9565
1089 2614 3865 4575 6023 7559 9645
1151 2616 3948 4619 6135 7870 9738
1194 2689 3964 4688 6389 7906 9765
1249 2829 4022 4711 6420 8151 9902
1346 2890 4141 4719 6564 8411
1424 2898 4221 4851 6603 8453
1583 2928 4276 4936 6623 8457
1726 2937 4298 4945 6900 8711
1735 3056 4304 4950 7016 8712

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 913133
2nd Prize Rs.7000/- 62564
3rd Prize Rs.3500/-
01761 02080 18307 30792 39379
61165 75716 77055 89895 90043
4th Prize Rs.200/-
1805 2252 2794 3738 4167 5406 7452
8345 8507 9286
5th Prize Rs.100/-
2140 2262 3417 4146 6045 7830 8225
9594 9958 9970
6th Prize Rs.50/-
0106 1572 3154 4762 5726 7715 9243
0130 1699 3283 4849 6069 7757 9409
0202 2047 3515 4943 6127 7809 9484
0266 2131 3870 4979 6251 7824 9494
0422 2233 3898 5253 6391 7833 9502
0428 2326 3946 5282 6393 7840 9676
0452 2378 3973 5287 6539 7851 9811
0720 2526 4080 5305 6753 8417 9837
1146 2668 4109 5313 6784 8450 9925
1265 2720 4292 5328 6878 8678 9985
1313 2893 4301 5337 6936 8722
1329 2974 4494 5472 7048 8737
1393 2981 4584 5541 7147 9171
1457 3112 4610 5561 7508 9182
1569 3137 4680 5579 7677 9227

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 653600
2nd Prize Rs.7000/- 44830
3rd Prize Rs.3500/-
04379 05707 12225 23878 34126
55328 57711 60236 84940 95704
4th Prize Rs.200/-
1676 1731 2198 3006 3625 4516 5023
5175 7086 9886
5th Prize Rs.100/-
0109 1114 1974 2637 4807 5327 5822
5922 6974 9686
6th Prize Rs.50/-
0222 1095 2160 3932 5618 7037 8894
0333 1202 2274 3958 5926 7187 9112
0360 1326 2386 4213 5971 7303 9134
0394 1393 2515 4255 6054 7353 9218
0485 1721 3000 4293 6182 7655 9331
0519 1767 3010 4426 6331 7782 9525
0578 1773 3031 4429 6496 7989 9568
0592 1834 3048 4435 6582 7992 9826
0598 1875 3351 4682 6590 8116 9926
0764 1907 3494 4936 6612 8141 9972
0836 1961 3674 4945 6756 8174
0867 2009 3731 5132 6822 8282
0956 2068 3750 5203 6928 8328
0999 2116 3779 5497 7014 8393
1074 2133 3829 5577 7032 8562

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 734336
2nd Prize Rs.7000/- 54998
3rd Prize Rs.3500/-
18930 24405 26761 36634 43154
53076 60334 70004 70747 94448
4th Prize Rs.200/-
0462 4038 4289 6550 6664 6708 8751
9198 9452 9918
5th Prize Rs.100/-
0811 0894 1431 2497 4187 5468 7060
7955 8236 9861
6th Prize Rs.50/-
0179 1177 2343 3873 5982 7697 8789
0219 1214 2528 3931 6065 7709 8886
0274 1299 2554 3989 6492 7744 8929
0353 1366 2669 4161 6530 7783 8957
0492 1370 2676 4420 6671 8075 9253
0575 1417 2880 4432 6705 8189 9351
0661 1538 2896 4575 6750 8292 9396
0666 1585 3168 4918 6842 8293 9705
0705 1602 3351 5054 6844 8318 9732
0726 1701 3374 5143 6980 8343 9763
0841 1706 3404 5180 7249 8347
0870 1708 3557 5258 7385 8441
0922 1855 3583 5800 7458 8476
1089 2109 3727 5927 7554 8675
1165 2248 3797 5969 7573 8723

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 546268
2nd Prize Rs.7000/- 57621
3rd Prize Rs.3500/-
13289 24114 35752 46848 68108
68638 79222 79909 81319 92254
4th Prize Rs.200/-
1192 1515 1705 2734 6950 7422 8025
8026 8325 9519
5th Prize Rs.100/-
0761 4831 7372 7498 7611 7951 9277
9450 9563 9954
6th Prize Rs.50/-
0000 1532 3137 4748 6201 7524 8966
0025 1600 3305 4795 6204 7544 9007
0229 1747 3337 4806 6228 7613 9152
0236 1812 3513 4890 6230 7623 9180
0287 1878 3611 4911 6338 8004 9208
0564 1981 3831 5118 6452 8028 9630
0609 2047 4049 5137 6472 8099 9669
0697 2092 4362 5232 6495 8141 9777
0732 2485 4395 5381 6567 8480 9896
0736 2517 4398 5406 6822 8544 9967
1047 2636 4413 5770 7261 8587
1099 2920 4470 5879 7288 8607
1100 2930 4516 5952 7314 8729
1322 2935 4555 5974 7462 8883
1333 3035 4572 5983 7499 8930

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 434942
2nd Prize Rs.7000/- 67645
3rd Prize Rs.3500/-
12570 23903 34244 45673 56844
67309 67837 78823 89449 91447
4th Prize Rs.200/-
1145 4274 4463 4758 4944 6692 6746
8601 8857 9742
5th Prize Rs.100/-
0108 0313 0749 2441 2669 3222 4125
5011 5870 5910
6th Prize Rs.50/-
0111 1140 2868 5052 6288 8257 9246
0175 1172 2946 5143 6298 8308 9399
0276 1334 3001 5196 6781 8396 9441
0281 1451 3302 5325 6986 8478 9500
0367 1463 3444 5350 7077 8540 9503
0438 1472 3467 5412 7185 8660 9799
0457 1478 3835 5431 7227 8696 9814
0479 1928 3987 5495 7615 8785 9893
0484 1953 4182 5632 7834 8792 9991
0534 2022 4238 5647 7869 8824 9993
0605 2086 4300 5695 7934 9085
0692 2298 4421 5747 8137 9157
0776 2402 4850 5795 8156 9210
0793 2763 4949 6073 8204 9211
0846 2764 5051 6136 8222 9242

# తెలంగాణ కొత్త సిఎంగా రేవంత్

≫ అధికారికంగా మంగళవారం సాయంత్రం ఆరున్నరకు ప్రకటించారు. తెలంగాణ సిఎంగా గురువారం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. సీనియర్స్ అందరికి న్యాయం జరుగుతుందని కెసి వేణుగోపాల్ ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా వినిపించింది. కానీ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన మంగళవారం సాయంత్రం వరకు వెలువడకపోవడంతో ప్రతిష్ఠంభన కొనసాగుతూ వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం సీనియర్ల మధ్య పోటీ పెరగడంతో అనిశ్చితి కొనసాగుతోన్నది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏఐసిసి అధ్యక్షుడికి సిఎల్‌పి నాయకుడి ఎంపిక బాధ్యత అప్పగిస్తూ ఏక వాక్యతీర్మానం చేయడంతో ఢిల్లీ కోర్టులో బాల్‌పడింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించిందని మధ్యాహ్నం నుంచి ప్రచారం జరుగుతున్నా ఎవరు అధికార పీఠం అధిరోహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. సోమవారం రాత్రి ఏడుగంటలకు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం వుంటుందని ఏర్పాట్లు చేసుకున్నా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వల్ల అది వాయిదా పడింది. తెరవెనుక ప్రయత్నాలు ముఖ్యమంత్రి పదవి ఆశించేవారు తీవ్రంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డికి పాలనపగ్గాలు అందిస్తారని అందరు భావించినప్పటికి సిఎల్‌పి సమావేశానికి ముందు మాజీ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క ,మాజీ పిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తమ పేర్లను పరిశీలించాలని మొండిగా వారు వ్యవహరించడంతో అధిష్ఠానం కూడా అడుగు ముందుకు సాహసంగా వేయలేని పరిస్థితి నెలకొంది. గెలిచిన ఎమ్మెల్యేలలో 54 మంది మాత్రమే రేవంత్‌రెడ్డిని బలపరుస్తూ సంతకాలు చేశారని ఏఐసిసి పరిశీలకులు తెలుపుతున్నారు..ఢిల్లీలో మంగళవారం సాయంత్రం వరకు ఉత్కంఠభరింగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రముఖ నాయకులైన భట్టి విక్రమార్క, ఉత్తమకుమార్‌రెడ్డి ఢిల్లీకి చేరుకొని మల్లిఖార్జునఖర్గేను కలిసారు. మొదట ఉదయం పదిన్నరకు ఢిల్లీలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్‌తో ఉత్తమ్ కుమార్ సమావేశమైనారు. సిఎం అభ్యర్థిగా ఎవరి పేరు ప్రకటించినా తనకు ఆమోదమని ఉత్తమ్ తెలిపారు. మధ్యాహ్నం మల్లికార్జున ఖర్గేతో రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్ శివకుమార్ భేటి అయ్యారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాహుల్‌గాంధీ మొగ్గు చూపారు అంతేకాదు ఆయన పేరును ఖరారు చేయాలని కూడా సూచించారు. అనంతరం మంత్రి వర్గం కూర్పుతో సహ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చించారు. తొలుత శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపి అక్కడ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తెలిపి అనంతరం రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలనే నిర్ణయం చేశారు. అయితే సీనియర్ల ఈ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో హైదరాబాద్‌లో జరుగాల్సి న ముఖ్యమంత్రి ప్రకటన ఢిల్లీలోనే జరిపినారు. మంగళవారం మధ్యాహ్నం నిర్ణయం జరిగినప్పటికి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు ఇప్పటికి సిఎం అభ్యర్థినిర్ణయం కాలేదనిసాయంత్రం ఐదు వరకు ఖరాఖండిగా ఆయన చెపుతూనే వచ్చారు. ముఖ్యమంత్రి రేసులో నేను ఇప్పటికీ వున్నానని ఉత్తమ్ ప్రకటిస్తూ ఎంతకు వెనక్కి తగ్గలేదు. దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని ఏనాడు పార్టీలు మారలేదని ఏడుసార్లు వరుసగా గెలిచానని ఆయన ప్రకటించారు. భట్టీవిక్రమార్క నా పీపుల్స్ మార్చ్ కారణంగానే కాంగ్రెస్ పునర్జీవమైందనీ, నేటి విజయానికి కారణం అంటూ ఒత్తిడి పెంచారు. ఢిల్లీలో కెసి వేణుగోపాల్ నివాసంలో సాయంత్రం ఆరున్నర వరకు శివకుమార్, మాణిక్‌రావ్‌ఠాక్రే ఉత్తమ్ కీలక భేటి జరిగింది. రాహుల్‌గాంధీ మొదటి నుంచి రేవంత్ ఒక్కపేరును మాత్రమే ప్రకటించారని విశ్వసనీయసమాచారం. ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్, మురళీధర్ కూడా రేవంత్ పేరు మాత్రమే ఎంపిక చేశారనితెలిసింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే దీపాదాస్ మున్షీ, కర్నాటక మంత్రి కెకెజార్జ్ లు భట్టివిక్రమార్కవైపు మొగ్గుచూపారని తెలిసింది. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అజయ్‌కుమార్ మొగ్గుచూపారు. దీపాదాస్ మున్షి కెకెజార్జ్‌లు భటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి దామోదర రాజనర్సింహ పేరును సూచించారు. రాహుల్ గాంధీ రేవంత్‌కు మద్దతు పలకడంతో సీనియర్లు వెక్కి తగ్గారు. రేవంత్‌రెడ్డితో చర్చించి మంత్రి వర్గంకూర్పు చేయడానికి అదిష్ఠానం ఆయను ఢిల్లీకి పిలిపించింది. దీనితో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళారు. సీనియర్‌లు రేవంత్‌కు సిఎం పదవి రాకుండా విశ్వప్రయత్నం చేసినా చివరకు ఆయనకే ముఖ్యమంత్రి పదవి వరించింది.

**ముఖ్యమంత్రిగా ఎంపిక చేసిన నేతలకు కృతజ్ఞతలు : రేవంత్‌రెడ్డి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా నన్ను ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేకు, కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ కెసివేణుగోపాల్‌కు, రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరాకు ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావుఠాక్రే, డికెశివకుమార్‌లకు టిపిసిసి అధ్యక్షుడు సిఎల్‌పి నేత రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ కలలు కన్న ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణంకు కృషిచేస్తాని ఆయన ప్రకటించారు. తెలంగాణ ముఖ్య మంత్రిగా పారదర్శకంగా వ్యవహరించి వారి నమ్మకంను నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

**రేవంత్‌రెడ్డి ఇంటివద్ద నెలకొన్న సందడి :** ముఖ్యమంత్రి ప్రకటన కెసి వేణుగోపాల్ చేయగానే రేవంత్ రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద ఎత్తున ఆయన అభిమానులు కొడంగల్ నుంచి ఆయన ఓటర్లు ఇంటికి చేరి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లుపంచుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తంచేశారు.

**రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు :** రేవంత్‌రెడ్డి పేరు ఖరారుకాగానే హోటల్‌లో గత 48గంటలుగా బసచేస్తున్న ఎమ్మెల్యేలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌లో రేవంత్‌రెడ్డి ఉండే గది వద్ద పోలీసులు భద్రతను పెంచారు.

## వారం - వర్జ్యం

తేది : 06-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
నవమి రా.3.04, ఉత్తర పూర్తి,
వ.ఉ.11.40-1.28,
దు.ఉ.11.35-12.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**వృషభం :** అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**సింహం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది

**కన్య :** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధిపథంలో పయనిస్తారు. దైవదర్శనం.

**తుల :** నూతన వ్యక్తితో పరచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. మిత్ర వర్గంలో కొంతమంది మీతో విభేదిస్తారు.

**వృశ్చికం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. దైవ చింతన కలిగి ఉంటారు.

**ధనుస్సు :** ఎదుటి వారికి మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. చేబదుళ్ళను అధికంగా చేస్తారు.

**మకరం :** సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన. దైవదర్శనం.

**మీనం :** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-12Pg3exHMNWJQEo/p:Layout 1 1/1/02 7:37 AM Page 1



# మిచౌంగ్ తుపాను భీభత్సం - కుదేలైన అన్నదాత

## నేలకొరిగిన కొబ్బరి, అరటి, మునగ పంటలు





విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

### - అప్రమత్తమైన అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్షనేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ భీభత్సం సృష్టించడంతో ఈదురు గాలులకు అధిక వర్షపాతంతో కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిపోయి నష్టపోగా, పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్‌కు అంతరాయం కల్గింది. అధికారులు అప్రమత్తమై సకాలంలో సహాయక చర్యలు చేపట్టారు. కాట్రేనికోన మండలం కొప్పికుంట గ్రామంలో విద్యుత్ వైర్లుపై విరిగిపడిన కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు, కొప్పికుంట కుంట గ్రామంలో ఒక పెంకుటిల్లుపై పడిన కొబ్బరిచెట్లులను కోత మిషన్లతో రెస్క్యూటీమ్ తొలగించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడం వల్ల సావరం విద్యుత్ నగర్ రోడ్లన్నీ జలమయంగా మారాయి. ప్రజలు బయటకు రావాలంటే ఈ రోడ్లపై చాలా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలిసిన మున్సిపల్ కమీషనర్ వి అయ్యప్ప రాయుడు మంగళవారం నీట మునిగిపోయిన రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయించి నీటిని మళ్లించే ఏర్పాట్లు చేస్తానని తెలియజేశారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తొందర్లోనే డ్రైనేజీ నిర్మాణం చేపడతామని తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఎడతెరిపి లేని వర్షాలు, బలమైన గాలులు జిల్లాను గత మూడు రోజులుగా కుదిపేస్తున్నాయి. జిల్లాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ మిచౌంగ్ తుఫాను రైతులను కోలుకోని దెబ్బతీసింది. మరోవైపు సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ప్రత్యేకాధికారి జయలక్ష్మి, కలెక్టర్ హిమాన్షు పలువురు ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో పంట రైతులను ఆదుకునేందుకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టారు. రాజోలు ప్రాంతంలో టోర్నడో ఏర్పడటంతో స్థానికులు కలవరం చెందారు. తుఫానుతో సముద్ర తీరంలో అలల ఉధృతి ఆందోళన కలిగించింది. దాదాపుగా పది అడుగుల ఎత్తు వరకూ కెరటాలు ఎగసిపడుతున్నాయి. దీనికితోడు శబ్దం కూడిన గాలులతో సమీప గ్రామాల్లో కూడా కలకలం రేపింది. అయితే ముందస్తు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎసి్ప శ్రీధర్ అధికార యంత్రాంగంని అప్రమత్తం చేశారు. తుఫాను రక్షణ ప్రత్యేకాధికారి జయలక్ష్మి పరిస్థితులను సమీక్షించారు. తుఫాను ప్రభావంతో ఆదివారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుసు్తన్న భారీ వర్షాలు, వీసు్తన్న ఈదురుగాలులకు వరిచేలు నేలకొరిగాయి. అంబాజీపేట అమలాపురం, అయినవిల్లి, మామిడికుదురు తదితర మండలాల్లో కోత కోసిన పనలతో ఉన్న వరిచేలు భారీ వర్షాలకు పూర్తిగా ముంపు బారిన పడ్డాయి. జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేయగా 60వేల ఎకరాల్లో ఇంకా వరి కోతలు పూర్తి కావాల్సి ఉంది. కళ్లాల్లో ఉన్న ధాన్యం రాశులు కూడా ఈ వర్షాలకు మొలకలు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 30వేలు పైనే పెట్టుబడి అయిందని పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్లతో అన్నదాత కోలుకోలేని దెబ్బ తగులుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం తమను ఆదుకోవాలని పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సీడీ ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం దళారులు అయిన కాడికి దండుకోవడానికి చూస్తారని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం రంగు మారినా, మొలక వచ్చినా తేమ శాతం కూడా ఉన్న నిబంధనలు సడలించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. పంట పొలాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. అల్లవరం మండలం రెల్లిగడ్డలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటను రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మితో కలిసి పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పి.గన్నవరం నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పరిశీలించారు. మామిడికుదురు మండలం నగరం గ్రామంలో అధికారులతో కలిసి పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా వెంటనే కొనుగోలు చేసి, మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బలమైన గాలులకు కొన్ని చోట్ల వృక్షాలు, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సఃనేటిపల్లి మండలం మోరి గ్రామం శ్రీ ముసలమ్మ తల్లి ఆలయం వద్ద తుఫాన్ భీభత్సం వల్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ముంపు ప్రాంతాల్లో డ్రైన్లలోని తూడు, గుర్రపు డెక్కను ప్రభుత్వ యంత్రాంగం, ఉపాధి హామీ పథకం కింద కూలీలు ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. ట్రాన్స్‌కో, రోడ్ల భవనాలు, పంచాయతీలు, రెవెన్యూ తదితర శాఖల ద్వారా సహాయక చర్యలను ముమ్మరం చేశారు.



## మిచౌంగ్ తుపాన్‌తో డిస్కంకు రూ.13కోట్లు నష్టం

### విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన చిత్తూరు, తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్దరణ పనులు వేగవంతం చేసినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు తెలిపారు. ఆయన నెల్లూరు జిల్లాలోనే ఉండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, చెట్లు విరిగి సరఫరా ఆగిపోవడం ప్రాంతాలను పరిశీలించారు. మంగళవారం ఈ పనులను పరిశీలిస్తూ యుద్దప్రాతిపదికన పునరుద్దరణ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకోసం కర్నూలు, అనంతపురం, కడప సర్కిళ్ళ నుండి 360మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు నెల్లూరు సర్కిల్‌కు చేరుకున్నా యన్నారు. భారీ వర్షాల కారణంగా సంస్థ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లోని 6పట్టణాలకు, 1,119గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. సంస్థ పరిధిలోని 33 కెవి సబ్‌స్టేషన్లు 305, 33కెవి ఫీడర్లు 184,11కెవి ఫీడర్లు 1,220 మరమ్మతుకు గురయ్యాయని, 33 కెవి విద్యుత్ స్తంభాలు 835, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బ తినడంతో 11.52లక్షల విద్యుత్ సర్వీసులు, 1,56లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసుల సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. కొంతవరకు విద్యుత్ పునరుద్దరణ పనులు చేపట్టామని, నేటి సాయంత్రానికి అన్నిచోట్లా సరపరా పునరుద్దరణ పనులు పూర్తిచేస్తామని సంతోషరావు తెలిపారు. ప్రజలు విద్యుత్ స్తం భాలను తాకవద్దని, విద్యుత్ లైన్లక్రింద నిలబడ వద్దని సూచించారు.

## నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ వర్షాలకు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. 17శాతం తేమ ఉందనే సాకుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటంతో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే రెండవపంటగా సాగుచేసిన అపరాలు వర్షాలకు నీటమునిగి మొక్కలు కుళ్ళిపోయాయని రైతులకు ఉచితంగా అపరాల విత్తనాలు అందించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా గతంలో హుద్‌హుద్, తిత్లీ తుఫాన్‌లు వచ్చినపుడు టిడిపి ప్రభుత్వం హెక్టారుకు వరికి రూ.20వేలు, అరటికి రూ.30వేలు, పత్తికి రూ.15వేలు, మామిడికి రూ.30వేలు చొప్పున పరిహారం ఇవ్వగా ప్రస్తుత వైసిపిప్రభుత్వం తక్కువ పరిహారం ప్రకటించటం శోచనీయమన్నారు. వరికి హెక్టార్‌కు రూ.30వేలు, అరటికి రూ.40వేలు, మిమిడికి రూ.40వేలు, పత్తికి రూ.20వేలు పరిహారంగా ఇవ్వాలని ఆంక్షలు సడలించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వెంకట్రావ్ డిమాండ్ చేసారు.




గన్నవరం నియోజకవర్గంలో నీటమునిగిన వరిపనలు

# తిరుమలలో నిండుకుండలా జలాశయాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్‌తో నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోని ఐదు ప్రధానజలాశయాలు వరదనీటితో పూర్తిగా నిండుకున్నాయి. ఎడతెరిపి లేని భారీ వర్షాలకు తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ,పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాలు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరుతోంది. సోమవారం సాయంత్రానికే జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా ఉన్నాయి. మంగళ వారం తెల్లవారుజామున 1.05గంటల ప్రాంతం లో గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లును తెరిచి నీటిని బయటకు వదలిపెట్టారు. గత రెండురోజులుగా తిరుమలలో 24సెంటీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి అలిపిరిలో నవంబర్ 23వతేదీ నుండి చేపట్టిన శ్రీనివాస అనుగ్రహ దివ్యవిశేష హోమంతో ఆరోజు నుండే స్వామివారి అనుగ్రహంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం మిచౌంగ్ తుఫాన్ బాపట్ల వద్ద తీరం దాటడంతో ఉదయం నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి,తిరుమల,శ్రీకాళహస్తి,సత్యవేడు ప్రాంతాల్లో వర్షం తగ్గుముఖం పట్టింది. మధ్యాహ్నం 3గంటలకు సూర్యుడు కనిపించాడు. తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. దీంతో గేట్లను తెరిచి నీటిని వదిలారు. గోగర్భండ్యామ్‌లోనే నిండిన నీటితో తిరుమల అవసరాలకు నాలుగైదునెలలు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. పాప వినాశనం గేట్లు మంగళవారం తెల్లవారుజామున తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయమ్ కూడా 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండుకుంది. ఈ గేట్లను తెరిచారు. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలా శయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపు నీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ,అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ రెండు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14, 304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ జలాశయాలు నిండుకోవడంతో రానున్న ఏడాదిన్నర వరకు నీటిసమస్యతలెత్తే అవకాశం లేదు. కాగా తిరుమలకు తాగునీటి అవసరాలకు తెలుగుగంగ నుంచి కూడా 18నుంచి 20లక్షల గ్యాలన్లనీటిని సరపరాచేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. 2014వ సంవత్సరం తరువాత మళ్ళీ ఇప్పుడు తిరుమలలోని జలాశయాలన్నీ వరదనీటితో నిండుకోవడంతో టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భక్తులసంఖ్య రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తుండటంతో నీటివాడకం కూడా అధికంగానే ఉంది. తిరుమలలో మంచినీటి సమస్య ఇబ్బం దులు తప్పినట్లేనని టిటిడి అధికారులు భావిస్తున్నారు.



## తుపాన్ బాధితులకు అన్ని సదుపాయాలు

### రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా



**మచిలీపట్నం(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ బాదితులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సదు పాయాలు కల్పించాలని కృష్ణాజిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్రగృహనిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. మంగళవారం మచిలీపట్నంలోని కలెక్టర్ చాంబర్‌లో ఆయన కలెక్టర్ రాజబాబుతో తుఫాన్ సహాయకచర్యలపై సమావేశమయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీశా మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తగు సూచలను సలహాలు ఇవ్వాలన్నారు. ఎద్దైనా ఇబ్బంది కలిగినట్లు అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్యకార గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ స్తంబాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున విద్యుత్‌శాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, ఆరోగ్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విపత్కర పరిస్థితులు వస్తే వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. జిల్లాలో తుఫాన్ ప్రభావం 7తీరప్రాంత మండలాల్లో ఎక్కువగా ఉందని, 67సహాయపునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అహారం, మంచినీటి వసతితోపాటు, టాయ్‌లెట్స్ వంటి కనీస సౌకర్యాలు అందిస్తున్నట్లు కలెక్టర్ రాజబాబు వివరించారు.

# తిరుమల సమాచారం

### అయోధ్యకాండ అఖండపారాయణంతో

## మార్మోగిన తిరుమల గిరులు

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తెల్లనిమంచుతెరల నడుమ,శేషగిరులే హిమగిరులను తలపిస్తున్న వేళ మంగళవారం ఉదయం లోకకల్యాణార్థం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ అఖండపారాయణం సాగింది. అయోధ్యకాండ లోని 14వ సర్గ నుండి 17వ సర్గ వరకు ఉన్న మొత్తం 186 శ్లోకాలను వేదపండితులు ఉదయం 7గంటల నుండి 9గంటలవరకు నిరం తరాయంగా పారాయణం చేశారు. యోగ వాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చుని తెలిపారు.



కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు నిరూపితమైందన్నారు. ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారంలో కోట్లాదిమందిభక్తులు ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు రామానుజాచార్యులు, అనంత వేణుగోపాల్, మారుతి, మధుసూదన్ తెలిపారు.

## శ్రీవారి అనుగ్రహంతోనే జలాశయాలకు నీరు

### - డ్యామ్‌ల గేట్లు ఎత్తివేసిన టిటిడి అధికారులు



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఎడతెరిపి లేకుండా గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వరదతో నిండుకున్న తిరుమలలోని జలాశయాలను మంగళవారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ5 శ్రీహరి,విఎస్ఒ నందకిశోర్‌తో కలసి ఛైర్మన్ సందర్శించారు. స్వామివారి అనుగ్రహంతో భారీగా కురిసిన వర్షానికి జలాశయాలు నిండుకోవడం, గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం,ఆకాశగంగ డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌లను కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

## అత్యున్నత ప్రమాణాలతోనే నాణ్యమైన రుచికర అన్నప్రసాదాలు

### - టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షమందిభక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా,నాణ్యతతో అన్నప్రసాదాలు టిటిడి అందిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో ..నాణ్యతతో అన్నప్రసాదాలు తయారుచేసి అందించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టిటిడి ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేయడం మంచిదికాదన్నారు. ఇది దుష్ప్రచారం మాత్రమేనని, దాదాపు 700మంది ఉన్న హాల్‌లో కేవలం 15మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం అనుమానం కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు టిటిడిపై చిన్నఫిర్యాదు కూడా లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాధారణంగా కొండకు వచ్చిన భక్తుల్లో ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కోరకంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరూ సంయమనంతో ఉండాలని, అన్నప్రసాదంలో ఏదేని పొరబాట్లు జరిగిఉంటే సరిదిద్దుకుంటామని ఛైర్మన్ భూమన వెల్లడించారు. అంతేగానీ రుచికరంగా, శుభ్రంగా అన్నప్రసాదాలను అందించడం జరుగుతోందన్నారు.

## 16 నుండి పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీనివాస కల్యాణం

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 16వతేదీ నుండి 19వరకు పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల శ్రీనివాస కల్యాణాలు నిర్వహించనున్నారు. టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిసెంబర్ 16వతేదీ పాలకొల్లు మండల కేంద్రంలోని పెనుమాడం రోడ్డులో ఉన్న ఆర్‌ఆర్ రైస్‌మిల్ మైదానంలో శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 17వతేదీ యలమంచిలి మండలం కట్టుపాళెం గ్రామంలోని కోదండరామాలయం పక్కన ఖాళీస్థలంలో శ్రీవారి కల్యాణం,

18వతేదీ తణుకు మండలం దువ్వగ్రామంలోని శశి సెకండరీ పాఠశాల మైదానంలో స్వామివారి కల్యాణం, 19వతేదీ తాడేపల్లిగూడెం మండలంలోని పడాల మార్కెట్ యార్డులో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు.

తిరుమల ఆలయంలో జరిపించే తరహాలోనే నాలుగుచోట్ల స్థానిక భక్తుల సౌకర్యార్థం టిటిడి ఈ కల్యాణాలు జరిపిస్తుంది.

## తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### - కడియం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను తీవ్రతను ఎదుర్కొనుటకు జిల్లా యంత్రాంగం శుక్రవారం నుండి పూర్తి స్థాయిలో సమాయత్త ం అయ్యిందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం మద్యాహ్నం కడియం మండలం మురమండ గ్రామంలో ఆర్డీఓ కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో ముఖాముః సంభాషించారు. వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. వాతావరణ శాఖ హెచ్చరిక అందిన వెంటనే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. వివిధ శాఖలు చేపట్టాల్సిన పనులను స్పష్టంగా తెలియజేసి, క్షేత్రస్థాయికి పంపడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా రెవెన్యూ డివిజినల్ కార్యాలయాలు, అన్ని మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ అప్రమత్తం చేసు్తన్నట్లు పేర్కొన్నారు. కళ్ళాలలో ధాన్యం ఉండటంతో అయోమయ స్థితిలో ఉన్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వ్యవసాయ, పౌర సరఫరాల సంస్థకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మిల్లుల్లకి చేర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా కోతలు పూర్తి చేసిన ధాన్యం నిల్వ ఉంటే వ్యవసాయ సహాయకుని ద్వారా, లేదా కంట్రోల్ రూంకి సమాచారం అందించాలని కోరారు. నేడు తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం నుండే మిచౌంగ్ తుఫాను తీవ్రత దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి, రైతుల్లో భరోసా కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. కడియం మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితులను తనిఖీ చేశారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం, మానవ, జంతు ప్రాణ నష్టం జరగరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. అన్ని మండలాల్లో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే క్రమంలో రహదారుల క్లియరెన్స్ బృందాలు, విద్యుత్ పునరుద్ధరణ బృందాలు జేసిబిలు, ట్రాక్టర్లు, విద్యుత్ రంపాలు తదితర సామాగ్రితో సిద్ధంగా ఉన్నాయన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, యదాస్థితిలో మిల్లులకు పంపనున్నట్లు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు కోతలు చేయరాదని రైతులకి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎ.చైత్ర వర్షిణి, తహసీల్దార్ ఎం.సుజాత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 30 టు 32/DB/EE/R&B/SKL/2023-24 తేది: 30.11.2023
శ్రీకాకుళం ఉపకార్యాలయము పరిధిలో "అత్యవసర మరమ్మత్తుల కొరకు & శ్రీకాకుళం డివిజన్ కార్యాలయముకు & శ్రీకాకుళం, ఆమదాలవలస ఉప కార్యాలయములు కారు సరఫరా నిమిత్తం" సుమారు రూ.4.20 లక్షల విలువ గల 3 పనులకు టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్ నెం. 08942-240681.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No.11902/CL/Advt/1/1/2022-23, తేది: 05.12.2023

6-12Pg4 o/p:Layout 1 1/1/02 7:39 AM Page 1



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి ఫలితాలు లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

- గోథే

# చదువులను మార్చాలి!

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు. మన విద్యాలయాల్లో ఎంతోకొంత మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతోఉజ్వల భవిష్యత్తును పొందవలసిన విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతున్నాయి. ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావి భారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు,ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సినదివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నారు.కని పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక కారణాలు పైకిఎన్ని కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 నుంచి 2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్బైరెండువేల అరవైమంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది.దేశంలో ప్రతిగంటకు సగటున ఒకవిద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది.పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతోపాటు పోటీపరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటి, మెడిసిన్ లాంటి సీట్లు పొందిన వారు సైతం ఈచదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్ఠాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య ఐఐటిలో చదువుతున్న హైదరాబాద్ విద్యార్థి విశాఖపట్నం వెళ్లిసముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.ఆతర్వాత మరొక విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఇక్కడే కాదు ప్రతిష్ఠాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటిలో ఇప్పటివరకు 39మంది విద్యార్థులు కేంద్రీయ ఇండస్ట్రీయల్‌లో 25 మంది, ఎన్ఐటిలో 25 మంది, ఐఐఎంలో నలుగురు,ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార విభాగాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని సైతం కదలించాయి.పరీక్ష ఒత్తిడిని ఎలాఎదుర్కోవాలనే తెలియ చేస్తూ'ఎగ్జామ్స్ వారియర్స్'అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు ఒత్తిడి ఎలాతట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలతో విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులు ఎందరోఉన్నారు.ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది.ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద,తక్షశిల తదితర ప్రతిష్ఠాకరమైన విశ్వవిద్యాలయ పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాలనుంచి విద్యార్థులు తరలి వచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు.ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్‌బడులు అంతగా ఉండేవి కావు. ఏదోఒకటి, రెండుఉన్నా వాటినిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపే వారు.కానీ రానురాను ఒకవిద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు.విధానాలు, ఆలోచనలు ఎన్నోఉన్నాయి. కానీ అమలుకు నోచుకోవడం లేదు.ఫలితంగా ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొక పక్క పిల్లలచదువులకై తల్లిదండ్రులకు అంతకంతకు ఆరాటం, ఆసక్తిపెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. అందు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటేవిస్తు పోవాల్సివస్తుంది. కార్పొరేట్ కాలేజీల్లో చదివించితే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనేప్రచారం పెరిగిపోయింది. మరొకపక్క ఇంజినీరింగ్ ఐఐటి మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించిన పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో,లేక విదేశాల్లో జీవనోపాధి లభించడం చూస్తున్న తల్లిదండ్రులు తమపిల్లలకు కూడా అలాంటి జీవన సుఖాన్ని అందించాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడంలో కొన్ని కార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఈపరిస్థితుల్లో పిల్లలపై పెరుగు తున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక నలిగినలిగి టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ బలవంతపు చావుల నుంచి విద్యార్థి లోకాన్ని బయటపడేసేందుకు పాలకులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

రాజుచేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్ని పాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుఱ్ఱం జాషువా

# ప్రజావాక్కు



## ఒడిదుడుకులను తట్టుకోవాలి

నిజమే తెలంగాణా కొత్త ప్రయాణమే చేయాలి. ఒక ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన పార్టీ తన రెండవ ప్రభుత్వకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలతో తన కనెక్షన్‌ని కోల్పోయారు అందుకేనేడు ఈపరిస్థితి ఉన్నదిఅయితే ముఖ్యంగా దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు పార్టీ అనునాయులకే దక్కాయి అనే ప్రచారం విస్తృతంగా ప్రజలలో జరగడం కూడా తెరాస పార్టీ ఓటమికి ముఖ్యకారణంగా తెలుస్తుంది.హైదరాబాద్ అభివృద్ధిపైనా పెట్టినదృష్టి గ్రామీణ ప్రాంత ప్రజలతో సంబంధాలు నెరపడంతో విఫలం అవ్వడం కూడా ఒక కారణం. అంతేకాదు ఉద్యమ సమయంలో ప్రముఖపాత్ర పోషించిన పౌరసంఘాలు సామాజికవేత్తలను రాష్ట్ర అభివృద్ధిలో భాగం చేయకపోవడం అంతేకాదు కనీసం కలిసేందుకు కూడా ప్రయత్నం చేయకపోవడం హరగోపాల్ సహా వివిధ ప్రజాసంఘాల నేతలపైన ఉపా కేసులు పెట్టడం విద్యార్థులకు నోటిఫికేషన్ ఇచ్చిన లీకేజీల పరంపర కొనసాగడం కూడా ముఖ్యకారణం.

-భారత అవినాష్, జనగామ

## ఉద్యమకారులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతభారతరత్న, డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ మూడులో చిన్నరాష్ట్రాల ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఆ ఒక్కమాట స్ఫూర్తితో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోపాల్గొనిన దళితతెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర మూడోవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలి, నిధులు కేటాయించాలి. సంక్షేమ పథకాలను ప్రారంభించాలి. వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈమధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమేకాదు. నేటియువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడంమరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. కానీ నేడువేసే టాటూలలో రకరకాల ఫిగ్మెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఈఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

- ఎన్.రాజేష్, నల్గొండజిల్లా

## ఎన్నికలలో గెలుపు

కెసిఆర్ పాత సచివాలయపు వాస్తు బాగులేదని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి కొత్త సచివాలయాన్ని నిర్మించారు. చిన్నజీయర్‌స్వామితో కలిసికొన్నిసార్లు, ఆయనను వదిలేసి కొన్నిసార్లు యాదాద్రి నరసింహస్వామిని దర్శించారు. కోట్లు ఖర్చు చేసి ఆ ఆలయాన్ని బహుఅందంగా పునర్నిర్మించారు. మరెన్నో పూజాపునస్కారాలు చేశారు.అయినా ఎన్నికల్లో ఘోర పరాజయంపొందారు.ఎన్నికల్లో గెలవటానికి వాస్తు, జ్యోతిష్యం,ఆలయదర్శనాలు, పీఠాధిపతుల ఆశీర్వాదాలు తోడ్పడుతాయా? పోనీ కెసిఆర్‌కు పరిపాలన దక్షత లేదనగలమా? తలలు పండిన రాజకీయ నిపుణులే కెసిఆర్ మంచి పరిపాలనా దక్షత కలవాడని అంటారు.మరి ఎందుకు ఓడారు? గెలుపునకు ఉపకరించేవి సత్యం, ధర్మం, సేవాభావమని పెద్దలంటారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చటం, అత్యధిక ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అవినీతిరహితంగా అమలు పరచడం, అహంకారాన్ని వదలి సద్విమర్శను సంతోషంగా స్వీకరించడం ఇలాంటివి విజయాన్ని చేకూర్చిపెట్టగలవు.

-రాచమడుగు శ్రీనివాసులు,అనంతపురం జిల్లా

## శాంతిభద్రతలు

ఎంత అభివృద్ధిచేసినా, మరెన్నిసంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అన్నీబూడిదలో పోసిన పన్నీరే అవుతాయి.శాంతిభద్రతలు లోపిస్తే అరాచకం ప్రబలుతుంది. ప్రస్తుతం కొన్నిరాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలు ఇందుకు అద్దంపడుతున్నాయి. కొందరుసభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. వాళ్ల తప్పు చేస్తున్నట్లు వాళ్లకు తెలుసు. కానీ వాళ్ల నాయకుడి మెప్పుపొందడం కోసం ఇలా ప్రవర్తిస్తున్నారు. కొన్ని సంఘటనలు జరుగుతున్నప్పుడు యావత్ భారతదేశాన్ని ఆలోచింపచేస్తోంది. అరాచకాన్ని కట్టడి చేయనప్పుడు ప్రభుత్వాలుఉండి లాభమేమిటి? అధికార పార్టీ సేవలో పులకించిపోతున్న పోలీసులు శాంతిభద్రతలను గాలికి వదిలేస్తున్నారు. యుగాలు మారినా,మానవ మృగాలు మాత్రం మారటం లేదు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో ఈవారం ప్రారంభంనుంచి మార్పు కనిపిస్తుంది.ఎండ తీవ్రతతగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది.ఉదయం 7 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుంటుంది.దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనడ్రైవర్లకు ఇబ్బందులు కలగడమే కాక జాతీయ రహదారులుమరింత ప్రమాదమయ్యాయి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# అంబేద్కర్ మార్గమే రాజ్యాధికారానికి దిక్సూచి

**తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలా ఉంది.అయితే ఇప్పుడు వారు సామాజిక న్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు, మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుక క్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయనపాదయాత్రలో వాళ్లపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది.**



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో 140 కోట్ల మందిని ప్రభావితం చేసే ఎన్నికలు ఇప్పుడు జరిగాయి. ఈ ఎన్నికలు 2024 ఏప్రిల్ లో జరిగే భారతపార్లమెంటు ఎన్నికలకు సెమీ ఫైనల్స్ అని చెప్పుకుంటున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికలలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది. రాజ స్థాన్‌లో బిజెపికి 115 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 69 వచ్చాయి.మధ్యప్రదేశ్‌లో 163బిజెపికి రాగా కాంగ్రెస్‌కు 66 వచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో 54 బిజెపికి కాగా, 35కాంగ్రెస్‌కు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు 64 సీట్లు రాగా బిఆర్ఎస్‌కు 39, బిజెపికి ఎనిమిది వచ్చాయి. ఇకపోతే ఓట్లశాతం కాంగ్రెస్‌కు 39.40 శాతం, బిఆర్ఎస్‌కు 37.35 శాతం,బిజెపికి 13.90శాతం ఉంది. రాజ స్థాన్‌లో ఓటింగ్‌శాతం బిజెపి 41.69శాతం, కాంగ్రెస్ 39.53 శాతం, ఇతరులు 18.78శాతంగా ఉంది. అలాగే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 48.55శాతం, కాంగ్రెస్ 40.40శాతం, ఇతరులు 11.05 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌కి వస్తే బిజెపి 46.27శాతం, కాంగ్రెస్ 42.23 శాతం, ఇతరులు 11.5శాతంగా ఉంది ఈ ఎన్నికల ఫలితాలను కనుక మనంచూస్తే అంతకు ముందు వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ కు భిన్నంగా కనిపిస్తుంది. తెలంగాణ విషయానికి వస్తే కెసిఆర్ కుటుంబ పాలనను, తెలంగాణ ప్రజలు తిప్పికొట్టారు. ఆయన అంతర్గతంగా వెలమలను కూడా ఆర్గనైజ్ చేసి వెలమల సామ్రాజ్య పత్యంగా నడిపాడు. కులం,కుటుంబం ఈ రెండే రాజకీయ నాయ కుల వ్యక్తిత్వాలను భారతదేశంలో విధ్వంసం చేశాయి. కెసిఆర్ ఒక ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి అయ్యారు.ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఉద్యమ నాయక లక్షణాలన్నీ అంతరించిపోయాయి.ఒకనాడు మోడీని ఎదిరించిన ఒక ముఖ్యమంత్రిగా భారత దేశానికి వచ్చాడు. అప్పుడు బిజెపియేతర ముఖ్యమంత్రులు అందరూ కెసిఆర్‌ను అభినందించారు. నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు బానిస అని, మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని, భారతదేశాన్ని అదానీ గ్రూపులకు అమ్ముతున్నాడని, కాంగ్రెస్ కూడా నిలవేయలేనంత బలంగా మోడీని నిలవేశాడు. భారతదేశం మొత్తం ఒక్కసారిగా కెసిఆర్‌వైపు చూసింది. మోడీని నిలవేయగలిగిన ఒక ముఖ్యమంత్రి తెలంగాణ నుండి వచ్చాడు అని. నిజానికి కెసిఆర్ తెలంగాణ సెంటిమెంటుని దెబ్బకొట్టి బిఆర్ఎస్ పెట్టినప్పుడే తెలంగాణ ప్రజల హృదయాలనుండి అప్పుడే తొలగపోవడంప్రారంభించాడు. అంతర్గతంగా వెలమ పారిశ్రామిక, భూస్వాములు, తెలంగాణ సంపదనంతా తమ కులం దురాక్రమించడానికి అనేక వ్యూహాలు రూపొందించారు. నిజానికి ధర్నాచౌక్‌ను పరిపాలనకు వచ్చిన వెంటనే మూసివేయడంతో ఆయన అప్రజాస్వామిక, నియంతృత్వపాలనా బయటకు వచ్చేసింది. ప్రజలకు మాట్లాడే హక్కు, పోరాడే హక్కు చర్చించే హక్కును కాలరాశాడు. కెసిఆర్ రాజ్యాంగం రాసిన హక్కులను కాలరాసిన ఇందిరా గాంధీనే గద్దె దించారు ప్రజలు. భారతదేశంలో ప్రజలకు నియంతను భరించే శక్తి లేదు. అందుకే తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికలల్లో చైతన్యవంతంగా వ్యవహరించారనక తప్పదు.అందుకే అంబేద్కర్ పాలకులకు ఉండవలసిన రాజనీతి గురించి పలుసార్లుచెప్పారు. ముఖ్యంగా రాజకీయ నాయకుడికి నీతి ఉండాలి. ఇకపోతే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు సూత్రాలు ఎంతో కొంత పనిచేశాయి. ముఖ్యంగా సోనియా గాంధీ నుండిస్త్రీని కేంద్రంగా చేసుకున్నహామీలు కొంత ప్రభావితం చేశాయి. ప్రధానంగా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం అనేది, ప్రభుత్వ ఉద్యోగాలు దళిత బహుజనులకు ఇస్తాం అనేది బాగా ప్రభావితం చేశాయి.ఈ విషయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గుణపాఠం నేర్చుకోవలసి ఉంది.ముఖ్యమైన పదవుల్లో రెడ్డి కులమే ఆధిపత్యం వహించడం ఆంధ్రరాష్ట్రంలో కూడా జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఇలా కీలకమైన



పదవులన్నింటిలోనూ నిర్ణయాలన్నింటిలోనూ రెడ్డిలే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో మొదటగా ఎదురు తిరిగింది ఉద్యోగులు. ఉద్యోగులను నిర్లక్ష్యంచేయడమే కాకుండా అవమానించాడుకెసిఆర్. ఇదే ఇక్కడ జగన్‌కూడా చేశాడు. ఉద్యోగులను అవమానించాడు. ఉద్యోగులకు జీతాలివ్వలేనివారు, మద్యపాన నిషేధం చేయలేని వారు, రోడ్లు వేయలేని వారు పాలకునిగా తనను తాను గొప్పలు ఎలా చెప్పుకుంటారని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. అయితే తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్‌కి అవకాశం ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా పదేళ్లు అవకాశం రావాలంటే పరిపాలకునిగా గుణాత్మకమైన మార్పురావాలి. ముఖ్యంగా నిరుద్యోగులు బియస్సీ, బిఎడ్‌లు చేసి బియస్సీ, ఎమ్మెస్సీలు, బి.టెక్, ఎంటెక్‌లు చేసి గ్రూప్-1,గ్రూప్-2లకు కోచింగులు తీసుకుని ఎటువంటి అవకాశాలు రాక, పెళ్లిళ్లు కాక, పెళ్లియినా ఇంట్లో జీవన భృతి లేక కారణం ఎవరో తెలీకా, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్న సందర్భాలు వస్తున్నాయి. అతను విమానం లో వెలితే కర్నూలు నుండి అనంతపురం వరకు అంతా వలసవెళ్లే వాహనాలే. బెంగళూరు నుంచి కొచ్చిన్‌వరకు ప్రయాణం చేసి వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. తిరుచ్చివరకు వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. అన్నపూర్ణగా భావించే ఆంధ్రా ప్రజలు ఇలా వలసపక్షులై, కుటుంబాలు, కుటుంబాలుగా ఊర్లువదిలి వెళ్లిపోతుంటే ముఖ్యమంత్రి వ్యధ చెందాల్సిన బాధ్యత లేదా? అని ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాదులందరూ జగన్మోహన్‌రెడ్డి గురించి ఆలోచిస్తున్నారు.ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కులతత్వం ఉన్నవాడు కాబట్టే ఆయనకెసిఆర్ చేసిన తప్పులన్నీ అంతకుముందు చేశాడు. కమ్మకులాన్ని ఇంటర్నల్‌గా ఆర్గనైజ్ చేశాడు. అమరావతిని కమ్మవారికి కట్టబెట్టాలని ప్రయత్నం చేశాడు.రాష్ట్రంలో కులతత్వాన్ని రెచ్చగొట్టాడు. విద్యా పునాదులు తవ్విపారేశారు. కొడుక్కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇచ్చాడు.డిజైన్స్ పేరుతో అమరావతిలో ముఖ్యపట్టణం కట్టడం ఆలస్యం చేసి సొంత కులం క్వార్టరీతో రాజ్యాధికారం చేశాడు. ఎన్నోస్కాములు చేశాడు. స్కిల్స్ మేనేజ్‌మెంటును డెవలప్ చేసుకుని తాను చేసిన తప్పుల నుండి తప్పుకునే ఒక యంత్రాంగాన్ని కనిపెట్టాడు. ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు డా॥బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ప్రకారం అవినీతిపరులు జైలుకి వెళ్లాల్సిందే అని భావించారు. ఆయనతో పోల్చుకున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి కొన్ని మార్కులు ఎక్కువ వస్తున్నాయి. జగన్మోహన్‌రెడ్డి ఎంచుకునే వారి సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఇకపోతే బిజెపి మళ్లీ మూడు రాష్ట్రాల్లో రావడానికి కారణం కాంగ్రెస్‌పార్టీలో అనంత కాలంగా కొనసాగుతున్న అనైక్యత అనిచెప్పవచ్చు.రెండోది రాహుల్ గాంధీకి ప్రత్యామ్నాయంగా మోడీ రాజకీయ విన్యాసాలను దాటిన వ్యక్తిత్వనిర్మాణం జరగట్లేదు.ఆయన పాదయాత్ర దగ్గర నుండి ఇప్పటివరకు కుల నిర్మూలన గురించి ఆయన మాట్లాడడం లేదు.ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ అంటే స్త్రీ పరిరక్షణ,అస్పృశ్యుల పరిరక్షణ అని మైనార్టీల పరిరక్షణ అని రాహుల్ ఎలుగెత్తి చాటలేకపోయారు. అసలు భారత రాజ్యాంగం రాహుల్ గాంధీకి అర్థమైందా అనేది ప్రధాన అంశం.ఒకపక్క నరేంద్రమోడీ రాజ్యాంగంలోని ప్రధానసూత్రాలను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నాడు.నిజానికి భారతరాజ్యాంగం లౌకిక రాజ్యాంగం. అధికారిక మతం అంటూ ఏదీలేదు. భారతదేశం మతరాజ్యం కాదు. మతం కేవలం వ్యక్తిగత విశ్వాసం.ఒక రకంగా అంధ విశ్వాసంకూడా. ఎవరి మత విశ్వాసాలు,నమ్మకాలు వారివి.కానీ ఏ మతానికీ చెందని వారిని గురించి ఈరాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావన లేకపోవడం గమనార్హం. నిజానికి మతేతరమైన సమాజం పెరుగుతుంది.పాలకవర్గం మతాల కోరలు నూరాలని చూస్తున్నాయి.దానికి భిన్నంగా వైజ్ఞానిక,సాంస్కృతిక, సాంకేతిక విప్లవజ్ఞానులు కూడా పెరుగుతున్నారు.అయితే ఓట్లు వేయడంలో వీరిపాత్ర ఎంతఉన్నది అన్నది చెప్పలేంకానీ మోడీహిందూవాద రాజకీయాలకు కాంగ్రెస్‌పార్టీ నిజమైన ప్రత్యామ్నాయ రాజకీయ అజెండాలు ఎలుగెత్తి చాటలేకపోతుంది.కారణం హిందూ, మతకుల భావాలు వీరిలో కూడా ఉన్నాయి. ఇకపోతే కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో వచ్చింది. సీట్లు ఇచ్చేటప్పుడే సామాజిక న్యాయం పాటించలేదు. స్త్రీలకు 33శాతంఅన్నారు. అతి తక్కువ సీట్లు ఇచ్చారు. అలాగే రెడ్లకు సీట్లు ఎక్కువ ఇచ్చారు. బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చారు.నిజానికి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలాఉంది.అయితే ఇప్పుడు వారు సామాజికన్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు,మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుకక్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయన పాదయాత్ర లో వాళ్లపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది. ●

# రైతు రాజైనప్పుడే దేశం సస్యశ్యామలం


**జోస్యుల వేణుగోపాల్**

అన్నదాతయో మనకు ఆదిలో రాజాయో' మనదేశంలో అత్యధిక మందిపల్లె ప్రజలు వ్యవసాయం మీదఆధారపడి జీవిస్తున్నారు. తరతరాలుగా పెద్దల నుండి వచ్చిన వారసత్వపు భూమిలో తన భవిష్యత్తును పండించుకు బతుకుతున్నాడు రైతు. వ్యవసాయ వృత్తిపై మక్కువతో సొంత పొలం లేకున్నా భూస్వాముల దగ్గర కౌలుకు తీసుకుని అయినా అవనితో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తొలకరి వానలు కురిస్తే రైతు శరీరం పులకించిపోతుంది. పాడిపశువుల పెంపకం అతనికి పరవశాన్నిస్తుంది. పశువుల పెంపకం, వ్యవసాయం, గౌరవప్రదమైన వారసత్వపు వృత్తులుగా ఒకనాడు తలెత్తుకు తిరిగి మన ఆకలిని పారద్రోలిన అన్నదాత ఠీవి నేడు చిన్నబోయింది. తన సంతానానికి కాడి భుజనా పెట్టడానికి కూడా సాహసించడం లేదు. మొలకెత్తని నకిలీ విత్తనం, చెలరేగే చీడపురుగులను చీల్చి చెండాడని వెకిలి నకిలీ మందులు, తుఫానులు, అకాల వర్షానికి వరదలో మునిగిపోతున్న కోతకు వచ్చిన పంటలు. పల్లెల ముంగిట్లో ముగుస్తున్న రైతు బతుకులకు కొన్ని కారణాలు.మొదటి పంచవర్షప్రణాళిక నాటికి మన స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా సుమారు 60 శాతం ఉండగా తరువాత ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల వ్యవసాయ దీనావస్థకు చేరుకుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఖర్చు రైతుకు భారమైంది. ప్రకృతిపైన, ప్రభుత్వంపైన భారం వేసి అదృష్టాన్ని పరిశీలించుకునేది ఒక్క రైతు మాత్రమే. పంటలు పండకపోతే దిగులు, ఎక్కువపండితే గుబులు. ఏదైనా కష్టమే. ఖర్చు ఎక్కువ, పంటల దిగుబడి తక్కువ. నిల్వ పెట్టుకునే సౌకర్యం కోసం ఎదురు చూడడం, గిట్టుబాటు ధర తన చేతిలో లేకపోవడం, ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించకపోవడంతో రైతు కుదేలైరోజువారి కూలీగా మారుతున్నాడు. ఇక మార్కెట్ ప్రకటనల మాయాజాలంలో నకిలీ విత్తనాలతో శ్రమంతా వృధా. ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు చెల్లించలేక, ఒత్తిళ్లకు తట్టుకోలేక, చేతులకు బేడీలు వేసుకొని జైళ్లకు వెళ్లలేక, పరువు పోగొట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.పండిన వెంటనే అమ్ముకోకపోతే పాడైపోయే పండ్ల రకాలు, చెరకు, తమలపాకు, అరటి, లాంటి పంటలు కోసివెంటనే పొలంలోనే తక్కువ ధరకైనా తెగనమ్మేసుకుని అప్పులుతీర్చి ఖాళీ కడుపుతో ఇంటికి చేరుతున్నాడు. పండించే రైతే పశువుల దాణాసైతం అధిక ధరలకు కొనాల్సిరావడం శాపం. రైతుల పేరుతో లైసెన్సుపొంది రైతుబజార్లలోను, మార్కెటింగ్ శాఖల్లోను ఆక్రమించిన దళారుల వలన రైతు నష్టపోతున్నాడు. దేశవ్యాప్తం గా ఉన్న పంట భూముల్లో 40శాతం మాత్రమే ప్రాజెక్టుల కింద సాగులోఉన్నాయి. విత్తనాలు, నారు,ఎరువులు, పురుగుమందులు ఇవన్నీ విపరీతంగా రేట్లు పెరిగి రైతుకు ఆర్థిక భారమయ్యాయి. సబ్సిడీలు సకాలంలో అందడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు పంటలకు బీమాపథకాలు అమలు చేస్తున్నా బీమా పొందడా నికి రికార్డు పనులు కొంత సులభతరం చేసినా, నష్టానికి తగ్గ పరిహారం వస్తుందన్న ధీమా లేకపోవడంతో ఈ పథకాల పట్ల కూడా రైతులు ఆసక్తి చూపడం లేదు. ●

# స్వచ్ఛమైన గాలికి కరవొచ్చిందా?

**దుంగ జయరాం**

ఈ భూమిపై నివసించే ప్రతి జీవి మనుగడకు గాలి అవసరం. ఈ గాలి ఎంత స్వచ్ఛంగా, నాణ్యంగా ఉంటే ఆ జీవులు అంత ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అనేక రకాల కాలుష్యాల వలన ఆరోగ్యకరమైన గాలి కరవైపోతుంది.ఎ.క్యుఐ అనేది గాలి నాణ్యత సూచిక. ఇది ఒక ప్రాంతంలో ప్రస్తుతం గాలి ఎంత కలుషితమై ఉందనే దాని సూచిక విలువ తెలియచేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువలను బట్టి తెలుసుకోవచ్చు.గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు.అవి పర్టిక్యులేట్ పదార్థం పి.యం 2.5, పి.యం 10 (పి.యం 2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువవ్యాసం కలిగిన పి.యం 10అనేది 10మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను సూచిస్తుంది) ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాలు.వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయు నాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పి.యం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పి.యం 2.5,పి.యం 10లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాలను కొలుస్తుంది.ఇది గాలిలో ఉండే ఘనకణాలు,ద్రవ బిందువుల మిశ్రమం. ధూళి, పొగ,మసి వంటి కొన్ని కణాలు మన కళ్లకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. పవర్‌ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్యకారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యలను ఏర్పరుస్తాయి. తద్వారా రేణువులు ఉత్పత్తి అవుతాయి. వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు 1981లో వాయు చట్టం ఆమోదించబడింది. నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ చట్టం విఫలమైంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వైద్యనిపుణులు, ఎయిర్ క్వాలిటీ నిపుణులు, విద్యావేత్తలు, అడ్వకేసీ గ్రూపులు, ప్రత్యేక నిపుణులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ఐఐటి కాన్పూర్‌సాంకేతిక అధ్యయనాన్ని అందించింది. 2014 సంవత్సరంలో ఐఐటి కాన్పూర్, నిపుణుల బృందం భారతదేశానికి ఎ.క్యూ.ఐ పథకాన్ని సిఫార్సు చేసింది. 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఐఐటి కాన్పూర్‌తో కలిసి నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను ప్రారంభించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దేశంలోని 20 నగరాలను కవర్ చేస్తూ నేషనల్ ఎయిర్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తున్నాయి.ఈ నెట్‌వర్క్ దేశంలోని 25 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 115 నగరాలు, పట్టణాలు, కవర్ చేసే 308 ఆపరేటింగ్ స్టేషన్‌లను కలిగిఉంది. ఇవి నిజ, సమయ



ప్రాతిపదికన డేటాను అందించే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు కూడా కలిగి ఉన్నాయి. 2017 సంవత్సరం బేస్ ఇయర్‌గా తీసుకొని 2024 సంవత్సరం నాటికి పి.యం 2.5, పి.యం 10 సాంద్రతలలో 20 శాతం నుంచి 30 శాతం తగ్గించే తాత్కాలిక జాతీయ లక్ష్యంతో 'ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను కేంద్రం ప్రారంభించింది.నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ కంటే అధ్వాన్నంగా గాలి నాణ్యతను కలిగి ఉన్న 102నగరాల్లో ఇది అమలు చేయబడింది. డిసెంబరు 2019 సంవత్సరంలో ఐఐటి బాంబే, సెయింట్లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన మెక్‌కెల్వీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో భారత దేశంలో వాయుకాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి ఏరోసోల్, ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ ఫెసిలిటీని ప్రారంభించింది. ఎ.క్యూ.ఐ విలువ కేటగిరి , ఆరోగ్యంపై దాని ప్రభావం వరుసగా ఇలా ఉంటుంది. 0-50 మంచిది, కనిష్ట ప్రభావం 51-100 సంతృప్తికరం, సున్నితమైన వ్యక్తులకు చిన్న శ్వాస అసౌకర్యం కలిగించవచ్చు. 101-200 మధ్యస్థం ఉబ్బసం వంటి ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెజబ్బులు ఉన్నవారికి పిల్లలు వృద్ధులకు అసౌకర్యం కలిగించవచ్చు.201-300 పూర్ దీర్ఘకాలం ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసతీసుకోవడంలో అసౌకర్యం,గుండెజబ్బులు ఉన్నవారికి అసౌకర్యం కలిగించవచ్చు. 301-400 వెరీ పూర్ ఎక్కువసేపు ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసకోశ అనారోగ్యాన్ని కలిగించవచ్చు. ఊపిరితిత్తులు, గుండెజబ్బులు ఉన్నవారిలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.401-500తీవ్రమైనది.ఆరోగ్యకరమైన వ్యక్తులపై కూడా శ్వాసకోశ ప్రభావం, ఊపిరితిత్తులు గుండెజబ్బు ఉన్నవారిపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించవచ్చు. తేలికపాటి శారీరక శ్రమ సమయంలో కూడా ఆరోగ్య ప్రభావాలు అనుభవించవచ్చు. గాలి నాణ్యత మానిటర్లు నిర్దిష్ట కాలుష్య కారకాలను గుర్తించేందుకు రూపొందించబడిన సెన్సార్లతో అమర్చబడి ఉంటాయి. లేజర్లను లేదా శాటిలైట్ ఇమేజింగ్‌లను ఉపయోగిస్తూ క్యూబిక్ మీటర్ గాలిలో నలుసు పదార్థాల సాంద్రతను గణిస్తారు.ఐక్యరాజ్యసమితి పర్యా వరణ కార్యక్రమం ఐ.క్యు.ఎయిర్ సహకారంతో 2021లో మొట్ట మొదటి నిజ-సమయ వాయుకాలుష్య ఎక్స్‌పోజర్ కాలిక్యులేటర్‌ను అభివృద్ధి చేసింది.వాయుకాలుష్యం కారకాల ఉద్గారాల పెరుగుదల, భారీట్రాఫిక్ లేదా అటవీ అగ్నిసమయంలో కారణంగా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది. యాంటీసైక్లోన్ లేదా ఉష్ణోగ్రత విలోమం కారణంగా గాలి స్తబ్దత, గాలిలో కాలుష్య కారకాల అధిక సాంద్రతలకు దారితీస్తుంది.ఇది వాయుకాలుష్య కారకాలు మబ్బుగా ఉన్న పరిస్థితుల మధ్య రసాయన ప్రతిచర్యలకు కలుగచేస్తుంది. తద్వారా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది.ఇంధన చెక్కముక్కలు, ఎండుగడ్డి, ఆకులు,పశువుల పేడ తడిమిశ్రమ నుండి తయారుచేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయడానికి పంటకోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్‌ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటలికి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ప్రేషనరులు, డియూడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ●



చెన్నైలోని పలుప్రాంతాల్లో పడవలపై వెళుతున్న ప్రజలు



పెనుగాలుల ధాటికి విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

# తమిళనాడును చుట్టుముట్టిన మిచౌంగ్ విలయం

## రూ.5వేల కోట్లు సాయం చేయాలని వినతి

**చెన్నై, డిసెంబరు 5:** మిచౌంగ్ తుపాను సృష్టించి భీభత్సంతో తమిళనాడు కోస్తా జిల్లాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ప్రజలు సాయం తుఫాను పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్రానికి కనీసం ఐదువేల కోట్ల కేంద్ర సాయం అవసరం అవుతుందని డిఎంకె సభ్యుడు తిరుచి శివ తెలిపాడు. రాజ్యసభలో జీరో అవర్‌లో తమిళనాడు నష్టాన్ని ప్రస్తావించారు. సుమారు 12 మందివరకూ చనిపోయారని, వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపారు. కార్లు కూడా కొన్ని కొట్టుకుపోయాయని, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు పూర్తినిలిచిపోయాయని, చెన్నై నలుమూలల వర్షపునీటి దిగ్బంధంలో ఉందని తెలిపారు. రోడ్లు కూడా భారీగా దెబ్బతిన్నాయని శివ తెలి-ారు.

ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పూర్తి కేబినెట్, మున్సిపల్ అధికారులు అగ్నిమాపకశాఖ, శానిటేషన్ కార్మికులు, వైద్యులు సహాయ బృందాలు, విద్యుత్‌శాఖ 24గంటలు పనులు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలుగా విద్యుత్ సరఫరాను సస్పెండ్ చేసారు. రాష్ట్రప్రభుత్వం తన వంతుసాయం చేస్తున్నా మౌలికవసరులకు భారీ విఘాతం కలిగిందని, అందువల్లకేంద్రం ఐదువేల కోట్లు సాయం అందించాలని కోరుతున్నట్లు సభలో ప్రస్తావించారు. ప్రత్యేకించి ఐదు కోస్తా జిల్లాలు మిచౌంగ్ తుఫానుకు భారీ నష్టం చవిచూసాయని అన్నారు. తాత్కాలిక సాయంగా ఐదువేల కోట్లు అందించాలని కోరారు. కాగా ఇప్పటికీ చెన్నైలోని వర్షపునీటినుంచి సురక్షితప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు చేపలు పట్టే పడవలనువినియోగిస్తున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. కొత్తూరుపురంలోని ఒక స్కూలులో 250 కుటుంబాలకు సహాయ శిబిరం ఏర్పాటుచేసారు. స్థానిక బస్సులో చిక్కుకున్న 22 మంది ప్రయాణీకులను ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి.

### చెన్నై ఎయిర్‌పోర్టులో రాకపోకల పునరుద్ధరణ

మిగ్‌జాం తుపాను ప్రభావంతో స్తంభించిన చెన్నై నగరం వరద ప్రభావం నుంచి కాస్త తేరుకుంటోంది. మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని చాలా చోట్ల వర్షం లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు ఉండకపోవచ్చని అటు వాతావరణ శాఖ కూడా అంచనా వేసింది. అయితే తమిళనాడు ఉత్తర తీర ప్రాంతాలు, పుదుచ్చేరీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండి తెలిపింది. భారీ వర్షాల కారణంగా చెన్నై ఎయిర్‌పోర్టు రన్‌వేపై సోమవారం భారీగా నీరు నిలిచి విమానాశ్రయాన్ని మూసివేసిన విషయం విదితమే. ప్రస్తుతం వర్షాలు కాస్త తెరిపినివ్వడంతో పాటు, రన్‌వేపై నీటిని అధికారులు తొలగించారు. దీంతో మంగళవారం ఉదయం ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సోమవారం ఉదయం నుంచి చెన్నైలో చోటు చేసుకున్న వర్ష సంబంధిత ఘటనల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో గోడలు కూలి పలువురు గాయపడ్డారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, చెన్నైలో ఇంకా కొన్ని చోట్ల వరద నీరు నిలిచి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు. వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల్లో విద్యా సంస్థలు, ఆఫీసులకు మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. తమిళనాడులో వర్షాల కారణంగా చోటు చేసుకున్న మరణాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ కార్యక ర్తలను కోరారు. గజపతి జిల్లాలోని అన్ని పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు.




# పాక్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి!

**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్‌లో మరో ఖలి స్థానీ ఉగ్రవాది మృతి చెందాడు. ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) సంస్థలకు చీఫ్ అయిన లఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబరు 2న గుండెపోటుతో మరణించాడు. అతడిని భారతప్రభుత్వం గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనకు ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. ఖలిస్థానీ ఉగ్రవాది భింద్రన్‌వాలేకు లఖ్‌బీర్ సమీప బంధువు. ఇటీవల అతడికి చెందిన భూమిని స్వాధీనం చేసుకోవాలని మొహాలీలోని ఎన్ఐఎ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. 2021లో ఫాజిల్కా జిల్లా జలాలబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి ఇతడిపై కేసు నమోదైంది.

1984లో ప్రారంభమైన ఐఎస్‌వైఎఫ్ సంస్థ కెనడా, యుకెలో చురుగ్గా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2002లో పోటా చట్టం కింద భారత్ దీనిపై నిషేధం విధించింది. ఉగ్రసంస్థ లష్కరేతో దీనికి సంబంధాలున్నాయి. చాలా దేశాలు దీనిపై నిషేధం విధించడంతో సిఖ్ ఫెడరేషన్‌గా పేరు మార్చుకొంది. పంజాబ్‌లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు రోడే పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐతో కలిసి పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో చోటు చేసుకొన్న టిఫిన్ బాంబు ఘటనల్లో రోడే హస్తం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పంజాబ్‌లో స్వాధీనం చేసుకున్న ఆర్డీఎక్స్, టిఫిన్ బాంబులకు సంబంధించిన కేసులో ఇతడి సోదరుడు జస్‌బీర్ సింగ్‌ను కూడా గతంలో పోలీసులు అరెస్టు చేశారు. 2020లో శౌర్యచక్ర గ్రహీత బల్వీందర్ సింగ్ హత్య లఖ్‌బీర్ సూచనలతోనే జరిగింది. పంజాబ్‌లో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నారని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ సెల్ ఈ యేడాది రోడేతో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసింది. ఇక పాక్‌లో నక్కిన చాలా మంది ఉగ్రవాదులు ఇటీవల హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.

# రాజస్థాన్ కర్ణిసేన చీఫ్ కాల్చివేత

## ఆయన నివాసంలోనే దుండగుల దుశ్చర్య



**జైపూర్, డిసెంబరు 5:** రాజస్థాన్‌లోని ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు కర్ణిసేన చీఫ్‌ను ఆయన నివాసంలోనే ఆగంతకులు కాల్చి చంపారు. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన చీఫ్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేదిని ఆయన నివాసరంలో అత్యంత సమీపంనుంచి గోల్డీబ్రార్ గ్యాంగ్ కాల్చి చంపారు. గోగామేదితోపాటు ఆయన ఇద్దరు సహచరులకు కూడా బుల్లెట గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు గోగామేది చని పోయినట్లు నిర్ధారించారు. బాలివుడ్ చిత్రం పద్మావత్‌పై తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు చేసిన గోగామేది కర్ణిసేననుంచి విడిపోయి ఆ తర్వాత వేరుగా సంస్థను నడిపారు. ఆ తర్వాత 2015 నుంచి కర్ణిసేనను లోకేంద్రసింగ్‌కల్వి నడిపించారు. గోగామేది ఆతని ఇద్దరు సహచరులు మరో ముగ్గురు వ్యక్తులు సుఖ్వీందర్ నివాసంలోనే ఒక గదిలో కూర్చుని ఉన్నారు. వారిలో ఒకరు రాజ్‌పుత్ నాయకుడిపై కాల్పులకు ఉపక్రమించారు. ఈక్రమంలోనే ఆయన సహ చరులకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. హంతకులు గోగామేది శరీరంలోకి నాలుగు బుల్లె ట్లను దింపారని పరిశీలనలో తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ సంఘటన చోటు చేసుకుంది. గోగామేది గార్డులు ఆగంతకులపై కాల్పులు జరిపి వారిలో ఒకరిని మట్టుబెట్టారు. ఇతర షూటర్లు ఒకబైక్‌పై తప్పించుకుని పారిపోయారు. రాజ్‌పుత్ నాయకుడు ఇంటిబయట ఉన్న బైక్‌ను పిస్టల్‌చూపించి బెదిరించి లాక్కుని పోయినట్లు తేలింది. కేంద్ర మంత్రి బిజెపినేత గజేంద్రషెకావత్ ఈసంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.

పోలీస్ కమిషనర్‌తో మాట్లాడా నని, సత్వరమే హంతకులను అరెస్టు చేయాలని కోరినట్లు తెలిపారు. కొత్తప్రభుత్వం పగ్గాలు చేపట్టినవెంటనే రాష్ట్రంలో నేరాలను కట్టడి చేస్తామని చెప్పారు. హత్యకు ప్రస్తుతం కెనడాలో ఆశ్రయం పొందుతున్న గోల్డీబ్రార్ గ్యాంగ్ సభ్యు డు ఒకరు తమదే బాధ్యత అని ప్రకటించారు. రోహిత్ గోదారా కపూరిసర్ తన ఫేస్‌బుక్ పోస్టులో వెల్లడిస్తూ గోగామేది తమ శత్రువులకు సాయం చేస్తు న్నాడని అందువల్లనే హత్య చేయాల్సి వచ్చిందన్నాడు.

# జమ్ముకాశ్మీర్‌పైనే రాజ్యసభలో సుదీర్ఘ చర్చ

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సభ్యుల డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తొలిరెండురోజులు శాంతి యుతంగానే నడిచాయి. రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు, లోక్‌సభలో న్యాయవాదుల సవరణబిల్లులు ఆమోదంపొందితే రెండోరోజు ఉభయసభల్లోను ఖతార్‌లో ఇండియన్ నేవీ అధికారులకు మరణ శిక్ష, తమిళనాడులో మిచౌంగ్ భీభత్సం, మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస వంటివాటిపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్ చర్చకు అనుమతించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలపై చర్చలకు లేవనెత్తారు. మహిళా సాధికారత ఏవిధంగా అమలవుతున్నదని, ఆర్థికంగా మహిళల్లో స్వావలంబన ఎలా పెంచుతారని కాంగ్రెస్ ఎంజి డాక్టర్ అమీ యాజ్ఞిక్ ప్రశ్నించారు. మేకిన్ ఇండియా కార్యాచరణలోక ఊడా ఎంఎస్ఎంఇలకు రుణపరపతిలభించడంలేదని, దీనివల్ల నిరుద్యోగం పెరుగుతున్నదని వాదించారు. టిఎంసి సభునయడు జికె వాసన్ మాట్లాడుతూ చెన్నైలో మిచౌంగ్ తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసాయని గుర్తుచేసారు. పెద్దమొత్తంలో వరద సాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. చెన్నై, ఇరుగుపొరుగు ప్రాంతాల ప్రజలను కేంద్రరాష్ట్రాలు ఆదుకోవాల్సి ఉందన్నారు. రాజ్యసభలో సభ్యుడు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ద్రవ్యోల్బణం ఇచినచందని, వాస్తవమైన ఆర్థికవృద్ధిని తీసుకురాలేదని ఎద్దేవాచేసారు. యుపిఎ అధికారంలో ఉన్నపుడు ఉన్న ఆర్థికవృద్ధికి, ఇప్పటి ఆర్థికవృద్ధికి పోలికేలేదన్నారు. జీవన వ్యయం పెరిగిపోవడం, పెట్రోలు డీజిల్‌ధరలు పెరగడం, నిరుద్యోగం పెరుగుతుండటంవల్లనే ప్రజలు ఇతరప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ఎంపి రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ భారత్‌లో పారిశుధ్య స్థితిగతులను ప్రశ్నించారు. స్వచ్ఛత అనేది నినాదంగా మాత్రమే మిగిలిపోయిందని, స్వచ్ఛభారత్‌మిషన్‌ను బాలివుడ్ సినిమాల్లోకూడా హైలైట్‌చేసారని, అయితే వాటి స్థితిగతులుమాత్రం అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల బిల్లును సవరించేందుకు పార్లమెంటుకు ఉన్న అధికార పరిధిని ఆరాష్ట్ర సభ్యుడు హస్నయిన్ మసూది ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టం పరిధిలో న్యాయవద్ధమైన పరిశీలన జరగాలని కోరారు. అధికారపక్షం సాధారణ స్థితికి వచ్చిందని భ్రమలు కల్పిస్తోందని, ప్రభుత్వం ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. రాజౌరి, పుంచ్ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో జరిగిన మరణాలను ఆయన సభ దృష్టికి తెచ్చారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అన్నారు. చైనాలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘన, పర్యావరణ కార్మికచట్టాల ఉల్లంఘనపై జెడియు ఎంపి అనిల్‌ప్రసాద్‌హెగ్డే మాట్లాడారు. ఉయ్‌గర్ ముస్లింను చైనా ప్రభుత్వం వేధిస్తోందని గుర్తు చేసారు. ఎన్డీయే ప్రభుత్వంలోప్రత్యక్ష పరోక్ష పన్నుల వసూళ్లు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులు 160శాతంపెరిగాయ,ఇజిఎస్టీ వసూల్లు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. అయితే రూపియా క్షీణత, ఆదాయ అసమానతలు, వాణిజ్య లోటు వంటివాటిపైదృష్టిపెట్టాలని సూచించారు. ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిట్టల్ మాట్లాడుతూ



అభివృద్ధి కాగితాలకే పరిమితం అవుతోందని, 2022 సంవత్సరంలోనే 1.7 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో ఇందుకు సాక్ష్యమని అన్నారు. ఒక దేశం ఎలా ఇద్దరుప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు కలిగి ఉంటాయని సౌగతారాయ్ వేసిన ప్రశ్నలపై హోంమంత్రి అమిత్‌షా, అధికారపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొదటిసారి ఒక రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంగా మారిందని, మార్పు ఏమి తెచ్చారని అన్నారు. పెట్టుబడులు వచ్చాయా అని ప్రశ్నించారు. జమ్ము కాశ్మీర్‌లో సాధారణస్థితి రాలేదని గుర్తుచేసారు. కాశ్మీరీ యువత ఉపాధికి డిమాండ్ చేస్తున్నారని, కాశ్మీర్ లోని మూడు యుద్ధాల కారణంగా 41,804 మంది ఉపాధికోల్పోయారని ఎఐటిసి ఎంపి సౌగ తారాయ్ అన్నారు. ఎన్నికలు జరిపితే తప్ప మీరు చెపుతున్న అభివృద్ధి కనిపించదన్నారు. జమ్ముకాశ్మీర్‌ను కేవలం ఆ రాష్ట్రప్రజలే పాలనచేయాలని అందువల్ల తక్షణమే ఎన్నికలు నిర్వహిం చేందుకు తేదీలుప్రకటించాలని సూచించారు.

కాశ్మీరీ వలసజీవులకు రిజర్వేషన్లు కల్పించడంలో తప్పులేదని, అయితే జమ్ముకు సంబంధించి అమిత్‌షా కార్యాచరణ తప్పుడు విధానంలో ఉంద న్నారు. కాశ్మీర్‌నుంచే పాలన సాగాలని, ఢిల్లీనుంచి పంపించిన గవర్నర్‌తో కాదని ఆయన పేర్కొన్నారు. పంజాబ్ ఎంపి డా.అమర్‌సింగ్ మా ట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లోని ఎస్సీఎస్టీలు రిజర్వే షన్లు, ఉపకార వేతనాలు పొందగలిగారా అని ప్రశ్నించారు. అంతకుముందు ఉభయసభలు రెండుసార్లు వాయిదాపడి పునరుద్ధరణ జరిగాయి. అనంతరం ఎగువసభలో స్వల్పకాలిక చర్చలు జరిగాయి.

# ఇండియా కూటమి సమావేశానికి పలువురు డుమ్మా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రతిపక్ష ఐక్యకూటమి ఇండియాలో భాగస్వామ్య పార్టీలమధ్య లుకలుకలు ప్రారంభం అయ్యాయన్న ప్రచారంతో కూటమి ఈనెల ఆరవ తేదీ నిర్వహించతలపెట్టిన సమావేశం ఈనెల మూడో వారానికి వాయిదా వేసారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఇండియా కూటమి సమావేశం ఈనెల 6వ తేదీ జరుగుతుందని ప్రకటించారు. దీనిపై భిన్న స్వరాలు వ్యక్తం కావడంతో 14 మంది సభ్యులు సమన్వయ కమిటీ ఖర్గే నివాసంలో బుధవారం భేటీ కావాల్సి ఉంది. అయితే ఈ సమావేశానికి కొన్ని పార్టీల అధినేతలు రాకపోవచ్చని తేలింది. బీహార్‌సీఎం నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బాహాటంగానే చెప్పారు. యుపి సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్ తాను కాకుండా తనప్రతినిధిని పంపుతున్నట్లు తెలిపారు. మమత అయితే ఉత్తర బెంగాల్‌లో ముందస్తుగా ఏర్పాటయిన కార్యక్రమాల వల్ల తాను కూటమి సమావేశానికి రాలేనని చెప్పారు. తనకు సమచారం అంది ఉంటే తప్పకుండా వెళ్లేవారమని చెప్పారు. అలాగే మరికొందరు ప్రతిపక్ష నాయకులు కూడా బుధవారంనాటి సమావేశానికి హాజరుకాకపోవచ్చని తేలింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా రాకపోవచ్చు. మిచౌంగ్ తుపానుతో అనేక జిల్లాలు అతలాకుతలం అయినందున ఈసమావేశంలో పాల్గొనక పోవచ్చు.

అస్వస్థత కారణంగా రాలేకపో తున్నట్లు బీహార్ సిఎం తెలిపారు. జార్కండ్ సీఎం హేమంత్‌సోరెన్ ఇప్పటికే తాను రాలేక పోతున్నట్లు ఖర్గేకు వివరించారు. తనకురాష్ట్రంలో అత్యవసర కార్యక్రమాలునాననయని చెప్పారు. నాతరపున మా పార్టీప్రతినిధి వస్తారని సోరెన్ తెలిపారు. ఇండియా కూటమి పార్లమెంటరీ నాయకులు సమావేశం బుధవారం ఖర్గే నివా సంలో జరగాల్సి ఉంది. ఖర్గే కోఆర్డినేటర్ గురు దీప్‌సింగ్ పప్పల్ సమావేశం ఉందని ధృవీ కరిం చారు. కోఆర్డినేషన్‌కమిటీ సమావేశం తర్వాత పార్టీనాయకుల సమావేశం ఉంటుందని చెప్పారు. అయితే ఇపుడు లుకలుకల కారణంగా ఈ సమావేశం కూడా జరిగే అవకాశాలు లేవు. మరో నాలుగునెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల కుగాను సీట్ల పంపకంపైనే ఈచర్చలు జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమి సమావేశం కూడా ఇపుడు కీలకం అవుతోంది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో పార్టీ నష్టం చవిచూసింది. మధ్యప్రదేశ్‌లో కూడా అధికారపక్షమే గెలిచింది. ఇప్పటికే ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసిందని విమర్శలు చేస్తున్నారు. మొత్తం 28 విపక్షాల కూటమిగా ఏర్పడిన ఇండియా కూటమి పార్టీలు ఎన్డీయేను పార్లమెంటు ఎన్నికల్లో నిలువరించే కృషిలో ఉన్నాయి.

గత జూన్ 23న పాట్నాలో తొలి సమావేశం జరిగితే రెండో సమా వేశం బెంగళూరు జులై 17,18 తేదీల్లో జరిగింది. మూడో సమావేశం ఆగస్టు 31, సెప్టెంబరు ఒక టవ తేదీన ముంబయిలో జరిగింది. ముంబయి సమావేశంలోనే విపక్షనేతలు లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేయాలని తీర్మానించారు. సీట్ల పంపకం ఏర్పాట్లు కూడా సత్వరమే పూర్తి చేసు కోవాలని సూచించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న నినాదంతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు.

# అత్యంత సురక్షిత నగరంగా కోల్‌కతా

**కోల్‌కతా, డిసెంబరు 5:**భారత్‌లో కోల్‌కత్తానగరం వరుసగా మూడో సంవత్సరం కూడా అత్యంత సురక్షిత నగరంగా ఎంపికయింది. లక్ష జనాభాకు నేరాలనమోదు అత్యంత తకునకవగా ఉన్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. ఈ తూర్పుప్రాంత మెట్రోపాలిస్ నగరం లక్ష జనాభాలో కేవలం 86.5 శిక్షార్హమైన నేరాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2022 సంవత్సరంలో అత్యంత తక్కువ నేరాలునమోదయిన నగరంగా కోల్‌కత్తా నిలిచింది. ఆ తర్వాత మహారాష్ట్రలోని పూణె 280.7, హైదరాబాద్ 299.2 చొప్పుననేరాలు నమోదయ్యాయి. శిక్షార్హమైన నేరాలు అంటే ఐపిసి, స్పెషల్, స్థానిక చట్టాల కింద నమోదయిన నేరాలను పరిగణిస్తారు. ఎన్సీఆర్బీ నివేదికల ప్రకారం కోల్‌కత్తాలో 2021లో ప్రతి లక్ష జనాభాకు 103.4 నేరాలు నమోదయ్యాయి. అదే 2022 సంవత్సరంలో కేవలం 86.5 నేరాలు నమోదు అయ్యాయి. 2020లో ఈసంఖ్య 129.5గా నమోదయింది. ఇక పూణె హైదరాబాద్ నగరాల్లో 2021 సంవత్సరానికి సంబంధించి 256.8, 259.9 చొప్పున శిక్షార్హమైన నేరాలునమోదయ్యాయి. దేశంలోని 20 లక్షలజనాభా పైబడిన 19 నగరాల్లో నమోదయిన నేరాలనుక్రోడీకరించి ఈ నివేదికను ఎన్సీఆర్బీ రూపొందించింది. అయితే మహిళలపై నేరాల్లో 2021లో కోల్‌కత్తాలో 1783, 2022లో 1890 చొప్పునకేసులు నమోదయ్యాయి. ఈ లెక్కన ప్రతి లక్ష జనాభాకు 27.1 చొప్పున కేసులున్నట్లు ఎన్సీఆర్బీ ప్రకటించింది. కోయంబత్తూరులో 12.9, చెన్నైలో 17.1 చొప్పున కేసులున్నాయి. ఈ ఏడాది ఈ మెట్రోపాలిటన్ నగరం హింసాత్మకమైన నేరాల్లో కూడా తగ్గుదల ఉంది. ప్రతి లక్ష జనాభాలో కేవలం 34 హత్యకేసులే ఉన్నాయి. గత ఏడాది 45 కేసులునమోదయ్యాయి. 2022లో కోల్‌కత్తాలో 11 అత్యాచారం కేసులునమోదయ్యాయి.

# హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు ఏర్పాట్లు!

**కీవ్, డిసెంబరు 5:** ఇజ్రాయెల్ దళాలకు గాజాలో పెద్ద తలనొప్పిగా మారిన హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు యత్నాలు మొదలయ్యాయి. ఈఎత్తు ఫలిస్తే, సొరంగాల్లో నక్కిన హమాస్ దళాలు మొత్తం ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. తాజాగా ఈ వ్యూహంలో భాగంగా ఐడిఎఫ్ దళాలు భారీ నీటి పంపులను సొరంగాల వద్దకు చేరుస్తున్నాయి. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. నవంబరు మధ్య నాటికి కనీసం ఐదు భారీ పంపులను అల్-షతి శరణార్థి శిబిరానికి ఒక కిలోమీటర్ దూరంలోకి చేర్చాయి. ఈ పంపులతో గంటకు వేల క్యూబిక్ మీటర్ల నీటిని సొరంగాల్లోకి పంపించొచ్చు. ఈ రకంగా కొన్ని వారాల్లోనే సొరంగాలను పూర్తిగా నింపేసే అవకాశం ఉంది. కాకపోతే బందీల విడుదల పూర్తికాక ముందే ఈ వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేస్తుందా అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటి వరకు ఇజ్రయెల్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే బందీలను సొరంగాల్లోనే సురక్షితంగా ఉంచామని గతంలో హమాస్ ప్రకటించింది. మరోవైపు అమెరికా అధికారులు కూడా ఇజ్రాయెల్ ఈ సొరంగాలను నిరుపయోగంగా మార్చా లని చూస్తోందని, దీనికి అనేక మార్గాలను పరిశీలిస్తుందని వెల్లడించారు.

హమాస్ కార్యకలాపాలకు కీలకమైన ఖాన్ యూనిస్ పట్టణసమీపానికి ఇజ్రాయెల్ బలగాలు చేరుకున్నాయి.ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మీడియా ధ్రువీకరించింది. ఈ నగరంలోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ దళాలు వెల్లడించాయి.



హమాస్‌లో ఖాన్‌యూనిస్ పట్టణానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ సంస్థ కీలక నాయకులైన యాహ్యా సిన్‌వార్, మహమ్మద్ డెయిఫ్ ఇక్కడి శరణార్థి శిబిరాల్లోనే పుట్టారు. వీరు ఈ నగరం కేంద్రంగానే కార్యకలాపాలు నిర్వహించి హమాస్‌లో వేగంగా ఎదిగారు. తాజాగా ఈ నగరంపై ఇజ్రాయెల్ దృష్టిసారించింది.




థాయ్‌లాండ్‌లో చెట్టును ఢీకొట్టి రెండు ముక్కలైన బస్సు

# 14 మంది మృతి, 20 మందికి గాయాలు

**బ్యాంకాంక్, డిసెంబరు 5:** ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటన థాయ్ లాండ్‌లో చోటు చేసుకుంది. సోమవారం అర్థరాత్రి దాటిన తర్వాత ఈ ఘోరం జరిగింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టడంతో బస్సు ముందు భాగంఆ రెండుగా చీలిపోయింది. కొంతభాగం నుజ్జునుజ్జుగా మారిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికుల్లో 14 మంది స్పాట్‌లోనే చనిపోగా, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రచౌప్ రీ ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. వేగం కంట్రోల్ కాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టిందని వివరించారు. అయితే ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి విచారణ తర్వాతే ప్రమాదానికి అసలు కారణం తెలుస్తుందని అధికారులు వివరించారు.

# ఇండొనేసియాలో మళ్లీ పేలిన అగ్ని పర్వతం: పెరిగిన మృతుల సంఖ్య



**జకార్తా, డిసెంబరు 5:** ఇండోనేషియాలోని మౌంట్ మరపి అగ్ని పర్వతం బద్దలైన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గల్లంతైన 12 మందిలో ఇద్దరు పర్వతారోహకుల మృతదేహాలను సోమవారం రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 50 మంది పర్వతారోహకులను ఆదివారం రెస్క్యూ సిబ్బంది కాపాడారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం 75 మంది పర్వతారోహకులు మౌంట్ మరపి అగ్ని పర్వతం ఎక్కేందుకు వెళ్లారు. అదే సమయంలో విస్ఫోటనం జరగడంతో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. 50 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. సోమవారం మరో ఇద్దరిని రక్షించాయి. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలను సోమవారంరాత్రి రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా ప్రమాద స్థలానికి దగ్గర్లోనే ఉన్నారనే సమాచారం ఆధారంగా వారు కూడా మృతి చెంది ఉంటారని భావిస్తున్నాం. వారి మృతదేహాలను కనుగొనేం దుకు గాలింపు ముమ్మరం చేశాం' అని స్థానిక పోలీసు అధికారి ఈదీ మర్దియాంటో తెలిపారు. ఇండోనేషియా జియోలాజికల్ శాఖ సమాచారం ప్రకారం, మౌంట్ మరపి దేశంలోనే మూడో అతిపెద్ద అగ్నిపర్వతం. దీనిచుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జన సంచారం నిషేధం. పర్వతారోహణకు వెళ్లేవారు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆదివారం పరిమితికి మించి ఎక్కువ మంది పర్వతారోహకులు అక్కడికి వెళ్లడం వల్లనే ప్రాణ నష్టం అధికంగా ఉందని అధికారులు భావి స్తున్నారు. అగ్ని పర్వతం విస్ఫోటనం తర్వాత బూడిద మూడువేలమీటర్ల ఎత్తువరకు వ్యాపించింది.

6-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:54 AM Page 1



# ఎపిలో ఎస్ఐ నియామకాలపై ఇచ్చిన స్టేను ఎత్తివేసిన హైకోర్టు

## - ఫలితాలు వెల్లడించవచ్చునని స్పష్టీకరణ

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎస్ఐ నియామకాలపై గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు ఎత్తివేసింది. ఫలితాలను విడుదల చేసుకోవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డును న్యాయస్థానం ఆదేశించింది. ఎస్ఐ నియామకాల్లో ఎత్తు,కొలతల అంశంలో అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు అభియోగించాదరు. వారు ఈ అంశంపై ఏపీ హైకోర్టును ఆదేశించారు. వారి తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 56వేలమంది దేహ దారుఢ్య పరీక్షలకు హాజరయ్యారని, వారిలో సరిపడ ఎత్తులేరని 5వేల మంది అభ్యర్థులను తిరస్కరించారని న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులంతా 2019ల క్వాలిఫై అయ్యారని శ్రావణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ క్రమంలో ఎత్తు అంశంలో అభ్యంతరం తెలిపిన అభ్యర్థులకు న్యాయస్థానం నియమించిన సభ్యుల సమక్షంలో కొలతల పరీక్షలు నిర్వహించాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. కొలత విషయంలో పిటిసన్ దాఖలుదారుల పరిధిలోని అభ్యర్థుల అభియోగం సరికాకుంటే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తానని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పరిణామాల నడుమ ఎత్తు అంశంలో అభ్యంతరం తెలిపిన అభ్యర్థులకు న్యాయస్థానం నియమించిన సభ్యుల సమక్షంలో ఎత్తు కొలతల పరీక్షలు నిర్వహించారు. రిక్రూట్‌మెంట్ బోర్డు తీసుకున్న కొలతలు, బృందం సమక్షంలో తీసిన కొలతలు సరిపోయాయి,.ఇదే విషయాన్ని పరిశీలనా బృందం హైకోర్టుకు నివేదించింది. దీంతో అభ్యర్థుల అభ్యర్దనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. ఎస్ఐ పరీక్షాల ఫలితాలపై విధించిన స్టేను ఎత్తి వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫలితాలను విడుదల చేసుకోవచ్చునని ఆదేశించింది. ఇదే సందర్భంలో 2019లో ఎత్తు అంశంలో అర్హత సాధించిన అభ్యర్థుల మెడికల్ సర్టిఫికెట్లును పునః పరిశీలించాలని సూచించింది.

# పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్న స్వర్ణమ్మ



నిండుగా ప్రవహిస్తున్న స్వర్ణముఃనది

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో శివయ్య పాదాల చెంత ఉన్న పవిత్ర స్వర్ణముఃనది ఉధృతంగా ప్రవహిస్తోంది. నదిలో నీటి ప్రవాహాన్ని తిలకించేందుకు ఓవైపు స్థానికులతో పాటు భక్తులు విచ్చేస్తున్నారు. ఈనేపధ్యంలో పోలీసులు స్వర్ణముఃనది పరీవాహక ప్రాంతాల వద్ద గస్తీని నిర్వహిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో పాటు మరోవైపు స్వర్ణముః కరకట్ట మిచాంగ్ తుఫాను వర్షానికి పలుచోట్లు కోసుకుపోయింది. ఇది ప్రమాదకరంగా మారుతోంది. ఇక భక్తకన్నప్ప కొండపై నుంచి స్వర్ణమ్మ సోయగంచూడానికి రెండు కళ్ళూ చాలవంటే సరిపోదు. ఓవైపు తుఫాను ప్రభావంతో వర్షం తగ్గినా, నేడు శ్రీకాళహస్తిలో జరిగే జాతరకు మాత్రం నిర్వాహకులు సిద్దంచేశారు.



ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో వర్షపు నీరు చేరడంతో బయటకు తోడుతున్న ఆసుపత్రి సిబ్బంది

# మిచౌంగ్ తుపానుతో ఏలూరులో కుంభవృష్టి

## - ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన వేలాది ఎకరాలు
## - జలదిగ్బంధనంలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి
## - రోడ్లు నీట మునగడంతో నిలిచిపోయిన రాకపోకలు

**ప్రభాతవార్త-ఏలూరు :** మిచాంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది. ఈ నెల 4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షంతో వేల ఎకరాలు నెలకొరిగాయి. పనలపై వున్న ధాన్యం, మాసూళ్ళు పోసుకున్న ధాన్యపు రాసులు వర్షం దాటికి నీట మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరో నాలుగు రోజుల్లో ధాన్యం మొత్తం రైసు మిల్లులకు తరలించే సమయంలో మిచాంగ్ తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఏలూరు జిల్లాలోని పెదపాడు మండలం, దెందులూరు మండలం, పెదవేగి మండలం, భీమడోలు మండలాల్లో వేలాది ఎకరాలు నీట మునగడంతో అధికార యంత్రాంగం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు నీట మునిగిన పంట పొలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రెవెన్యూ యంత్రాంగం వర్షంలో సైతం మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించింది. ఇంకో వైపు రోడ్లపై, పంట పొలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం తడిసిపోకుండా బరకాలు కప్పి రక్షించుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. అయితే మిఛాంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 3వ తేదీనే రైతులకు అవసరమైన గోనె సంచులు, బరకాలను జిల్లా యంత్రాంగం ఆఘమేఘాలపై ఆర్‌బికె కేంద్రాల ద్వారా అందజేయడంతో సాధ్యమైనంత వరకు ధాన్యం రాసులు వర్షంలో తడవకుండా వుండేందుకు కృషి చేశారు. అయితే పెదపాడు, పెదవేగి మండలాల్లోని పలు ప్రాంతాల్లో రైతుల పంట పొలాల్లో పనలపై ధాన్యం వుండటంతో అవి వర్షం ధాటికి పూర్తిగా నీట మునిగాయి. అదే విధంగా మెట్ట ప్రాంతమైన జంగారెడ్డిగూడెం డివిజన్‌లో కూడా కుండపోత వర్షంతో వేలాది ఎకరాలు నీట మునిగాయి. పొగాకు పంటకు పెట్టింది పేరైన జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో పొగాకు పంట నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా వుండేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని పెదపాడు, భీమడోలు మండలాల్లో మంగళవారం జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఏలూరు ఆర్‌డిఓ ఖాజావలితో కలిసి విస్తృతంగా పర్యటించారు. పంట పొలాల్లో నేలకొరిగిన పనలపై వున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు భరోసా కల్పించారు. అదే విధంగా ఈ మండలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని పరిశీలించి రక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**-కుంభవృష్టితో జలమయమైన ఏలూరు :** మిచాంగ్ తుపాను ప్రభావంతో ఈ నెల 4వ తేదీ నుండి ఏలూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వాగలు, నదులు పొంగిపొర్లాయి. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి అనేక లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధనంలో చిక్కుకున్నాయి. ఏలూరు వన్‌టౌన్, టు టౌన్ ప్రాంతాలను కలుపుతూ నిర్మించిన అండర్‌పాస్ లోకి పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలు సాగకుండా ఆ అండర్‌పాసును మూసివేశారు. అంతేకాకుండా ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి సైతం పూర్తిగా నీట మునిగింది. ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన ద్వారం ద్వారా ఆసుపత్రిలోకి నీరు చేరడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వైద్యులు సైతం ఇదే వర్షపు నీటిలో రోగులకు వైద్య సేవలు అందించారు. మొత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగనమంతా చెరువును తలపించడంతో వెంటనే ఆసుపత్రి సిబ్బంది మోటార్ల ద్వారా వర్షపు నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి వర్షపు నీటిలో మునిగిన సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బడేటి చంటి, జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు తమ అనుచరులతో అక్కడకు చేరుకుని వర్షపు నీరు బయటకు తోడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో మెడికల్ కళాశాల మంజూరైనప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాసుపత్రి జలదిగ్భంధనంలో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుండేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏలూరు నగరంలోని ప్రధాన రహదారులైన ఆర్‌ఆర్.పేట, పవర్‌పేట, పత్తేబాద రోడ్డు, అశోక్‌నగర్, శ్రీనివాస థియేటర్ రోడ్డు, చాణక్యపురికాలనీ రోడ్డు, సుబ్బమ్మదేవి స్కూల్ రోడ్డు, రైల్వే ట్రాకు రోడ్డు పూర్తిగా జలద్భింధంలో చిక్కుకుని చెరువులను



తమ్మిలేరు కాలువను ఆఘమేఘాలపై శుభ్రపరుస్తున్న కార్మికులు

తలపించాయి. అదే విధంగా వర్షపునీరు, వరద నీరు బయటకు తరలించే తమ్మిలేరు పొంగి పొర్లడంతో తమ్మిలేరు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నీటి ప్రవాహం జరిగేందుకు డిపిఓ తూతిక శ్రీనివాస్ స్వీయ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది అండర్‌పాసుల వద్ద కాలువతో పాటు తూరలను శుభ్రపరిచారు. ఏది ఏమైనప్పటికీ మిచాంగ్ తుఫాను ఏలూరు జిల్లాను అతలాకుతలం చేసిందని చెప్పవచ్చు.

## వారంరోజుల్లో వైఎస్ఆర్ భీమాక్లెయిమ్‌ల పరిష్కారం : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త** :వైఎస్ఆర్ భీమా పథకానికి అన్నిధృవపత్రాలతో ధరఖాస్తు చేసిన అర్హులకు వారం రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కరిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈపథకం ద్వారా ఈఏడాది జులై 16 నుండి ఇప్పటి వరకు 80 క్లెయిమ్‌లు నమోదు కాగా ఇందులో 46క్లెయిమ్‌లు పరిష్కరించి నామిని ఖాతాకు నగదు బదలీ చేసినట్లు ఆయన వివరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ యజమానికి కుటుంబానికి అసరాగా ఉండేందుకు రూ.5లక్షలు సాయం అందించేందుకు మార్గదర్శకాలకు అనుగుణంగా పథకం అమలు అవుతుందన్నారు. జులై 15వరకు భీమాసంస్థలు ద్వారా అమలు చేయగా క్లెయిమ్‌ల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో జులై 16వతేదీ నుండి ప్రభుత్వం ద్వారానే భీమా అమలు అవుతుందన్నారు. ఈపథకంలో ప్రయోజనం పొందేందుకు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# త్వరలో 68వ రైల్వే వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం మీద (ఓవర్ ఆల్‌గా) అత్యుత్తమ పనితీరును ప్రదర్శించిన డివిజన్లుగా సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లు జనరల్ మేనేజర్ ఉత్తమ ప్రతిభ షీల్డుకు సంయుక్తంగా ఎంపికయ్యాయి. భారతీయ రైల్వే 68వ వారోత్సవ వేడుకలు త్వరలో నిర్వహించనున్నట్లు ఈ మేరకు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలు కనబర్చిన డివిజన్‌లు, యూనిట్లకు సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో జరిగే రైల్వే వారోత్సవాల అవార్డుల ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన డివిజన్లు, యూనిట్లకు విశిష్ట రైల్వే పురస్కారాలు-2023ను ప్రధానం చేయనున్నారు. **సమర్థత షీల్డులు :** ఉత్తమ పనితీరును ప్రదర్శించి, ప్రస్తుత షీల్డులు దక్కించుకున్న డివిజన్లు, యూనిట్ల వివరాలు ఇలా ఉన్నాయి.. అకౌంట్స్ విభాగానికి సంబంధించి విజయవాడ డివిజన్, శుభమైన రైల్వే స్టేషన్‌గా గుంతకల్లు రైల్వే స్టేషన్ జీఎం.షీల్డులను దక్కించుకున్నాయి. కమర్షియల్-విజయవాడ డివిజన్, సర్వేలు, నిర్మాణాలకుగాను ఖాజీపేట నిర్మాణాల విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌కు, విద్యుత్ జనరల్ సర్వీసు విభాగానికి-హైదరాబాద్ డివిజన్, విద్యుదీకరణ-గుంటూరు, రన్నింగ్ రూముల నిర్వహణ-సికింద్రాబాద్, ఉత్తమ డీజిల్/విద్యుత్ కోషెడ్‌లుగా గుంతకల్లు డివిజన్‌లోని గుత్తి, విజయవాడ షెడ్డులు సంయుక్తంగా, ట్రాక్ మెషిన్‌ల నిర్వహణ-సికింద్రాబాద్, గుంతకల్లు డివిజన్‌ల సంయుక్త, ఉత్తమ ట్రాక్ షీల్డ్‌లను సికింద్రాబాద్, గుంతకల్లు డివిజన్‌లు సంయుక్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల ఎత్తివేతలో ఉత్తమ డివిజన్‌గా హైదరాబాద్ డివిజన్, సివిల్ ఇంజినీరింగ్-సికింద్రాబాద్, ఇంజినీరింగ్ వర్క్స్, వంతెనల నిర్వహణలకు-విజయవాడ, ఉత్తమ డెమో, మెమో, ఇఎంయు షెడ్డుల నిర్వహణకు సంబంధించి రాజమండ్రి ఎంసిఎస్‌కు, పర్యావరణం, గృహ సంరక్షణ-సికింద్రాబాద్, మెకానికల్-విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్లు సంయుక్తంగా గాను, దూరప్రయాణం చేసే రైలు నిర్వహణకు తిరుపతి-జమ్ముతావి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 22705/06 హం సఫర్ ఎక్స్‌ప్రెస్ నిర్వహణకై గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి కోచింగ్ డిపోకు, ఉత్తమ మెకానికల్ వర్క్ షాపుగా తిరుపతి సిఆర్ఎస్, మెడికల్-లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి, ఉత్తమ సరుకు రవాణాకై-విజయవాడ-ఉత్తమ రైళ్ల నిర్వహణ-విజయవాడ, ఉత్తమ ఎస్ అండ్‌టి విభాగానికి విజయవాడ డివిజన్లకు, ఉత్తమ రైల్వే పాఠశాలలు-హైదరాబాద్ డిజన్ పరిధిలోని సౌత్ లాలాగూడలో ని రైల్వే మిక్స్‌డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి, పర్సనల్ బ్రాంచి, సెక్యూరిటీ, రాజభాష అమలుకు సంబంధించి, స్క్రాప్ డిస్పోజల్లకుగాను ఉ త్తమ డివిజన్‌గా సికింద్రాబాద్ డివిజన్ ఎంపికైంది. రైల్వే భద్రతా-గుంటూరు, ఉత్తమ యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ నిర్వహణకై గుంతెకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట(ఎఆర్‌టి), ఉత్తమ ఎంఆర్‌విగా గుంటూరు, సికింద్రాబాద్ డివిజన్‌లు సంయుక్తంగా, స్పోర్ట్స్ నిర వ్వహణకై-రాయనపాడు మెట్టుగుడ వర్క్‌షాపులకు సంయుక్తంగా, తొలిసారిగా ప్రవేశ పెట్టిన రైల్ మధర్ అమలులో ఉత్తమ డివిజన్‌గా హైదరాబాద్ డివిజన్ షీల్డ్‌ను దక్కించుకుంది. ఉత్తమ ఆవిష్కరణల డివిజన్‌గా-హైదరాబాద్ డివిజన్లు కైవసం చేసుకున్నాయి.

# వైఎస్సార్సీ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

## - మనకు ఎవరు మంచి చేశారో వారికే ఓట్లు వేయాలి
## - రాయదుర్గంలో సామాజిక సాధికారత బస్సు యాత్రలో నేతలు



సభలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

**రాయదుర్గం, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీఠ వేసి సామాజిక సాధికార న్యాయం చేసింది ఒక్క వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, రా ష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఇతర జిల్లా నాయకులు పునరుధఘాటించారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికారిత బస్సుయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మొదట శాంతినగర్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి బళ్లారి రోడ్డు మీదుగా భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తేరు బజారులో నిర్వహించిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలకు న్యాయం జరిగిందని చెప్పడం కోసమే సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అణగారిన జాతులు కులాలయొక్క స్థితిగతులను మెరుగుపరచడానికి తమ పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకొంటున్నారని, పేదరికానికి తావులేకుండా ప్రభుత్వమే చదివిస్తున్నప్పటికి నారాచంద్రబాబునాయుడు ఇంగ్లీమీడియం చదువు రాకుండా కోర్టుల ద్వారా అడ్డుపడటం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాయదుర్గం ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తదనంతరం సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరూ మంచి చేశారో, ఎవరూ మంచి చేయలేదో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని అందుకు సమయం వచ్చిందని, జగన్ కావాలా, చంద్రబాబు కావాలా నిర్ణయించుకోవాల్సిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాల పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని మంత్రి జయరామ్ పేర్కొన్నారు. భవిష్యత్ క్యారెంటీ పేరుతో చంద్రబాబు, టిడిపి నాయకులు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ పుట్టిన పిల్లాడి నుండి పెరిగి పెద్దయే వరకు అన్ని రకాలుగా కుటుంబానికి అండగా జగనన్న ఉన్నాడన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు రైతులకు రుణమాఫీ చేస్తానని, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశాడని మండిపడ్డారు. ఆడపిల్ల పుట్టిన వెంటనే రూ.2లక్షలు డిపాజిట్ చేస్తానని మోసం చేసినట్లు పేర్కొన్నారు. సంవత్సరంలో 12సిలెండర్లు ఇస్తానని మోసం చేసిన చంద్రబాబును ఇప్పుడు నమాలా, ఆయన ఒక దుర్మార్గుడని ఆయన అండతో ఇక్కడ కాలవ శ్రీనివాసులు కూడా మంత్రిగా ఉండి అనేక దుర్మార్గాలను చేసినట్లు ప్రతి విషయానికి లంచం తీసుకున్నాడని ఆరోపించారు. వైయస్ఆర్ హయాంలో రాయదుర్గానికి తాగునీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్‌రెడ్డిదన్నారు. 14సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండా ఐదేళ్ల కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఉన్నా, మంత్రిగా ఉన్నా రాయదుర్గానికి ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు. గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదని, రూ.300కోట్లతో రాయదుర్గం వ్యాప్తంగా రోడ్లు నిర్మించిన ఘనత నాదేనన్నారు. త్వరలోనే బిటిపికి క్రిష్ణాజలాలు తీసుకువచ్చి అక్కడి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజక వర్గాల్లో ఉన్న చెరువులన్నింటిని నింపే కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర శిషుసంక్షేమ శాఖ మంత్రి ఉషా పేర్కొన్నారు. అవినీతికి తావులేకుండా ఈ సంక్షే పథకాలు ఎవరైనా చేశారంటే నిరూపించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మావతి, జడ్పిఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మెన్ నదీమ్, నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, రాయదుర్గం మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి సుంకర పద్మశ్రీ అభినందనలు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా సముచిత గుర్తింపును అధిష్టానం ఇస్తోందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ సుంకర వా ఖ్యానించారు. తెలంగాణా ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డి ఇందుకు చక్కటి నిదర్శనమన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డికి ఆమె అభినందనలు తెలిపారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తలకు గర్వకారణమైన విషయం అన్నారు. పద్మశ్రీ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని సీఎంగా అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించ వెంటనే ఎంతో ఆనందం అన్పించిందన్నారు. రాహుల్‌గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ జోడో యాత్రలోను, అనేక సందర్భాల్లో రేవంత్‌రెడ్డి పార్టీ కోసం పడిన శ్రమను గమనించానన్నారు. ఆయన పార్టీని తెలంగాణాలో విజయపథంలో నిలబెట్టడంలో సఫలీకృతమయ్యారన్నారు. ఏపీలో తెలంగాణా, కర్నాటకల స్ఫూర్తితో కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహ ం వస్తుందన్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో అనుహ్యంగా గట్టి ప్రత్యామ్నయశక్తిగా ఎదుగుతుందన్నారు.

## రేవంత్‌రెడ్డికి బాలకృష్ణ అభినందన

**అమరావతి, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ సిఎంగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అంటూ తెదేపానేత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా రాజకీయాల్లో అంచెలంచెలుగా రేవంత్‌రెడ్డి ఎదిగారని అన్నారు. తెలంగాణ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా వారి ఆకాంక్షను నెరవేరానచలని , అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి పదవి మీ పాలన మార్క్‌తో తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

## అంగరంగవైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

### - ఇంటింటా పసుపు నీళ్లు సమర్పణ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానం నుంచి ఏడు గంగమ్మలకు సారె బహూకరించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి ఉండటంతో ఛైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని ఆది నుంచి జాతర కమిటి నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకమైంది. గత ఐదు రోజులుగా వర్షాభావ పరిస్థితులను తుఫాను ప్రభావం చోటుచేసుకోగా మంగళవారం ఉదయం నుంచి కాస్తా తెరపించడంలో జాతర నిర్వాహకులు ఏర్పాట్లును ముమ్మరం చేశారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం సారె బహూకరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార



మండపంలో గంగమ్మలకుఅందించే సారెను సిద్ధం చేసారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి దంపతులు హాజరు కాగా ఏర్పాట్లను ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిధుల కాళ్ళకుఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులుతీర్చుకుంటుండగా భక్తి శ్రద్దలతో అతిధులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మగుడివీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. ఏడుగంగమ్మల ఆలయంలోఅమ్మవారికి సారెను శాస్త్రోక్తంగా సమర్పించారు. అక్కడ అతిధితులకు పోలసామి స్వర్ణమూర్తి సారధ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూయాదవ్ పర్యవేక్షించారు. ట్రాపిక్‌కు అంతరాయం లేకుండా ట్రాపిక్‌ను రియాజ్ వారి సిబ్బందిపర్యవేక్షించారు. బోర్డుఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు కొండూరు సునిత, సుమతి, జయశ్యాం, వైకాపాకుచెందిన కొండూరునరసింహారాజు లక్ష్మీపతి, రవి, చంద్రరాజు, కోళ్ళూరు హరినాయుడు, రమణయ్యానాయుడు, చింతామణి పాండు పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ కెయస్.రామారావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్సెపెక్టర్ శ్రీనివాసులు రాజు, హరియాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

## ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల రెగ్యులేటరీ కమిషన్‌ను తోసిపుచ్చిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులను ఖరారు చేస్తూ నియంత్రమండలి(ఫీజు రెగ్యూలేటరీ కమీషన్) తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిర్ణయం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. తాజాగా కమీషన్ ఖారారు చేసిన ఇంజినీరింగ్ ఫీజులను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఇంజనీరింగ్ కళాశాల ఖర్చులలో భాగంగా కమీషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించడం కోసమే ఇటువంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమీషన్ చట్ట ప్రకారంగా ఫీజులను ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, రెగ్యూలటరీ కమీషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు విన్పించారు.

## నాసిరకం అన్నప్రసాదం పెట్టకండి - నాణ్యమైన బియ్యంతో అన్నప్రసాదం అందించండి

### రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి. నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అన్నం పరబ్రహ్మస్వరూపం"అనే సూక్తిని టిటిడి అధికారులు పాటించడం లేదని, తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో అన్నం నాసిరకంగా ఉందని, తినడానికి వీలులేకుండా ఉందని భక్తులు సిబ్బందిని నిలదీస్తున్న ఘటనకు టిటిడి అధికారులు సమాధానం చెప్పాలని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి. నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. అన్నప్రసాదమా ?నాసిరకం ప్రసాదమా?అని ప్రశ్నించారు. టిటిడి అన్నప్రసాదానికి తెలంగాణా రైస్‌మిల్లర్ల నుండి నేరుగా నాణ్యత ఉన్న సోనామసూరి బియ్యం కొనుగోలు చేయాల్సిన టిటిడి అధికారులు ఇలా నాసిరకంతో భక్తులకు వడ్డించడం మంచిది కాదన్నారు. సామాన్యభక్తులు ఎంతో పవిత్రంగా భావించే అన్నప్రసాదాల నాణ్యత తీసికట్టుగా తయారవడం దేనికి నిదర్శనమన్నారు.

## మిలీనియం మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌కు 1000 మంది ఎంపిక

- వివరాలు వెల్లడించిన సెంట్రల్ మేనేజర్ రవికుమార్




11లో

## బలీయమైన ఆర్థిక శక్తిగా భారత్ : విజయసాయి



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ప్రపంచంలో భారతదేశం బలీయమైన ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతోందని రాజ్య సభ్యులు వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అత్యధిక జిడిపి కలిగిన దేశాలలో 10వ స్థానంలో ఉన్న భారత్ పదేళ్ళ వ్యవధిలో 5వ స్థానానికి చేరిందని అన్నారు. వచ్చే అయిదేళ్ళలో భారత్ 5ట్రిలియన్ డాలర్లమార్క్‌ను అధిగమించి ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక స్థితి గదులు అన్న అంశంపై మంగళవారం రాజ్యసభలో జరిగిన స్వల్ప వ్యవధి చర్చలో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి.. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు యావత్తు మందకొడిగా కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు - మిగతా 11లో

# తుఫాన్ బీభత్సం



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- పలుచోట్ల నేలకూలిన చెట్లు, ఇళ్లు
- పలు విమాన సర్వీసులు రద్దు
- అప్రమత్తమైన అధికారులు

11లో

## అమరావతే రాష్ట్ర రాజధాని

- కేంద్రం మరోసారి స్పష్టం చేసింది - ట్విట్టర్ వేదికగా మాజీమంత్రి గంటా

విశాఖపట్నం , డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని దేశంలోని 28 రాష్ట్రాలకు గానూ 26 రాష్ట్రాల రాజధానులకు ఆమోదించిన మాస్టర్ ప్లాన్‌లు ఉన్నాయని, ఇలా ఆమోదం పొందిన వాటిలో ఏపీ రాజధాని అమరావతి కూడా ఒకటని రాజ్యసభలో పట్టణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కౌశల్‌కుమార్ వెల్లడించారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పునన గౌరవించుకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్య వేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవవలసిన అవసరం ఏమి వచ్చింది ...అని చట్ట పరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను ఎంచుకున్నారు. ఇలా అమరావతి రైతులను ఇబ్బందిపెడుతూ ఏమి సాధిద్దాం అనుకుంటున్నారు. జగన్మోహన్‌రెడి ...విశాఖలో రుషికొండను బోడిగుండుగా మార్చి సర్వనాశనం చేశారు. రుషికొండను టూరిజం రిసార్టు అభివృద్ధి పేరుతో విచక్షణా రహితంగా తవ్వేస్తూ పరిధికి మించి నిర్మాణాలు చేపట్టారు. రుషికొండ పై టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పి రూ. 140 కోట్లు బ్యాంకుల నుంచి రుణం తెచ్చి దాదాపు రూ. 500 కోట్లు సీఎం కార్యాలయానికి వెచ్చించారు. మీకు ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం - మిగతా 11 లో

## భారీ వర్షపాతం నమోదు

విశాఖసిటీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



మిచౌంగ్ తుఫాన్ కారణంగా నగరంలో భారీగా వర్షపాతం నమోదయింది. రెండు రోజు లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మంగళవారం భీమునిపట్నం డివిజన్‌లో ఆనందపురం 37.2, భీమిలీ 44.2, పద్మనాభం 35.2, సీతమ్మధారలో 44.6, విశాఖపట్నం రూరల్ 51.4గా నమోదైంది. విశాఖపట్నం డివిజన్‌లో పెందుర్తి 35.8, పెద్దగంట్యాడలో 39.8, గాజువాకలో 44.6, మహారాణిపేటలో 48.2 గోపాలపట్నంలో 46.8, మాడుగులలో 49.2గా నమోదైంది. రాత్రి మరెంత వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## పలు రైళ్లు రద్దు, కొన్ని దారి మళ్లింపు



11లో

## స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపు ఆలస్యంపై..

- పార్లమెంటులో ఉక్కు శాఖ మంత్రిని పార్లమెంటులో ప్రశ్నించిన జీవీఎల్



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపుల ఆలస్యంపై విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలపై బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాజ్యసభలో ఉక్కుశాఖ మంత్రికి పలు ప్రశ్నలు సంధించారు. గత కొన్ని నెలలుగా ఉద్యోగులకు జీతాలు ఎందుకు ఆలస్యం అవుతు న్నాయని, దానికి గల కారణాలను అడగ్గా.. మంత్రి సమాధానమిస్తూ సాధారణంగా ఉద్యోగులకు నెలకు జీతం చెల్లింపులు తరువాతి నెల మొదటి రోజున చేయబడతాయని ఈసంవత్సరం సెప్టెంబరు, అక్టోబర్ నెలల్లో ద్రవ్యత పరిమితుల కారణంగా జీతాల చెల్లింపులు తరువాతి నెల మొదటివారంలో చేయపడాడయనీ మంత్రి సమాధానమిచ్చారు. జీవీఎల్ అడిగిన మిగిలిన ప్రశ్నలకు సమాధానంగా ఉక్కు మంత్రి కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ రిజర్వేషన్ మార్గం ద్వారా ఐరన్‌ఓర్ బ్లాక్‌ను కేటాయించాలని, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని అదనంగా ఆర్ఐఎన్ఎల్ ఆర్థిక పనీతీరును మెరుగుపరచడానికి వ్యయాల తగ్గింపు ఉక్కు ఉత్పత్తి, విక్రయాలలో పెరుగుదలను సాధించడానికి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి మిశ్రమాన్ని ఆప్టిమైజేషన్ చేయడం ఖర్చులను తగ్గించడానికి బొగ్గు మిశ్రమంలో స్వదేశీ కోకింగ్ బొగ్గు శాతాన్ని పెంచడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

-ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ ఇమ్మడి



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచాంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీరాజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంధనశాఖ కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పునరుద్ధరణ చర్యలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా అన్ని సర్కిళ్లలో డివిజన్లలో సెక్షన్ కార్యాలయాలకు ముందుగానే స్తంభాలు ట్రాన్స్ఫార్లు అవసరమైన సామాగ్రిని తరలించి అవసనమైన సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి డైరెక్టర్ ఆపరేషన్స్ బి. రమేష్‌ప్రసాద్ రాజమండ్రి సర్కిల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఏవివి సూర్యప్రతాప్ ఏలూరు సర్కిల్‌లో పునరుద్ధరణ చర్యల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం వల్ల త్వరితగతిన పూర్తి చేస్తున్నామని తెలిపారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 సర్కిళ్లలో ఇప్పటి - మిగతా 11 లో

## ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి

- వైసిపి నేత, శాసనమండలి సభ్యుడు వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా కిట్స్‌ను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పరిశీలిం చారు. జిల్లా క్రీడా అధికారి ఆధ్వర్యంలో లోగోను ఆవిష్కరించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులకు ఇచ్చే క్రికెట్ కిట్స్‌ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ 15 డిసెంబర్ 2023 నుంచి 3 ఫిబ్రవరి, 20 24 వరకు 50రోజులపాటు కొనసాగనున్న క్రీడా సంబరాలలో యువత పాల్గొని విజయవంతం చేయాలని అదే విధంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడాకారులకు కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అల్లూరి జిల్లా అతలాకుతలం

- చేతికి వచ్చిన వరి పంట నీటిపాలు
- రైతులకు తప్పని తీవ్ర నష్టం
- రోడ్లపై కూలిన చెట్లు, స్తంభాలు





10లో

## కాల్సినేడ్ అల్యూమినా హ్యాండ్లింగ్‌లో నూతన రికార్డు



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీ మరో నూతన రికార్డును నెలకొల్పింది. ఒకే నెలలో 7630 మెట్రిక్ టన్నుల కాల్సినెడ్ అల్యూమినా ను హ్యాండిల్ చేయడం ద్వారా నూతన రికార్డు నమోదైంది. ఈస్ట్ క్యూ 3బెర్త్‌లో నవంబర్ నెలలో సాధించిన రికార్డును బ్రేక్ చేసి నూతన రికార్డును నెలకొల్పింది ఉత్కల్ అఉ్యనిమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఎంవి హెచ్‌పిసి నౌకలో సరుకును హ్యాండిల్ చేయడం ద్వారా ఈ రికార్డును నెలకొల్పింది అదే సంస్థ నవంబర్ 2023లో 7549 మెట్రిక్ టన్నుల కాల్సినేడ్ అల్యూమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నవంబర్‌లో తాను నెలకొల్పిన రికార్డును తానే బ్రేక్ చేసి నూతన రికార్డును నెలకొల్పింది తద్వారా వరుసగా మూడునెలల పాటు తమ రికార్డును తామే - మిగతా 11 లో

## తుఫాన్‌పై జిల్లా పరిషత్ సీఈఓ సమీక్ష



మాడుగుల, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాను నేపథ్యంలో మాడుగుల మండలంలో నెలకొన్న పరిస్థితులపై మంగళవారం విశాఖ జిల్లా పరిషత్తు సీఈవో ఎం.పోలినాయుడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో గల వివిధ శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా మాడుగుల ప్రాంతం కొండవాలను అనుభవం ఉంది కాబట్టి వరదల సమయంలో కన్నా వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వరద నీరు ఎక్కువగా చేరుకుంటాదని ఆ పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలు గురించి లోతట్టు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితుల గురించి సమీక్ష జరిపారు. ప్రస్తుత వరదలు నేపథ్యంలో మాడుగుల మండలంలో వివిధ జలాశయాలు పరిధిలో పరిస్థితులు పంటల పరిస్థితి, ప్రతి అమ్మాయి చర్యలు వంటి వాటి గురించి రెవెన్యూ, వ్యవసాయ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కూడా ఈ సందర్భంగా సమీక్షించిన సీఈవో అభివృద్ధిలో వెనుకబడ్డ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అక్కడ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. వరదలు నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జలాశయాలు వాగులు వంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని సూచించారు.

## అరకలోయపై మిచౌంగ్ ప్రభావం

### -పొంగి ప్రవహిస్తున్న వాగులు, గెడ్డలు -కళ తప్పిన సందర్శిత ప్రాంతాలు



అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అరకులోయపై మిచౌంగ్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మిచౌంగ్ (తుఫాన్ )గా మారడంతో దాని ప్రభావం అరకులోయలో కనిపించింది. గత రెండు రోజులుగా తుఫాన్ కారణంగా చల్లటి గాలులతో రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. తుఫాన్ ప్రభావంతో మండలంలోని వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. కాగా ప్రస్తుత సీజన్లో ప్రతిరోజు సాయంత్రం ఆరు తర్వాత చీకటి పడుతుండగా, తుఫాన్ ప్రభావం కారణంగా ఐదున్నర గంటలలోపే చీకటి పడుతుంది. తుఫాన్ వలన అరకులోయలోని రోడ్లన్నీ నిర్మాణుష్యంగా దర్శనమిచ్చాయి. అదేవిధంగా సందర్శిత ప్రాంతాలు కళ తప్పాయి. మిచాంగ్ తుఫాన్‌ను దృష్టిలో పెట్టుకొని అధికారులు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేసి, గిరిజనులను, పర్యాటకలను అప్రమత్తం చేశారు.

## పెదబయలులో భారీ వర్షం...

పెదబయలు, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రెండ్రోజులుగా బంగాళాఖాతంలో వాయుగుండం మించింగ్ తుపాన్ ప్రభావం ఉంది. ఏకాధాటిగా కురుస్తున్న వర్షాలతో పంటపొలాల్లో ఉన్న వరిపనలు కొట్టుకుపోయాయి. సీతాగుంట పంచాయితీ కేంద్రంతో పాటు మండలంలో 23 పంచాయితీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి ఏరియల్ సర్వే నిర్వహించి పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని రైతులంటున్నారు. కురిసిన వర్షం నీరు నేరుగా పంటపొలాల్లోకి చేరడంతో వరిధాన్యపు గింజలు నేలపాలయ్యాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయం కోసం ఆడారి ఆనంద్ కుమార్‌కు వినతి



గాజువాక డిసెంబర్ 4,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డు పరిధి అశోక్ నగర్‌లో నివాసం ఉంటున్న మగ్రిపు శ్రీనివాసరావు తన ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి సహా నిధి నుంచి సహాయం కోరుతూ నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు నేతృత్వంలో సోమవారం పశ్చిమ నియోజకవర్గ వైకాపా ప్రాంతీయ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్‌ని కలిసి తన ఆరోగ్య పరిస్థితిపై వివరించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. తాను గత కొంతకాలంగా కాలేయం వ్యాధితో బాధపడుతూ నగరంలో విజేత హాస్పిటల్‌లో రెండుసార్లు సస్త్ర చికిత్స (ఆపరేషన్) జరిగిందని సుమారు నాలుగు లక్షలు ఖర్చు అయిందని ఇప్పటికే తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ఇదే సమయంలో ఆపరేషన్ జరగడంతో అప్పులు తీసుకొచ్చి ఆపరేషన్ చేయించుకున్నానని మగ్రిపు శ్రీనివాసరావు ఆడారి ఆనంద్ కుమార్‌కు వివరించి వాపోయారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధితులకు అండగా ఉంటారని ఆంధ్రప్రదేశ్లో ఎంతోమంది ఆరోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకుంటున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని దీనిపై ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వినతి పత్రం అందించిన వారిలో వైకాపా నేత పత్నిరావు వెంట బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వర్షాలకు నిలిచిపోయిన మురుగునీరు



గాజువాక డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్‌తో పారిశ్రామిక ప్రాంతం జలమయమైంది. సోమ వారం నుంచి కుండ పోతగా వర్షం పడడంతో వర్షాలకు వరద నీరు డ్రైనేజ్ కాలువల్లో చేరడంతో సమస్య ఏర్పడింది. చెత్త చెదారం అడ్డు రావడంతో మురికి నీరు ప్రవహించడానికి అవకాశం లేక రోడ్డుపైకి వచ్చే పరిస్థితి ఏర్పడింది. స్థానికుల ఫిర్యాదు మేరకు జివిఎంసి సిబ్బంది వచ్చి డ్రైనేజ్ కాలువలో అడ్డంగా ఉన్న చెత్త తొలగించి కాలువను శుభ్రం చేసి మురికినీరు ప్రవహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వరు ణుడు కరుణిస్తే తప్ప పరిస్థితి పూర్వ స్థితికి రావడం కష్టమని స్థానికులు వాపోతున్నారు. ఇది ఇలావుంటే రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు గురైయ్యారు. ముఖ్యంగా బయటకు రాకపోవడంతో పోటు నగరానికి రాకపోకలు సాగించేందుకు పలు ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారు. అయితే కొండవాలు ప్రాంత వాసులు మాత్రం బిక్కు బిక్కు మంటూ, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు రక్షణ చర్యలు తీసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితిలో బయటకు రావద్దని, సహాయం కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు



యలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి గ్రామంలో ఒక ఇల్లు ముందు భాగం కూలిపోయింది. ఈ సంఘటనలో ఇంటిలోనే నివసిస్తున్న మహిళ గంటి రాములమ్మ స్వల్ప గాయాలతో బయటపడింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో వర్షం తగ్గిందన్న ఉద్దేశంతో నీళ్లను బయటికి తుడుస్తున్న సందర్భంలో ఒక్కసారిగా పెంకుటిల్లు ముందు భాగం కూలిపోయింది. ఈ సంఘటన రాములమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఇంటిలో రాములమ్మ ఒక్కతే నివసిస్తుంది. ఈమె పిల్లలు రాయవరంలో ఉంటున్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రాణి అమ్మాజీ ఆర్ఐ సేనాపతి సంధ్యారాణి రాము సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పెంకిటి ఇల్లు కూలిపోయిన సంఘటనలో గాయపడిన రాములమ్మకి ప్రథమ చికిత్స చేసిన అనంతరం వారి కుమారులు నక్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108లో తీసుకువెళ్లారు. అధికారులు ముందుగానే వర్షాలు పడుతాయని తెలుసుకున్న తుఫాను కారణంగా కూలిపోయే గృహాలను గుర్తించి వారిని వేరే ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేయాలని చెబుతున్న క్రింది స్థాయి అధికారులు స్థాయి అధికారులకు సరైన సమాచారం లేకపోవడం వల్లే ఇటువంటి సంఘటన జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో ఉంటున్న వీఆర్వోలు సచివాల సిబ్బందిపై స్థాయి అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



నర్సీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నాతవరం మండలం ఎంబి.పట్నంకు చెందిన సుర్ల రమణ ఏలేరు కాలువలో పడి మృతి చెందటంతో ఆయన భార్య రమణమ్మకు రూ. 2లక్షలు, వేములపూడి చిట్టిబాబు కరెంటుతో మృతి చెందటంతో ఆయన భార్య భారతికి రూ.2లక్షలు, నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన వరహాలుకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.35వేలను మొత్తం రూ.4.35 లక్షల చెక్కులను అందజేశారు. నాతవరం మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు తెరవడంపై ఎస్ఎఫ్ఐ నిరసన



నర్సీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినప్పటికీ అనకాపల్లి జిల్లాలోని కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ఆదేశాలను భేఖాతరు చేశాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి. గీతాకృష్ణ ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గీతాకృష్ణ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థల కు సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, అయితే ఈ ఉత్తర్వులను జిల్లాలోని కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు పట్టించుకోకుండా యధావిధిగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇంత విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ ఆదేశాలను భేఖాతరు చేస్తూ విద్యాసంస్థలు నిర్వహించడం ఎంత వరకు సమంజసమన్నారు. విద్యార్థులు వర్షంలోనే తడుస్తూ కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటున్నారు. ఇప్పటికైనా కళాశాలలు, పాఠశాలలు తెరిచిన విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం.ప్రసాద్, ఏ.రాజు, కిరణ్, అర్జున్, వెంకటేష్, మహేంద్ర, సంపత్, కుశ, ప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం..... అపార నష్టం... ఆందోళనలో అన్నదాతలు



ఎటపాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పాలకులు అధికారులు జై జవాన్ జై కిసాన్ అనే మాటలు కేవలం ఉపన్యాసాలకు ప్రకటనలకు మాత్రమే తప్ప రైతులకు ఉపయోగంమైనవి కావని వారి కష్టాలు బాధలు ఎవరి పట్టవని ఎప్పుడో వరదలు వానలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు రైతులు వద్దకు వచ్చి హడావుడిగా నామమాత్రపు పంట నష్ట సర్వేలు చేసి చేతులు దులుపుకుంటారని పరిహారం అంటారా అదికూడా వచ్చేదాకా రైతులకు నమ్మకం కూడా లేద ఇది రైతన్నల పరిస్థితని రైతులు వాపోయారు. ఏజన్సీ ప్రాంతాల్లో మిర్చి రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఒక ప్రక్క కొత్తరకం వైరస్ సోకి మిర్చి పంటలు చాలా వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయని వేసిన పంటలకు వైరస్ సోకడంతో పికివేసిన సందర్భాలు కూడా ఉన్నాయని దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని అరుగాలలు కష్టపడి సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అధిక వడ్డీలకు అప్పులు చేసి వ్యవసాయం సాగుచేస్తున్నారని అయినా కాలం కలసి రాకపోవడంతో రైతన్నలు ప్రతి ఏటా అప్పుల ఊబిలో చిక్కుకుపోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతుల కష్టాలు మాత్రం మారడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు రావడంతో అన్నదాతలు మరింత తీవ్రంగా నష్టపోతున్నారు. గత రెండు ఎండ్ల నుంచి కొత్తరకం వైరస్‌ల వల్లన మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అనే సామెతలాగా ఉందని ఇక్కడ రైతుల పరిస్థితని ఏజన్సీ ప్రాంత రైతులను ఆదుకోవాలని అలాగే పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## తుఫాన్ ముంపు ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటన




నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో ముంపు ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా ముంపుకు గురైన వరి పంటలను పరిశీలించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఆరుకాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ రూపంలో వర్షాలు రావడంతో వరి పంటలు నేలమట్టంఅయ్యాయని, కొన్ని ప్రాంతాల్లో కుప్పలు తడిసి ముద్దాయన్నారు. జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి, ఈదురు గాలులకు వరి పంటతో ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ధాన్యం వర్షపునీటిలో తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో దెబ్బతింటుంటే ఏమీ చేయలేని పరిస్థితులలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ తుఫాన్ కారణంగా రైతులు, కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్ని ప్రాంతాల్లో కరువుతో అల్లాడుతున్నారు. కొద్దో గొప్పో పండిన పంట చేతికి వచ్చిన దశలో వర్షం పడుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో పాలు సంఘం అధ్యక్షులు కె.బాబూరావు, మాజీ పాలు సంఘం అధ్యక్షులు ఎస్.గోవిందరావు, పి.శ్రీనువాసరావు, 3వ వార్డు మెంబరు బి.శివమణి, సిహెచ్ సంతోష్, ఎస్.రమణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుపై అప్రమత్తమైన అధికార యంత్రాంగం...

### తడిచిన వరి పంట... నేలకొరిగిన వరి ..ఒడ్డుకు చేరిన బోట్లు...



నక్కపల్లి/ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

నక్కపల్లి ఎస్.రాయవరం మండలాల పైన తుఫాను ప్రభావం పెద్ద ఎత్తున కనిపిస్తుంది సోమవారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున గాలులు వీచడంతో ఏ క్షణమైనా ఎటువంటి ప్రమాదం వస్తుందని ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు బృందం తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎండిఓ శ్రీనివాసరావుతో పాటు ప్రత్యేక అధికారి ప్రభాకర్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు ఎస్.రాయవరం మండలంలో తహశీల్దార్, ఎండిఓ తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ గ్రామాల్లో సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలకు వీస్తున్న గాలులకు మండలంలోని మెరక ప్రాంతంతోపాటు కాగిత తదితరచోట్ల కోసిన వరి పంట చుట్టూ నీరు చేరడం కొన్నిచోట్ల కోతకొచ్చిన పంట నేలకొరకడం కనిపిం చింది. ఈ ఏడాది వర్షా లేకపోవడం ఒక భాగం అయితే ఎక్కడో కొన్నిచోట్ల బోర్లు సహాయంతో పండిన ఐదు శాతం పంట కూడా ఈ తుపాను కారణంగా రైతుకు అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ అంబేద్కర్ ప్రాంతాల్లో పర్యటిస్తూ తుఫానుపై అప్రమత్తత తెలియజేస్తున్నారు. రాజయ్యపేట, డివిల్ పురం రేవు పోలవరం ప్రాంతాలతో పాటు నియోజకవర్గం అన్ని ప్రాంతాల్లో మత్స్యకారులను అధికారుల అప్రమత్తం చేయడం సముద్రం అలలకు కోతకు గురవడంతో సురక్షిత ప్రాంతాలకు బోట్లను చేర్చారు. తుఫాను ప్రభావం మంగళవారం కూడా కొనసాగుతున్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

## యువగళం పాదయాత్ర పేట నియోజకవర్గంలో సక్సెస్ కావాలి..

### ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలి : టిడిపి రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత



నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో జరుగునున్న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ విషయంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని నియోజవర్గం దాటించేంత వరకు సక్సెస్‌గా నడిపించాలని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. నక్కపల్లిలో అనిత స్వగృహంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో లోకేష్ పాదయాత్రకు అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు తీసుకురావాలని బాధ్యత నాయకులు తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామం నుండి వందలాది కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చారు. 9న పాయకరావుపేట నియోజకవర్గం వద్దకు చేరుకుంటాదని అక్కడ నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్రను ప్రతి ఒక్కరు గ్రామాల వారీగా సిద్ధం కావాలని కోరారు. పెద్ద ఎత్తున సమావేశానికి వచ్చిన కార్యకర్తలు నాయకులు అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు వి.వినోద్ రాజు, మాజీ జెడ్పిటిసిలు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, రాగిణి వెంకటరమణ, పార్టీ జిల్లా మండల నాయకులు అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, గింజల లక్ష్మణరావు, నానేపల్లి రాఘవులు, అల్లు నరసింహామూర్తి, అయినంపూడి అప్పలరాజు, గొణగాల రామకృష్ణ, అల్లాడ తాతారావుతోపాటు పల్ల రాంబాబు, విలియం కేరి తదితరులు ఉన్నారు.

## తుఫాన్ ఎదుర్కొనేందుకు అందరికీ అవగాహన : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

తుఫాన్ సమయంలో ఏర్పడే ఇబ్బందులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తుఫాను ముందస్తు జాగ్రత్తలపై జిల్లాలోని తహశీల్దారులు ఎంపీడీవోలు పోలీసు అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. జిల్లాలో చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాతబడిన, పటిష్టంగాలేని గృహాలను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు పంపించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని శిబిరాలకు తరలించాలన్నారు. శిబిరాలలో తాగునీరు, ఆహారం, అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు అధికారులు జిల్లా యంత్రాంగానికి విపత్కర పరిస్థితుల్లో సహాయ సహకారాలు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, సిపిఓ జి.రామారావు అన్ని మండలాల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## రైతన్నను ముంచిన మిచాంగ్ తుఫాన్

### నేలకు వరికి.. నీట మునుగుతున్న వరి చేలు

గొలుగొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నేలకు ఒరిగి వరిచేలు నీటమునిగాయి. పంట చేతికొచ్చే సమయంలో ఏర్పడిన భారీ తుఫాన్‌కు రైతన్న కుదేలవుతున్నాడు. ఇక కోతల కోసి కల్లం చేర్చేలోపే తుఫాను ముంచుకు రావడంతో కురుస్తున్న వర్షానికి వరిచేలు తడిచి ముద్ద అవుతున్నాయి. సోమవారం ఉదయం నుండి ప్రారంభమైన వర్షాలు రెండవ రోజు కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. ఎన్నో కష్టాలను ఓర్చి వరి సాగు చేసినప్పటికీ పంట చేతికి రానివ్వకుండా ఇలా అకాల తుఫానులతో రైతన్న కుదేలవుతున్నాడు. ప్రతి ఏడాది ఇదే తీరులో రైతన్న కొట్టుమిట్టాడుతూనే తన రెక్కల కష్టాన్ని నమ్ముకునే ప్రకృతిపై భారం వేసి సేద్యంలో కొనసాగుతున్నాడు. అయితే ఇలా ప్రకృతి విపత్తులను తట్టుకొని చేతికి అందిన పంటను కల్లాలకు చేర్చి ఎంతోకొంత కష్టం మిగులుతుందిలే అనే సమయంలో ఇలా నష్టమే మిగులుతుందని వాపోతున్నాడు. మండలంలో అన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులు క్రితమే వరి పంటను కోసి ఉంచినప్పటికీ తుఫాను హెచ్చరికలతో కల్లానికి చేర్చే ప్రయత్నం చేసేలోపే తుఫాను ముంచుకొచ్చింది. సోమవారం ఉదయం నుంచే వర్షాలు ప్రారంభం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఎన్నో ఒడిదడుగులని ఎదుర్కొని పంటను పండిస్తున్నప్పటికీ విపత్కర పరిస్థితులు రైతులను ముంచుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితులను రైతులు ఎదుర్కోలేక అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వమే తన ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అమ్మపేట గ్రామంలో సుమారు 5 ఎకరాలు పంట కోసి పనులపై నీట మునుగుతుంది. అధికారులు తమ నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని రైతు గొల్లు సత్యనారాయణ కోరుతున్నారు. అలాగే మండలంలో సోమవారం 18.2%, మంగళవారం 69. 4% వర్షపాతం నమోదయిందని తహశీల్దార్ జి.ఆనంద్ రావు తెలిపారు. కురిసిన వర్షాలకు సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు తెలియజేశారు.

## ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన ఆర్ట్ సరోగసి బృందంతో కలిసి ఆడమ్స్ ఐవిఎఫ్ కేంద్రం ఆర్ట్ బ్యాంక్, పద్మశ్రీ ఐబిఎఫ్ ఆర్ట్ లెవెల్-2, అనిల్ నీరుకొండ హాస్పిటల్ ఆర్ట్ లెవెల్-1, గీతం హాస్పిటల్ ఆర్ట్ లెవెల్-1లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.పి.జగదీశ్వర రావు వారు సదరు కేంద్రాల వారికి పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్ తనిఖీ చేశారు. ఈ పై ఆసుపత్రులు ఆర్ట్ కేంద్రాల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ విద్యార్హతలు, ల్యాబ్ పరికరాలు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రములలో పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో డా.గీతా వందన, ఎల్.వి.రమణి, గాయత్రి వెల్ఫేర్, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు. తదుపరి తుపాను గురించి ముందు జాగ్రత్తగా పరిసర ప్రాంతంలలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్ వైద్య ఆరోగ్య సిబ్బందిని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రముల వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేశారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందర్రావుకు ఆత్మీయ సత్కారం



పాయకరావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందరావునుతూర్పు గోదావరి జిల్లా కాకినాడ నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని అన్నదాన సమాజంలో మంగళవారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో విశిష్ట అతిధులకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందరావును నాయీ బ్రాహ్మణ సేవాసంఘం ఉచిత రీతిన జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సహా ప్రజా ప్రతినిధులకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సంఘం ప్రతినిధులు కింతాడ సత్యనారాయణ, పి. అప్పారావు, ఎస్.రామారావు, భీమనపల్లి వీరబాబు, ఎస్.శ్రీనివాసరావు, గంద్రరెడ్డి గోపి, పట్నాల బాబురావు, పట్నాల చంద్రావు, కొండేటి అప్పారావు,పేరూరి వీరబాబు, తగరంపూడి వాసు, పి.శ్రీనివాసరావు, ఉప్పాడి గోపీకృష్ణ, పట్నాల వెంకటరమణ, కొవ్వూరి అచ్యుత శ్రీనివాసరావు, తాడి ప్రకాష్, కొరువాడు నాని, పసుపులేటి వీరబాబు సహా ఆ సంఘం ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## సీతంలో బూట్ క్యాంపు, హ్యాకథాన్



మాధవధార, డిసెంబర్ 5, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సి' లాంగ్వేజ్ మీద ఈనెల 4వ తేది నుంచి 9 తేది వరకు బూట్ క్యాంపు, హ్యాకథాన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులు అందరిలో కోడింగ్ నైపుణ్యాలు పెంపొందించడం. ఈ కార్యక్రమం కాయిన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని సి లాంగ్వేజ్ మీద పట్టు సాధించడమని తెలిపారు. ఈ కార్యక్రమానికి జె.ఎన్.టి.యు, జివి విజయనగరం, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, డిపార్టుమెంటు అఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా.ఆర్.రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కల్పన, పరికల్పన, రూపకల్పన, కార్యనిర్వహణ, కార్యసాధన ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ బూట్ క్యాంపు మరియు హ్యాకథాన్ వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, "సి" లాంగ్వేజ్ అన్నిటికి మూలం అని ఆయన విద్యార్థులకు సూచించారు. కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాలకు సాఫ్ట్‌వేర్‌లో సమాన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడంలో విద్యార్థులంతా సఫలీకృతం కావడానికి ఇటువంటి ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయని అందువల్ల విద్యార్థులంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ బూట్ క్యాంపు, హ్యాకథాన్ వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్రిపాలెం వుడా లేఅవుట్‌లో అగ్నిప్రమాదం



మాధవధార, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మద్రిపాలెం వుడా లేఅవుట్‌లోని జ్యోతి ప్లాజా నాల్గవ అంతస్థులో మంగళవారం అగ్నిప్రమాదం సంబవించింది. అయితే ఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఫాట్ యజమాని వాసు దేవరావు ఇటివలే అస్రేలియా వెళ్లారు. ఈక్రమంలో ప్లాట్‌లో ఏసి, ఫ్రిజ్ దగ్ధమై మూడు లక్షల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది అంచన వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎటువంటి ప్రాణహాని లేకపోవటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## నాగులపల్లి టీచర్స్ కాలనీలో జలజీవన్ మిషన్ పనులు తక్షణమే చేయాలి

### మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు



మునగపాక,డిసెంబర్ 5, ప్రభాతవార్త

నాగులపల్లి టీచర్స్ కాలనీలో జలజీవన్ మిషన్ పనులు తక్షణమే పూర్తి చేయాలని మండల కు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలో నాగులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ క్యాంప్ ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీచర్స్ కాలనీలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయి పైపులైన్లు వేయడం ద్వారా, నిర్లక్ష్యంగా వ్యవహరించి సిసి రోడ్లను ఇస్తాను సారంగా తవ్వివేసి పైప్ లైన్ వేసి సగం సగం గోతులు కప్పి వేసి మిగతా మట్టిని రోడ్ల పైన వదిలేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ స్పందించి కాంట్రాక్టర్ చెప్పాలి. గతంలో సిసి రోడ్లు తవ్వి వేసిన కొన్నిచోట్ల పైప్ లైన్ వేసి తూతూ మంత్రంగా కాంక్రీట్ వేసి చేతులు దులుపుకున్నారు. వీటన్నింటికీ కారణం వైసీపీ ప్రభుత్వ పెద్దలు అండదండలు కాంట్రాక్టర్‌కు ఉండడం వలన పనులు నిర్లక్ష్యంగా చేస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని త్వరగా గోతులు పుడ్చకపోతే జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజు, వార్డు మెంబర్లు దొడ్డి ప్రకాష్,రాపేటి లక్ష్మీ శ్రీనివాస్, నాగులపల్లి గ్రామ శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు పొలమరశెట్టి నాగు,మళ్ల అప్పలనాయుడు, యూనిట్ ఇన్‌చార్జి రాజ నాయుడు, మాజీ నీటి సంఘం డైరెక్టర్ దొడ్డి వీర వెంకట్రావు, నేలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేక లైన్లో విరిగిపడిన కొండచరియలు

### శివలింగపురం సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



అనంతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కొత్తవలస-కిరండూల్ కేకే రైల్వేలైన్‌లో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడిన ఘటనలో రైలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మంగళవారం సాయింత్రం బొర్రా చీమిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోగల 67 కిలోమీటర్ వద్ద కొండ చరియలు జారీ పడ్డాయి. అలాగే రైల్వే స్టేషన్ సమీపంలో 46కిలోమీటర్ వద్ద కొండ చరియలు జారిపడగా అదే సమయంలో వెళ్తున్న గూడ్స్ వ్యాగన్లు పట్టాలు తప్పాయి. విశాఖపట్నం వెళ్లాల్సిన ప్యాసింజర్ అరకులో నిలిపివేశారు. వర్షం కారణంగా పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగింది.

## చిమిడిపల్లిలో క్రిస్టమస్ వేడుకలు.....



అనంతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలో చిమిడిపల్లి చర్చిలో క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ మొస్య సుజాత సాల్మన్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ దయకరుణ నేడు ప్రతి ఒక్కరూ ఆచరించాలని నిన్ను వలెనీ పొరుగువాని ప్రేమించాలని బోధ చేశారు దాని స్ఫూర్తిగా తీసుకుని మేము మా వంతుంగా తోటి గిరిజనులకు స్వచంద సంస్థ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నామని వచ్చే ఎన్నికలలో ఆమాద్మీ పార్టీ నుండి అరకు అసెంబ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని తనను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె పాస్టర్స్‌కి బట్టలు పంపిణీ చేశారు. చిన్న పిల్లలకి ఆట వస్తువులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అబ్రహం రూబెన్ మోజేష్ ఇసాకు క్రైస్తవులు పాల్గొన్నారు.

## జలమయమైన తిమ్మరాజుపేట



మునగపాక డిసెంబర్ 5 ప్రభాతవార్త

నక్కపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండ లం తిమ్మరాజుపేట గ్రామంలో మిచాంగ్ తుఫాను కారణంగా రెండు రోజుల నుంచి ఏడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న కారణంగా గ్రామంలో నడిబొడ్డు అంతా వర్షపు నీరుతో జలపాతం అయింది. వర్షపు నీరు వెళ్ళుటకు కాలవలో అడ్డుగా ఉన్న తుప్పలు, చెత్తను గ్రామ ఉప సర్పంచ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్ స్వయంగా కాలవలో దిగి వర్షపు నీరు పోవుటకు కాలువను శుభ్రం చేశారు. ఉప సర్పంచ్ జగన్‌కి సచివాలయం కన్వీనర్ శరగడం రామభద్రరావు సహాయం చేసి కాలువను శుభ్రం చేశారు.

## దవడ శస్త్ర చికిత్స పై గీతం దంతకళాశాల వర్క్‌షాప్



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

దవడలో ఏర్పడే లోపాలను సవరించడానికి దంత వైద్యంలో ఓరల్ , మాక్సిల్లో ఫేషియల్ శస్త్ర చికిత్సా నిపుణులు అరుదుగా నిర్వహించే ఆర్థోగ్నాథిక్ (దవడ శస్త్ర చికిత్స)పై గీతం దంత కళాశాల వైద్య కళాశాల ఆసుపత్రిలో మంగళవారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రముఖ ఓరల్ మరియు మాక్సిల్లో ఫేషియల్ శస్త్ర చికిత్సా నిపుణుడు డాక్టర్ ఎమ్ వీరబాహు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా రోగికి శస్త్ర చికిత్సను నిర్వహిస్తూ దంత వైద్యులకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీతం ఓరల్ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ ఎస్ వి వి సత్యభూషణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. గీతంతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ దంత కళాశాల ఆసుపత్రుల నుంచి వైద్యులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## బిహెచ్‌పివి ఒబిసి నేషనల్ సెమినార్‌కి అల్లి అప్పలనారాయణ



జగదాంబ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

బిహెచ్ఇఎల్ (హెచ్‌పివిపి) ఒబిసి యూనిట్లు నిర్వహించే న్యషనల్‌సెమినార్ (జాతీయసదస్సు)లో పాల్గొనేందుకు విశాఖపట్నం బిహెచ్ఇఎల్ హెచ్‌పివిపి ఒబిసి యూనిట్‌కి చెందిన క్రమశిక్షణ అవార్డుగ్రహీత అల్లి అప్పలనారాయణ పాల్గొననున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం జిల్లా నుండి బిహెచ్ఇఎల్ యూనిట్ల తరుపున తనను ఎంపిక చేసినందుకుగాను బిహెచ్ఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జితేంద్రరెడ్డికి, హెచ్‌ఆర్ రాజు, ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ముఖ్యులు జిటి ప్రకాశ్‌కు అల్లి అప్పలనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## పార్లమెంట్‌లో బిజెపి పిచ్చిప్రశ్నలు వేయడం మానుకోవాలి



విశాఖసిటీ డిసెంబర్ 5, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్‌పై సోమవారం రాజ్యసభలో బిజెపి జివిఎల్ నర్సింహారావు విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలపై ప్రశ్నించారని దానికి కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగన్‌సింగ్ కులస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ భారీగా నష్టాలు వస్తున్నాయని వివరించారని ప్లాంట్‌కు సొంతగనులు ఎందుకివ్వరని జివిఎల్ నర్సింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని ఎందుకు నష్టాలొచ్చు కొస్తున్నాయని కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేదని దక్షిణకొరియా పోస్కో , జిందాల్ కంపెనీలకు అమ్మేయాలనే వారి విధానాన్ని ప్రచారం చేసుకోవడానికే పార్లమెంట్‌ను బిజెపి వేదికగా వాడుకుంటున్నదని సిఐటియు ఏపి స్టీల్ కమిటీ కోరుతున్నాట్లు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్య వినియోగం 2022-23 లో 68 శాతానికి పరిమితమైనట్లు జివిఎల్ వేసిన మరో ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. విశాఖస్టీల్ ప్లాంట్‌లో అత్యంత నాణ్యత కలిగిన స్టీల్ ను నూరు నుండి నూటా ఇరవై శాతం వరకు అన్ని విభాగాల్లోనూ ఉత్పత్తి చేయగలిగిన సామర్థ్యం ఉన్నదని తెలిపారు. ఉత్పత్తి జరుగుతున్న అన్ని విభాగాల్లో నూరు శాతంకు పైగా ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధిస్తున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సామర్థ్య వినియోగం 68శాతానికి పడిపోవడానికి ప్రధాన కారణం స్టీల్‌ప్లాంట్ లోని కొన్ని ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా నిలువుదల చేసిందని తెలిపారు.

## సిఎం జగన్‌పై సిబిఐకి తెలుగుశక్తి ఫిర్యాదు

**రాష్ట్రంలో 20 లక్షల మంది ఓట్లను అక్రమంగా తొలగించారు - ఓట్ల తొలగింపులో వాలంటీర్ వ్యవస్థ కీలకంగా పనిచేసింది**

**తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



విశాఖసిటీ డిసెంబర్ 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సిబిఐకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అక్రమ మార్గంలో మరోసారి అందలం ఎక్కేందుకు ప్రయత్నం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై విచారణ జరిపించాలంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం రామ్ విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి పాల్పడని అనైతిక చర్యలకు వైఎస్ జగన్ పాల్పడ్డారన్నారు. అతని ఆదేశాల ప్రకారం 26 జిల్లాల ఎన్నికల అధికారులు ఎటువంటి సమాచారం వేయకుండా రాష్ట్ర మొత్తం మీద 175 నియోజక వర్గాలలోకూడా 20 లక్షల మంది ప్రజల ఓటు హక్కును అక్రమంగా తొలగించారని ఆరోపించారు. ఈ అక్రమంలో వాలంటీర్ వ్యవస్థ అత్యంత కీలకంగా పనిచేసిందన్నారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్ నియామ వాక8 ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారనే విషయం తెలుసు కొని మరీ ఓటును తొలగించడంలో సహాయకారిగా పనిచేశారన్నారు. కేవలం గరుడ యాప్ ద్వారా తొలగింపు అక్రమాలు కొనసాగాయన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులో ఒకటైన ఓటు హక్కును తొలగించడం నేరానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై ఐపీసీ సెక్షన్ 124ఏ, 409,420 ప్రకారం కేసులు నమోదు చేయాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యం లోనే తాను ఢిల్లీకి వెళ్లి జగన్ అక్రమాలను జాతీయస్థాయిలో బయట పెట్టి అతని జైలుకు పంపిస్తానన్నారు. జగన్ అక్రమాల పై తాను చేసిన ఫిర్యాదును విశాఖలోని సిబిఐ ఎస్పీ మురళీ రంబా సానుకూలంగా స్పందించారన్నారు. తక్షణమే ఫిర్యాదును తమ పై అధికారులకు పంపిస్తామని తద్వారా విచారణ ప్రక్రియ ప్రారంభమౌతుందని సిబిఐ ఎస్పీ తెలియజేసినట్లు రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శిబోడేపూడి దొరబాబు, డాక్టర్ షఫూర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మనం చేసిన మంచి పనులే మన వెంట వస్తాయి



జగదాంబ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మనం చేసే పనులే మన వెంట వస్తాయని ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం డౌన్‌లో మంగళవారం విశాఖపట్నం క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లో బిషప్ బందెల రాజు భార్య బందెల మేరీ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మట్టిలో పుట్టిన మనం మట్టిలోనే కలిసిపోతామని, కాని మనం చేసే మంచిపనులే మన వెంట వస్తాయన్నారు.అందువల్ల జన్మించిన ప్రతి మనిషి సమాజానికి మంచి చేసేదే చనిపోయిన తర్వాత సమాజంలో మనలను నలుగురు గుర్తుంచుకుంటారన్నారు. మనం ఎప్పుడూ స్వార్థపూరిత పనులుచేస్తుంటామని సంతోషకరమైన జీవితంకోసం ఆరాటపడతామన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యవహరించిన బైబిల్‌మిషన్‌సెక్రటరీ బిషప్ సుధాకర్ మాట్లాడుతూ సిస్టర్ మేరీ తేనె సేవలను కొనియాడుతూ చిన్నవయసులోనే ఆమె పరలోకరాజ్యం చేరుకోవడం బాధాకరమైన విషయం అన్నారు.ప్రతి మనిషి వెనుక స్త్రీ హస్తం ఉంటుందని పెద్దలు చెప్పినట్లుగా బిషప్ బందెలరాజు క్రైస్తవ సమాజం కోసం చేస్తున్న సేవల వెనుక మేరీ హస్తం ఉండేదని కొనియాడారు.

## మనోవికాస ప్రదాయని శ్రీమద్భగవద్గీత

జగదాంబ, డిసెంబర్ 5,ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీగీతా ప్రచారసమితి కార్యాలయంలో గీతాజయంతి సందర్భంగా విద్యార్థులకు గీతా మౌఖిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను శ్రీగీతాప్రచా రసమితి గౌరవ అధ్యక్షులు జ్యోతిని వెలిగిం చిప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సిహెచ్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలను పఠించడం వల్ల మానసిక వికాసం కలుగుతుం దన్నారు.ఈ పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ళకు చెందిన 250 మంది విద్యార్థులు మూడు విభాగాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు పి.జగన్మోహనరావు, కార్యదర్శి ఎం.వనజాదేవి,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, కోశాధికారి జివిఆర్‌ప్రసాద్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నష్టపోయిన బాదితులకు సహాయం అందించండి



రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పను ల్లో ఇళ్ళు, షాపులు నష్టపోయిన బాదితులకు నష్టపరిహారం వెంటనే ఇచ్చేలా చర్యలు చేపట్టాలని మం డల టిడిపి నాయకులు గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్‌లు రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్‌ను కలిసి 4 తేదీన వినతిపత్రం ఇచ్చినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు రోజులు క్రితమే పేమేంట్లు ఇచ్చేందుకు అనుమతులు వచ్చాయని, వారంరోజుల్లో పరిహారం ఇవ్వను న్నట్లు సబ్‌కలెక్టర్ తెలిపారన్నారు. కార్యక్రమంలో గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, గురుజు ప్రతాప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను ఉద్యోగులు, వలంటీర్లు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి

**యంపిపి గోము వెంకటలక్ష్మి**



రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్, విద్యాశాఖ కార్యాలయ మీటింగు హాలులో సోమవారం ఎనిమిది సచివాలయాలకు చెందిన ఉద్యోగులు, వలంటీర్లుకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లక్ష్యాలను ఉద్యో గులు, వలంటీర్లు బృందంగా మరింతగా తీసుకుని వెళ్ళడానికి మూడు రోజులు శిక్షణ దోహదప డుతుం దని యంపిపి వెంకటలక్ష్మి అన్నారు. శిక్షణా లక్ష్యాలను యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు వివరిం చారు. ప్రత్యేక శిక్షకులు ఎనిమిది మంది ఉద్యోగులు, వలంటీర్ల విధులు, నిబందనలు ప్రకారం సెలవులు వినియోగం ఎలా చేయాలనే అంశాలను శిక్షణ ఇచ్చారు. టీమ్‌గా కలిసి ప్రజల్లోకి వెళ్ళి పథకా లను విశ్లేషణపై వివరించారు. యాప్‌లు, టెక్నికల్ సమస్యలను అడిగి పరిష్కారాన్ని చెక్కా రమేష్ సూచించారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు మానసిక ఒత్తిడిని దూరం చేసుకుని విధులను హాజ రుకావడానికి అవసరమైన యోగాపై శిక్షకులు సీతాలక్ష్మి, అశోక్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో యం పిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, కనిగిరి వీరబాబు, ప్రత్యేక శిక్షకులు డి.కృష్ణాజీ, డి.కోటయ్య, ఎం.హెచ్.రహామాన్, యోగా శిక్షకులు సీతాలక్ష్మి, డి.అశోక్‌రెడ్డి, చెక్కా రమేష్, శరభవరం, తంటికొండ, బడదనాంపల్లి, కింద్ర, లబ్బర్తి, రాజ వొమ్మం గి.1, గడుఒకుర్తి, అమీనా బాద్, సచివాల యాలకు చెందిన 211 మంది శిక్ష ణలో పా ల్గొన్నారు.

**తుపాన్ వల్ల రెండు రోజులు శిక్షణ వాయిదా : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయ, యంఇఒ కార్యాలయాల్లో మరో రెండు రోజులు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల శిక్షణ తుపాన్ వలన వాయిదా వేయడం జరిగిందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. 7, 8, 9 తేదీల్లో జరగాల్సిన వాతంగి, చికిలింత, వంచంగి, లోదొడ్డి, రాజవొమ్మంగి.2, చెరుకుంపాలెం, జెడ్డంగి, దూసరపాము సచివాలయాలకు చెందిన ఉద్యోగులు, వలంటీర్లు 115 మంది తప్పనిసరిగా హాజరు కావాలని యంపిడిఓ తెలిపారు.

## బీచ్ ఒడ్డుకు చేరిన చేపలు

విశాఖసిటీడిసెంబర్ 5, ప్రభాతవార్త

వాతావరణంలో మార్పులు తో వాతావ రణం చల్లగా మారడంతో సముద్రంలో చిన్నచేపలు ఒడ్డుకు కొట్టు కొని వచ్చాయి. గత రెండు రోజులుగా వర్షాలు పడటంతో చేపలు సముద్రం ఒడ్డుకు చేరుకున్నాయి అయితే అలలు ఎగసిపడటంతో ఆ చేపలు కాస్తా ఒడ్డుపైకి ఎగసిపడుతు న్నాయి. దీంతో అక్కడ ఉన్న వారు ఆ చేపలను ఏరుకున్నారు. ఎప్పుడో చిన్నప్పుడు పల్లెలలో వర్షాలు వచ్చినప్పుడు చెరువులు నిండి నీరు పొలా లోకి వస్తే ఆనీటిలో వచ్చిన చేపలను సరదాకి ఎరుకొని ఇంటికి తీసుకోని వెళ్ళేవాళ్ళమని ఇప్పుడు నగరంలో ఇలా దొరకడం అరుదుగా ఉంటుందని వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఏరిన చేపలను ఇంటికి పట్టుకొని వెళ్ళారు.

## వరికోతదశలో ఉన్న 750 ఎకరాలు

**అధికారులు క్షేత్రపర్యటన**



నక్కపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

నక్కపల్లిలో సుమారు 750 ఎకరాలలో వరికోత దశలో ఉందని మిచాంగ్ తుపాన్ కారణంగా గత 3రోజులుగా కురిసిన వర్షాలకు 11మిల్లీవర్షపాతం పడిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. వ్యవసాయసిబ్బంది అంతా వాళ్ళయొక్క ఆర్‌బికె పరిధిలో అందు బాటులో ఉంటూ క్షేత్రపర్యటన చేయడం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటివరకూ 105 ఎకరాల్లో కోతలుకోసిన పంటల్లో సుమారు 25ఎకరాల్లో పనలమీద తడిసిపోయాయి. వాటిని ఎత్తైన ప్రదేశం లోనూ మిగతావి కుప్పలు వేసుకున్నారు. కోతకోయని పంటలు సుమారు 250 ఎకరాల్లో వర్షం నీరు ఉంది. అవకాశం ఉన్నంత వరకూ నీరు బైటకు పోయేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఒక 92ఎకరాల్లో వరిగింజ గట్టిపడే దశనుండి కోత దశలో ఉండటం వల్ల వెన్ను యొక్క బరువువల్ల మొక్కలు వర్షాలకు కనువులు వద్ద విరిగి నేలకు వరిగాయి. కోతకోసి తడిసిపోయిన పనలను కుప్పవేసుకున్నట్లు మొలకెత్త కుండా ఎకరానికి 25కేజీలు ఉప్పుజల్లుకున్నాయి. పొలంలో పనలమీద మొలకెత్తకుండా 5శాతం ఉప్పుద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి. అవకాశం ఉన్నంత వరకూ రైతులు పైన తెలిపిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీనికి సంభదించి ఆర్‌బికె సిబ్బంది ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సలహాలు ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇంకా వర్షంపడుతుంది. అలాగే ఎక్కువగా గాలి వీచినట్లు అయితే వరిపంట మొత్తం నేలకు ఒరిగిపోతాయి.

## ఎడతెరిపిలేని వర్షం..ఇళ్లల్లోనే జనం!

**రహదారులు,పొలాలు జలమయం..స్థంభించిన జనజీవనం**



కొయ్యూరు, డిసెంబర్5, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం మండలంలో ఎడతెరిపిలేని వర్షాలు కురిసాయి. ఈ కుండపోత వర్షాలకు రోడ్లు, పొలాలు జలమయమయ్యాయి. అంతాడ పంచాయితీ కొత్తపల్లి తదితర గ్రామాల్లో వరి పనలు నీటము నిగాయి. కొన్నిగ్రామాల్లో కొండవాగులు పొంగిప్రవహిం చడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తెల్లారుజాము నుండి కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇళ్లకే పరిమితమవడంతో బహిరంగప్రదేశాలన్నీ నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా ఈ వర్షంవలన వరిరైతులు బాగా నష్టసపోయినట్టు తెలుస్తోంది. ఈ నష్టాన్ని మండలవ్యవసాయాశాఖ అధికారులు అంచనా వేయాల్సి ఉంది. కాగా తుఫాన్ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసు అధికారులు, మండలస్థాయి అధికారులు ముందుగానే హెచ్చరించడం జరిగింది. దీనివలన నష్టంశాతం బాగా తగ్గినట్టయింది. కాగా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రైవేటు, ప్రభుత్వపాఠశాలలు మూతపడ్డాయి. వ్యాపార లావాదేవీలు అంతంతమాత్రంగా సాగడంతో దుకాణాలు బోసిపోయాయి. కాగా మండలస్థాయి అధికా రుల ఆదేశాలతో గ్రామసచివాలయ సిబ్బంది స్థానికంగా ఉండి, తుఫాన్‌వర్షాల కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రజలను అప్రమత్తంచేస్తూ, స్థానిక పరిస్థితులను పై అధికా రులకు ఎప్పటికప్పుడు సమాచారమిచ్చారు. కాగా ఈ తుఫాన్‌నష్టాన్ని అధికారులు పూర్తిగా అంచనా వేయాల్సి ఉంది.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుతవం ఆదుకోవాలి

**-బుద్ధ నాగజగదీష్ డిమాండ్**



అగనంపూడి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో మిచౌంగ్ తుఫాను వల్ల గాలులు, వర్షాలు పడి పంటలు తడిసి నష్టపోతున్న రైతులకు ఎకరానికి 30వల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్‌రావు మంగళ వారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపున కరువు, మరొకవైపున అకాల తుఫాను వల్ల రైతులు అనేక ఇక్కట్లు పడుతున్నారని తుఫాను సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని గత వారం రోజుల నుంచి వాతా వరణ శాఖ మిజౌంగ్ తుఫాను తీవ్రత గురించి హెచ్చరికలు చేస్తున్నాప్పటికి ప్రభుత్వం చేస్తున్నప్పటికీ ప్రభు త్వం ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అలాగే వ్యవసాయ శాఖ అధికా రులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని నాగజగదీష్ అన్నారు. పదిరోజుల్లో కోయాల్సిన వరి పంట గాలులకు నేమట్టవం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న అనకాపల్లి బుచ్చియ్యపేట మునగపాక సహా అనేక మండలాల్లో వరి చేను నేలకొరిగిందని భారీ వర్షం పడితే ఈ పంట నీటి మునిగి పాడవతుందని రైతులు కోశారని కుప్పలు వేసి నూర్పు చేసిన 1255మెట్రిక్ టన్నుల ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రైతులు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ తుఫాను ప్రభావం వల్ల 100 కిలోమీటరల వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫాను కు పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ చెప్పిన్నప్పటికి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రనతి ఒక్కరూ అలర్ట్‌డగా ఉండవలసిన ఈ విసత్తు పట్ల అధికారులు ప్రభుత్వం మొద్దునిద్ర పోతూ రైతు కష్టాన్ని వరద పాలు చేస్తుందని నష్ట నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని గతంలో మాండూస్ నివర్ వంటి తుఫాన్లుతో రైతులు తీవ్రంగా నిష్టపోయారి ఆ అనుభవాలను పరిగణలోనికి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఘాటు విమర్శలు చేశారు. తుఫాను పై వారం ముందే సమాచారం ఉన్న రైతులను ఎందుకు అప్రమత్తం చేయలేదని రాష్ట్రంలో సముద్రం అల్లకల్లాలంగా మారడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ టున్నారని పూడుమడక, రాంబిల్లి, తీర ప్రాంతం రేపు పోలవరం రాయజయ్యపేట తీర ప్రాంతం మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నాగజగదీష్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమా వేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి అధికార ప్ర తినిధి గొంతిన శ్రీనివాసరావు, కార్యదర్శి గోకివాడ లోవ కృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి రమణ బాబు మాడుగలు తెలుగు రైతు అధ్యక్షులు పేరపు కొండబాబు రైతు అధ్యక్షులు పేరపు కొండబాబు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉపేంద్ర గాడి అడ్డా సక్సెస్ మీట్



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఎస్ఎస్ఎల్ ఎస్ క్రియేషన్స్ పతా కంపై నిర్మాత కంచర్ల అచ్యు తావు నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా సినిమా సక్సెస్ మీట్ కార్యక్రమం హైదరాబాబు ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది ఈసినిమా ఈనెల కొటో తేదీన విడుదల అయిన సంగతి తెలిసిందే సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు నేరాలు పట్ల యువత అప్రమత్తంగా వుండాలి అన్న సందేశంతో చిత్రం రూపుదిద్దుకుంది ముందుగా నిర్మత అచ్చుతరావు హీరో ఉపేంద్ర సుబ్బలక్ష్మి సునీత, హీరోయిన్ సావిత్ర కృష్ణ నటుడు మురళీధ ర్‌గౌడ్ జ్యోతి వెలగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ అందరి సహకారంతో ఒకసారి ఐదు సినిమాలలో నటిస్తున్నాను అన్నారు. నిర్మాత అచు ్యతరావు మాట్లాడుతూ మొదటి సినిమాతో విజయం సాధించిన హీరో ఉపేంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలో కూడా అతి త్వరలోనే విజయోత్సవాలు చేస్తాము అని తెలిపారు. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ కి ముందు ఊప కార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఇంకో చిత్రం అనగనగా కథలో కూడా షూటింగ్ దవలో వుందన్నారు. తమ ఇంటిపేరుతో తీస్తున్న కంచర్ల సినిమా అని తన తాతయ్య భూ దానం చేశారు. గొప్ప కంటెంట్ కథాంశం తో కంచర్ల సినిమా తీస్తున్నాము అని ఆ చిత్రం విడుదల కి సిద్ధంగా ఉందని త్వరలోనే విడుదల చేస్తామని ఇదినవరసాల సినిమా అని తెలిపారు. మురళీదర్ గౌడ్ మాట్లాడుతూ తనకు అనితి కాలంలో పేరు ప్రఖ్యాతలు రావ డం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు హీరో ఉపేంద్ర ఒకేసారి ఆరు సినిమాలు చేయడం గొప్ప విష యం అన్నారు. ఈకార్యక్రమంలో చిత్ర రచయిత, డైరెక్టర్ ఆర్యన్ సుభాన్, ఎస్ కె సంగీత దర్శకుడు రాము ఫోటోగ్రఫీ రవీంద్ర, ఫైట్ మాస్టర్ కృష్ణ తేజ సాయి రోషిని తదితరులు పాల్గొన్నారు. వీరిని నిర్మాత జ్ఞాపికలతో సత్కరించారు. కాగా మార్చి 8న ఐపిసి 365విడుదల అవుతుందని నిర్మాత ప్రకటించారు.

## వరుణుడు ప్రకోపానికి అన్నదాత విలవిల

**-11 మండలాల్లో 152 ఎకరాలు వరి పనలపై ఉన్న పరిస్థితి -12గంటల్లో 7.3 సెం.మీ వర్షపాతం నమోదు**



రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా మిచౌంగ్ తుపాన్‌తో వరుణుడు ప్రకోపానికి చేతికి వచ్చిన పంటతో అన్నదాత విలవిలాడుతున్నాడు. అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో 16,365 ఎకరాల్లో వరి సాగు జరిగిందని రంపచోడవరం ఏడి కాశీవిశ్వనాధ్‌చౌదరి తెలిపారు. 1,562 ఎకరాలు కోతకు సిద్ధంగా ఉండగా, 152 ఎకరాల్లో వరి పంట కోసి పనలపై ఉందన్నారు. 540 ఎకరాల్లో వరి పంట కుప్పలు వేసి ఉన్నట్లు వెల్లడించారు. 1,550 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు ఏడి తెలిపారు. 11 మండలాల్లో 44 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించడం జరుగుతుందని ఏడి వివరించారు. వరి పనలపై ఉన్న వర్షపు నీటి వలన పంట దెబ్బతినకుండా కాలువలను చేయాలన్నారు. కుప్పలుపై టార్పాలిన్‌లు వేసుకోవాలన్నారు. మొలకవచ్చే అవకాశం ఉంటే 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి మండలంలో ఏఓ రమేష్‌నాయుడు, ప్రదీప్‌కుమార్ మంగళవారం పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. రాజవొమ్మంగి మండలంలో ఉదయం 8.30గం. నుంచి రాత్రి 12 గం.లో 7.3 వర్షపాతం నమోదు అయ్యింది. ఇంకా వర్షం కురుస్తూనే ఉంది. రాజవొమ్మంగి మండలంలో ఇళ్ళు, ఇతర నష్టం జరిగితే వెంటనే మండల తహాశీల్ధారు కార్యాలయానికి పోన్ నెంబరు 9441520625కు తెలుపువచ్చునని డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ తెలిపారు.

## ఆనందంగా సాగిన ఆత్మీయ సమ్మేళనం



ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

వారంతా 2004-05వ సంవత్సరంలో తోటగరువు జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే.. మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. వీరంతా 20ఏండ్ల తరువాత సోమవారం అడివివరం ఓ రిసార్ట్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చానాళ్ల తర్వాత కలుసుకోవడంతో వీరందరిలోనూ సంతోషం వెల్లివిరిసింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఆటపాటలతో సంబరంగా గడిపారు. సాయంత్రం వరకు ఆనందోత్సవాలతో జోకులు పేల్చుకున్నారు. త్వరలో మరోసారి అందరూ కలుద్దామని సిద్ధమయ్యారు.

## కుండపోత వాన

**జలమయమైన బీఆర్‌టీఎస్ రోడ్లు**



ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచాంగ్ తుపాను ప్రభావం ఆరిలోవ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపించింది. మంగళవారం ఉదయం నుండి ఏకధాటిగా మిచాంగ్ తుపాను కురవడంతో బీఆర్‌టీఎస్ రోడ్లు జలమయమయ్యాయి. హనుమంతవాక, పెదగదిలి, చినగదిలి, తదితర ముఖ్యమైన జంక్షన్లులో వర్షపునీ రుతో రోడ్లన్నీ నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంత రాయం కలిగింది.


# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996


## అన్నవరంలో పెనుగాలులు...

**-కొండపై ఎగిరి పడిన రేకులు**

**- ఇద్దరు మహిళా భక్తులు గాయాలు**





అన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా అన్నవరంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తో అన్నవరం పంపానదిలో పెనుసుడిగాలులు కొండపై గాలి బీభత్సవం ఎగిరి పడిన రేకులు ఇద్దరి మహిళా భక్తులకు గాయాలు సుడిగాలి బీభత్సవంతో అన్నవరం దేవస్థానం ఘాట్ రోడ్డు వెంబడి కూలిన చెట్లు కొండపై సుడాగాలికి రామాలయం వద్ద ఎగిరిపడ్డ షెడ్ రేకులు ఎగిరిన రేకులు పడటంతో ఇద్దరు మహిళా భక్తులకు గాయాలు చికిత్స కోసం తుని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించిన దేవస్థానం సిబ్బంది అంధకారంలో అన్నవరం దేవస్థానం పై విద్యుత్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న భక్తులు విద్యుత్ పునరుద్ధరణ కోసం అత్యవసర చర్యలు చేపట్టిన దేవస్థానం ఇంజనీరింగ్ విద్యుత్ శాఖ అధికారులు తుఫాను ప్రభావంతో సాయంత్రం ఒక్కసారిగా బలమైన గాలుల విద్యుత్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం విద్యుత్ శాఖకు భారీ నష్టం ఒక 16కెవి ట్రాన్స్ఫార్మర్‌తో పాటు శారద స్కూల్ సమీపంలో 5స్తంభాలు పోలీస్ స్టేషన్ల వెనుఎక 11కేవీ స్తంభం రైల్వే స్టేషన్ రోడ్డు పరిసర ప్రాంతాలలో 10స్తంభాలు అలాగే పాత సినిమా హాల్ వెనుక బెన్న బాబు ఆసుపత్రి దగ్గరలో ఐదు స్తంభాలు ధ్వంసం అయ్యాయి. కరెంటు వైర్లుతో పాటు సర్వీసు వైర్లు గుట్టలుగా పడి వున్నాయి. యుద్ధ ప్రాతిపదికన అన్నవరం ట్రాన్స్కో ఎ ఈ ప్రసాదరావు లైన్ ఇని స్పెక్టర్ ఎన్ ఎస్ నాయుడు నేతృత్వంలో సుమారు 20మంది సిబ్బంది చురుగ్గా పనిచేస్తున్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి?



కొయ్యూరు, డిసెంబర్5, ప్రభాతవార్త

మండలంలోని కినపర్తి పంచాయితీ, కినపర్తి గ్రామానికి చెందిన పొట్టిక వెంకటేశ్వర్లు(23) మంగళవారం విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్టు ప్రాథమిక సమాచారం ప్రకారం తెలిసింది. గ్రామంలోని ఇంట్లోనే అనూహ్య రీతిలో విద్యుత్‌షాక్‌కు గురైన వెంకటేశ్వర్లును బంధువులు, గ్రామస్థులు గుర్తించి హుటా హుటిన కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా, వెంకటేశ్వర్లు మార్గమద్యలోనే మృతి చెందినట్టు తెలిసింది. అయితే ఈ సంఘ టనపై పోలీసులకు ఎటువంటి సమాచారంలేనట్టు, ఎటువంటి ఫిర్యాదు కూడా అందనట్టు తెలుస్తోంది.

## శ్రీ టౌన్, ఫోర్త్ టౌన్, ద్వారకా పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



ఫిర్యాదుదారుల సమస్యలను పారదర్శకంగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, ద్వారక (ఎల్ అండ్ ఓ, క్రైమ్, ట్రాఫిక్) పోలీస్‌స్టేషన్‌లను మంగళవారం సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు, ఫిర్యాదులను పరిష్కరిస్తున్న విధానం క్షుణ్ణముగా తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లను మొత్తం నిశితంగా పరిశీలించారు. స్టేషన్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో గల సీజ్ చేయబడిన, వినియోగంలో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బందితో వారి విధులు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు.

### ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి పెట్టండి..

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ సిబ్బంది స్విప్ట్, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు సమీక్షనతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనీ, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి తగు చర్యలను ప్రారంభించుటకు నిర్ణయం తీసుకున్నారు.

### పర్యాటకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి..

త్రీ టౌన్‌లో గల బీచ్ పర్యాటక ప్రాంతాలను చూడటానికి వచ్చే పర్యాటకులు రక్షణ కోసం త్రీ టౌన్ టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లో సిబ్బంది పర్యాటకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన సహాయసహకారాలు అందించాలని తెలిపారు. అదేవిధంగా త్వరలో ప్రారంభం కానున్న విహార యాత్రలకు ప్రజలు ఎక్కువగా రావడానికి ఆస్కారం ఉండే ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి పెట్టి, ఆయా ప్రాంతాలలో పోలీసింగ్ కనబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ శాండ్ పెట్రోలింగ్ ద్వారా తీర ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసిక్యూషన్‌కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఈ సందర్భనలో డీసీపీ-1 శ్రీనివాసరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలకు ప్రజల తరలింపు

ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



మిచాంగ్ తుఫాను కారణంగా అతి భారీ వర్షాల నేపథ్యంలో పాడుబడిన ఇళ్ళు, పూరిపాకలలో నివాసముంటున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు అధికార యంత్రాంగం తెలిపారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు దళిత కాలనీలో శిధిలావస్థకు చేరిన పెంకుటిళ్ళలో నావాసముంటున్న మూడు కుటుంబాలను స్థానిక అంగన్వాడీ సెంటర్ పునరావాస కేంద్రానికి తీసుకువచ్చినట్లు వీఆర్వో వీసం శ్రీధర్ తెలిపారు. వారికి అవసరమైన భోజన వసతులను కార్యదర్శి రామలక్ష్మితో కలసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తీరప్రాంత గ్రామమైన రేవుపోలవరం కొత్తరేవు పోలవరం గ్రామాలలోని పూరిగుడిసెలలో నివాసముంటున్న వారిని తుఫాను రక్షిత భవనానికి తరలింపు చేసినట్లు వీఆర్వో శ్రీను, ఆపద మిత్ర చేపల రాజులు తెలిపారు.

## తీరప్రాంత వాసులకు అండగా ఉందాం..

ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాను కారణంగా తీరప్రాంత గ్రామాల వాసులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అండగా ఉందామని తుఫాను ప్రత్యేకాధికారి డిప్యూటి కలెక్టర్ మహేష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం రేవుపోలవరం తీరప్రాంతాన్ని సందర్శించిన ఆయన అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితినైన ఎదుర్కొనే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరూ సంసిద్ధులై ఉండాలన్నారు. ఈయన వెంట తహశీల్ధారు విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్ధారు శ్యామ్ కుమార్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈఓఆర్‌డి, పంచాయితీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, కొత్త రేవు పోలవరం గ్రామ సర్పంచ్ మల్లె లోవరాజు, ఆపద మిత్ర వాలంటీర్స్ చేపల రాజు, చోడిపల్లి వాసు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిన అధిష్టానానికి ధన్యవాదాలు

అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులుగా తనను నియమించిన టీడీపీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చంనాయుడుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన ఫోన్లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాపైన నమ్మకంతో అరకు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిన తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడుకి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను. అరకు పార్లమెంట్‌లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

## శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు..అర్చనలు

పాడేరు,డిసెంబర్5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొలువై ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వారికి పవిత్ర కార్తీక మాసం మూడోవ సోమవారం పురస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం ఆధ్వర్యంలో జరిగాయి. స్వామి వారికి అమ్మవారికి గాజులతో అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పార్వతి పరమేశ్వరులను దర్శించుకొని పరవశించారు. స్వామివారికి పాడేరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ, కళావతి దంపతులు పట్టు వస్త్రములు సమర్పించారు. ఆలయంలో కొలువైన ఉన్న వీరభద్ర స్వామివారికి భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. కాలభైరవస్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఆలయ ఆధ్యాత్మిక సేవబృంద సభ్యులు భక్తులకు ప్రసాద పంపిణి చేశారు. సభ్యులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఉప్పలవెంకటరత్నం, రామారావు, సిద్ధాబతి కొండలరావు, పాంగి బాలన్న, రమేష్ నాయుడు, వైస్ ఎంపీపీ గంగాపూజారి శివ, శివాజీ శ్రీను, పోతురాజు, డి బాబూరావు, దిలీప్, నాగు, సంతోష్, శివ, శంకర్, ధారాలవుట్ల, బాలు, దేముడు పాల్గొన్నారు.

## పాడేరులో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు కేంద్రంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌ను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులో అన్ని విభాగాల వారు భాగస్వామ్యం అవుతారని ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శ్రీపాద విశ్వనాథ్ (సర్కిల్ హెడ్) శ్రీకాంత్ గోపాలకృష్ణ (క్లస్టర్ హెడ్) కెజెఎస్. శాస్త్రి (బ్రాంచ్ మేనేజర్) పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొంతాల ప్రశాంత్ వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధే ప్రధాని నరేంద్ర మోడి ఏకైక లక్ష్యం

### బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ వెల్లడి

పాడేరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త



దేశ అభివృద్ధే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం కాబట్టి మోడీ పాలనకు సర్వత్రా తెలంగాణలో నేడు మూడు రాష్ట్రాల్లో ఎన్నికల్లో విజయం ఇది నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనకు ప్రజలు పట్టం కట్టారని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. ఆయన మంగళవారం పాడేరులో మోదకొండమ్మ ఆడిటోరియంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అధ్యక్షత జిల్లా మైనారిటీ మోర్చా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతం గల పార్టీ అని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నుండి కార్యకర్తలు అందరూ దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం పాటు పడతారని, అన్ని మతాలను అన్ని వర్గాలకు బీజేపీ సముచితమైన స్థానం ఇస్తుందని అందుకే క్రిస్టియన్, ముస్లిం అధికారం ఉన్న రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయదుందుభి మోగించిందని అన్నారు. మూడు రాష్ట్రాల్లో నేడు ప్రజలు బీజేపీ నరేంద్రమోదీకి మరోసారి ప్రధానిగా మరొక్కమారు ఢిల్లీ పీఠంపై కూర్చో పెట్టను న్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో మరింత పార్టీని బలోపేతం రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు పాపిడి రాజు, బీజేపీ నాయకులు హేమ నాయక్ రాష్ట్ర యువ మోర్చా నాయకులు గోపాల పాత్రుడు, మైనారిటీ మోర్చా జిల్లా సైమాన్, రమణ, కమలాకర్, అనకాపల్లి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన

### రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ

పాడేరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ లక్ష్యమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. మంగళవారం అయన పాడేరు పర్యటనకు వచ్చిన సందర్భంగా మోదకొండమ్మ ఆడిటోరియంలో స్థానిక నాయకులతో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వాళ్ళను వెల్లగొట్టిన ఈ గిరిజన ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధులు పుట్టిన గడ్డలో నేడు వైసీపీ పాలన బ్రిటీష్ వాళ్ళను తలదన్నే పాలన నేడు చూస్తున్నారు. ఇక్కడ ప్రజలని అన్నారు. నేడు ఒక మాజీ ఎస్టీ కమీషన్ చైర్మన్ మైనింగ్ మాఫియా లో ఉంటే మరో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా నేను పంచుకుంటాను. ఈ ప్రాంతాన్ని అని మద్యం గంజాయి మాఫియా లో మునిగి తేలుతున్నారని అయన ఆరోపించారు. ఒక ఎమ్మెల్సీ ఒక వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేస్తున్న విధానం మనం చూశామని ఇది బ్రిటీష్ పాలన కన్నా దారుణంగా వైసీపీ పాలన ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో క్రిస్టియన్ ఆస్తులు కూడా అన్యాక్రాంతం చెయ్యడానికి వైసీపీ సర్పంచ్‌లు సుంకర మెట్ట గ్రామంలో పురాతన దేవాలయ స్థలాన్ని కబ్జాకు రంగం సిద్ధమైందని అయన ఆరోపించారు. ఇటువంటి దాన్ని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర పార్టీ ఖండిస్తుదని ఆయన అన్నారు. దీనిపై బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు, ఇటువంటి వాటిని బీజేపీ మైనారిటీ మోర్చా వారికి పూర్తి అండగా ఉంటుందని ఆయన అన్నారు. క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఆస్తులు బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ఆయన భరోసా ఇచ్చారు. రాబోయే కాలంలో బీజేపీ మైనారిటీ మోర్చా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పోరాటం చేయటానికా రూపకల్పన చేస్తామన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు నూతన బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా కమిటీ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతాడ మోహన్ రావు, రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా షోషల్ మీడియా కన్వీనర్ రఫీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ నాయకులు హేమా నాయక్, రాష్ట్ర బీజేపీ యువ మోర్చా నాయకులు మినుములు గోపాల పాత్రుడు బీజేపీ మైనారిటీ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాపిడి రాజు, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రమణ, రెగం కమలాకర్, ప్రధాన కార్యదర్శి పాంగి సైమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశాలు జారీ

పాడేరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం తెలిపారు. తుఫాను బలహీన పడుతున్న సమయంలో అధికంగా వర్షం కురుస్తుందన్నారు. వాగులు, గెడ్డలు పొంగిపొరుతాయని ఏజెన్సీలో ఎవరూ గెడ్డలు దాటి ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా అనంతగిరి, పాడేరు, చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో ఘాట్ రోడ్ల ప్రయాణాలు నియంత్రించాలని సూచించారు. అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి పరిస్థితులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లును అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని ప్రజలు గ్రామాల్లోనే ఉండాలని అన్నారు. వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి అవసరమైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఏజెన్సీలో ఎక్కడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశు సంపదకు నష్టం వాటిల్లకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. రహదారులకు అడ్డంగా చెట్లు నేలకొరిగితే వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ట్రాన్స్కో అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్‌వైర్లు తెగిపోతే సకాలంలో విద్యుత్తుపునరుద్ధరణ పనులు చేపట్టాలని పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపినోళ్ళకు బెండు తీస్తున్నారు

### నలుగురికి జైలు శిక్ష -223 మందికి రూ.6,19,500 జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న విచారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. ఈ మేరకు తాజాగా పోలీసులు నిర్వహించిన డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో నలుగురికి జైలు శిక్ష మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసుల సమాచారం మేరకు నగర పోలీసు కమిషనర్ ఏ.రవిశంకర్ అదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు మంగళవారం కంచరపాలెం, గోపాలపట్నం, పెందుర్తి, న్యూపోర్ట్, మల్కాపురం, ఎమ్మార్ పేట, త్రీ టౌన్, అనదపురం, భీమిలీ, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలలో నిర్వహించిన డ్రంకన్- డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సంబధిత మేజిస్ట్రేట్ 223 మందికి రూ.6,19,500 జరిమానా, ఎమ్మార్ పేట, భీమిలీ, కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 121 మందికి కమ్యూనిటీ సర్వీసు విధించగా, నలుగురుకి 8 రోజులు, 9 రోజులు,10 రోజులు 11 రోజులు చొప్పున జైలు శిక్ష విధించారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనాలు నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమ, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పాడేరు ఘాట్లో బైక్ ప్రమాదంలో యువకుడు దుర్మరణం

### యువకుడు మరణంపై పలు అనుమానాలు

పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త



పాడేరు ఘాట్లోని రాజాపురం వద్ద ద్విచక్రవాహన ప్రమాదానికి గురై వడ్డాది మాడుగుల మండలం, విరనా రం గ్రామానికి చెందిన సరగడం శ్రీధర్(24) దుర్మరణం చెందారు. అయితే యువకుడు మృతిపై పలు అనుమా నాలు వ్యక్తంఅవుతున్నాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విరనారం గ్రామానికి చెందిన సరగడం శ్రీధర్, ఆదిబాబు అనే వ్యక్తులు ద్విచక్రవాహనం మీద సప్పిపుట్టు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు ముగించుకుని వేర్వేరు ద్విచక్ర వాహనాలపై తిరిగి స్వగ్రామం వెళ్తుండగా రాజపురం వద్ద బైక్ పై నుండి రోడ్డుపై పడటంతో సరగడం శ్రీధర్ (24) క్రిందపడి చనిపోయి ఉన్నాడు. దీంతో వెనుక వస్తున్న అదిబాబు క్రిందపడి ఉన్న శ్రీదర్ ను పైకి తీస్తుండగా తలకు చిన్న రంధ్రం ఏర్పడి చనిపోయి ఉన్నట్టు గుర్తించాడు. దీంతో శ్రీధర్ మృతి అనుమానంగా ఉంది. శ్రీధర్ క్రింద పడే సమయంలో పెద్ద శబ్దం వచ్చినట్టు పేర్కొ న్నాడు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ప్రస్తుతం వర్షం కారణంగా ఏమీ చెప్పలేకపోతున్నామని రేపు (నేడు) ఈ మృతి ఏ విధంగా జరిగిందో క్లారిటీ రానుందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ప్రమాద సమయంలో తుఫాన్ ప్రభావం కారణంగా పాడేరు ఘాట్‌లో కుండపోతగా వర్షం కురుస్తూ ఉంది. మృతి చెందిన శ్రీదర్ మృతదేహాన్ని పోలీసులు కేసునమోదు చేసి పాడేరు జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు నిర్ధారించారు.

## అల్లూరి జిల్లాను అతలాకుతలం చేస్తున్న మిచౌంగి తుఫాన్

### చేతికి వచ్చిన వరి పంట నీటి పాలు - రైతులకు తీవ్ర నష్టం - కూలుతున్న చెట్లు.. గృహాలు

పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త

మిచౌంగి తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో చేతికి అందివచ్చిన వరి పంట నీటి పాలు అవుతుండటంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు.తుఫాన్ ప్రభావంతో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షంతో వరి పంట పొలాల్లోకి వర్షం నీరు అధికంగా చేరి తడిసి ముద్దైంది. కొన్ని చోట్ల రైతులు వరి పంటను కోసి కలాల్లో నూర్పు కోసం ఉంచారు. కొన్ని చోట్ల నూర్పు చేసి ధాన్యాన్ని కుప్పలుగా పోసి బస్తాల్లోకి ఎత్తడానికి సిద్దంగా ఉంచారు. అలాగే వరి పంట దిగుబడి రావడంతో కోత కోయడానికి రైతులు సిద్ధపడుతున్న సమయంలో మిచౌంగి తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షం కురుస్తుండటంతో చేతికి వచ్చిన వరి చేజారి తీవ్ర నష్టం వాటిల్లనుందని రైతులు పొలాల్లో వర్షం నీరు చూస్తూ కంట తడిపెడుడున్నారు. వరి కుప్పలు తడకుండా ఉండేలా తార్పాలున్లు కప్పి జాగ్రత్తలు తీసు కుంటున్నారు. కోతకు దిగుబడి వచ్చిన వరి కంకులు వర్షానికి నెలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికి అందివచ్చిన పంట నేలపాలు అయి నష్టం వాటిల్లిన గిరిజన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు విజ్ఞాప్తి చేస్తున్నారు. అల్లూరి జిల్లాలో ఈ తుఫాన్ ప్రభావంతో పంట నష్టం ఎక్కువగా ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం జి.మాడుగుల పంచాయతీకి చుట్టుమట్ట గ్రామంలో కిలో మహేష్ అనే వ్యక్తి పెంకుటిల్లు కూలిపోయి ఆ కుటుంబం తల దాచుకోవడానికి నిలువ నీడ లేకుండా నిరాశ్రయులయ్యారు. ఇల్లు కూలిన సమయంలో ఎవరికి ఎటువంటి హాని జగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అలాగే తుఫాన్ కారణంగా బీరం పంచాయితీ వనల్బా గ్రామంలో సమీపంలో రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడంతో ఆ చెట్టును సర్పంచ్, గ్రామ ప్రజలతో సహకారంతో సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తొలగించి వాహన రాకపోకలు యధావిధిగా నడిచేలా చేశారు. అల్లూరి జిల్లాలో అనంతగిరి మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదైంది. అల్లూరి జిల్లాలో మీచౌంగి తుఫాన్ ప్రభావం కారణంగా ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో 22 మండలాల్లో నమోదు అయిన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎటపాక మండలంలో 30.2 మిల్లీ మీటర్లు, కూనవరం 24.2 మి.మీ., చింతూరు 7.6మిల్లీమీటర్లు, వరరామచంద్రపురం 14.5మిల్లీ మీటర్లు, ముంచంగిపుట్టు 16.2 మిల్లీమీటర్లు, పెదబయలు 6.4మిల్లీమీటర్లు, దుంబ్రిగుడ 45.6మిల్లీ మీటర్లు, అరకు వ్యాలీ 14.8మిల్లీమీటర్లు, అనంతగిరి 52.4 మిల్లీమీటర్లు, అత్యధిక వర్షపాతం ఈ జిల్లాలో నమో దు అయ్యింది. హుకుంపేట 23.8మిల్లీమీటర్లు, పాడేరు 33.8మిల్లీ మీటర్లు, జి.మాడు గుల 26.2 మిల్లీ మీటర్లు, చింతపల్లి 12.6మిల్లీమీటర్లు, గూడెం కొత్తవీధి20.8 మిల్లీ మీటర్లు, కొయ్యూ రు 22, మారేడి మిల్లు 18.4మిల్లీమీటర్లు,దేవీపట్నం 3.4మిల్లీమీటర్లు, వై.రామవరం 5.6మిల్లీమీటర్లు, అడ్డతీగల 10.8మిల్లీమీటర్లు, రాజావొమ్మంగి 32,గంగవరం 36.8మిల్లీమీటర్లు, రంపచోడవరం 20.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 475.4 మిల్లీమీటర్లు వర్ష పాతం నమోదు జిల్లాలో 21.61 యావరేజ్ వర్షపాతం నమోదు అయినట్టు జిల్లా అధికారులు పేర్కొన్నారు.

## బాపట్ల వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

### మత్స్యకార తీర గ్రామాలకు తప్పిన పెను ముప్పు -ఊపిరి పీల్చుకున్న తీర గ్రామ వాసులు

పాయకరావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సాగర తీరం ప్రకృతి ఒడిలో జీవనం సాగిస్తున్న తీర గ్రామాల వాసులను తీవ్ర భయకంపితులను చేసిన వాయుగుండం మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు బాపట్ల దగ్గర తీరం దాటడంతో తీర గ్రామాలకు పెనుముపుతప్పినట్లు అయింది. దీంతో నియోజకవర్గంలోని ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో ఉన్న 18మత్స్యకార తీర గ్రామాల వాసులు వాయుగుండం తీరం దాటిన విషయం తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. వాయుగుండం తీరం దాటిన తర్వాత విస్తారంగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల వాసులు సహా తీర గ్రామాల ప్రజలు ఇంకా తీవ్ర భయాందోళనకు గురుగుతున్నారు. కాగా తుఫాను ప్రభావిత తీర గ్రామాల్లో ఆయా మండలాల అధికార యంత్రాంగం సుడిగాలి పర్యటనలతో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని తీర గ్రామాల వాసులను అప్రమత్తం చేశారు. మూడు మండలాల్లోని మత్స్యకార గ్రామాల్లో 1458 వరకు మోటరైజుడ్ బోట్లు ఉన్నప్పటికీ అవన్నీ సముద్రం ఒడ్డున సురక్షితంగా ఉన్నట్లు నక్కపల్లి మత్స్య అభివృద్ధి శాఖ అధికార వర్గాల ద్వారా సమాచారం అందింది. ఇందులో ఎస్.రాయవరం మండలంలో గల 2 మత్స్యకార గ్రామాల్లో 413 మోటరైజుడు పడవలు, నక్కపల్లి మండలంలో గల 8 మత్స్యకార తీర గ్రామాల్లో 497, పాయకరావుపేట మండలంలోని ఎనిమిది మత్స్యకార తీర గ్రామాల్లో 548 మర పడవలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా సురక్షిత స్థలాల్లో ఉన్నట్లు స్థానిక మత్స్య అభివృద్ధి శాఖ వర్గాలు తెలిపాయి. మిచాంగ్ తుఫాను ప్రభావంతో ఎస్ రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నీటి ముంపునకు గురి కావడంతో బాధిత రైతాంగం దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుంది.దీనిపై ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు నష్టాన్ని అంచనా వేయవలసి ఉంది. వాయుగుండం తీరం దాటడంతో తీవ్ర తుఫానుగా మారి నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను నివారణ చర్యలో భాగంగా అధికార యంత్రాంగం ఆయా మండలాల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ తీర గ్రామాల వాసులను అప్రమత్తం చేస్తున్నారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాలపై చర్యలు తీసుకోవాలి



### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఓటరు జాబితాలో అభ్యంతరాలపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో జయరాంను కలిసి ఫిర్యాదు చేశారు. చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు, గ్రామ విడిచి శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 186 అభ్యంతరాలు ఉన్నాయని ఆర్డీవోకు వివరించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ స్వగ్రామం పాయకరావుపేట నియోజకవర్గంలోని బాపిరాజు కొత్తపల్లికి చెందిన పలువురు ఓట్లు నర్సీపట్నంలో చేర్పించారని తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు తప్పుడు ఓట్లు చేర్పిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

పీఎం పాలెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా వెంకట్రావు ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్ వాంబేకాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పిల్లా నర్సింగ్ రావు యూనిట్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, 291 బూత్ ఇంచార్జ నాగేశ్వరరావు, వరలక్ష్మి, ఎన్.లక్ష్మి, ఈశ్వర్రావు, గిరిష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్ర పొడుగునా పసుపు మయం కావాలి : కార్యకర్తలకు కొప్పిశెట్టి పిలుపు

నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా నాలుగు వేల కిలోమీటర్లు 400 రోజుల్లో యువ గళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన ఈ పాదయాత్ర మన మండలంలోని గునుపూడి-బంగారమ్మ పేట రహదారి సెంటర్ వద్దకు చేరుకొని మన మండలం చివరి దాటి వరకు దారిపొడిగిన పసుపుమయం కావాలని అందుకోసం కార్యకర్తలు మహిళలు నడుం బిగించాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపికి కంచుకోట అనే విధంగా ఈ పాదయాత్రలో కార్యకర్తలు ఉత్సా హం చూపించాలని కోరారు. ఆదివారం రాత్రి గునుపూడి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలతో చర్చించారు. గ్రామమంతా రోడ్ల పైకి రావాలని నారా లోకేష్ యువగలం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఆరో తేదీ సాయంత్రం పాదయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆయనతోపాటు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ కుర్రందాసు లక్ష్మణరావు, పిట్ట కృపానందం, సురేష్ రాజు, గంట నూకరాజు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బస చేసే ప్రాంతాలను ఏర్పాట్లను వెంకటేష్ పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అమలాపురం శివారు మూలపర్ర పాటిమీద రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో బస చేసేటట్లు ఆ ప్రదేశాన్ని ఆదివారం పరిశీలించారు. అదేవిధంగా రాజయ్యపేట, ఉపమాక ప్రాంతాల్లో జరిగే ముఖ్య కార్యక్రమాలపై కూడా రహదారి మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, అయినంపూడి అప్పలరాజు, ఎరుపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో సిహెచ్‌ఆర్‌ఎస్‌ఎన్ రాజు జన్మదిన వేడుకలు

నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్. సిహెచ్.రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు) జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపమాక, నక్కపల్లి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కర్రి వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావుతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేద్దాం

### ఆదివాసీలతో ఆత్మీయ కలయిక

నక్కపల్లి, డిసెంబర్ 5,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో ఏఐసిసి, పీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీని ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలో బలోపేతం చేసేందుకు అన్ని వర్గాలను ఒక చోటకు తీసుకొచ్చేందుకు కలిసి కట్టుగా కృషి చేద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్తి ఏసు కోరారు. మంగళవారం అల్లూరి సీతారాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొర్ర సూరిబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు వంతల గోపీనాథ్, ఆదివాసీల రాష్ట్ర కో-ఆర్డినేటర్ లక్కే వెంకటరమణ, చింతపల్లి ఉపాధ్యక్షులు దేవర లతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండలంలోని దేవవరంలో ఆత్మీయత కలయికల్లో భాగంగా మాట్లాడారు.



## నారా లోకేష్‌ను కలిసిన కొప్పిశెట్టి

నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో పాదయాత్ర చేస్తున్న పిఠాపురం సమీపంలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అనితమ్మ విజయానికి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## గీతం విద్యా సంస్థల సౌజన్యంతో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

గాజువాక, డిసెంబర్ 5,ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గత సెప్టెంబర్ నెల 9వ తారీఖున గీతం మెడికల్ కాలేజీ వారి సౌజన్యంతో జరిగిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో ఉచిత కంటి పరీక్షల నిర్వహించి వారికీ తగిన ఉచిత కళ్ళజోళ్ళను షుమారు 40 మందికి ఉచితంగా 65 వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు ఆధ్వర్యంలో మంగళవారం పంపిణి చేయడం జరిగింది. రట్టి వాసు మాట్లాడుతూ గీతం విద్యా సంస్థల అధినేత, విశాఖ జిల్లా టిడిపి కన్వీనర్ ముతుకుమిల్లి శ్రీభరత్ విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులు ప్రతి పేదవాడికి ఖరీదైన వైద్యం అందాలని, మానవసేవే మాధవసేవ అంటూ ప్రతి పేదవారికి నాణ్యమైన వైద్యం అందాలని సంకల్పంతో ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 65వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ అంగకృష్ణ, గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, వార్డ్ తెలుగు యువత అధ్యక్షుడు కంచిపాటి అప్పలరాజు వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రట్టి సంతోష్. ప్రధాన కార్యదర్శి శుక్లా కామేశ్వరరావు, బూత్ కన్వీనర్ కులపాక సతీష్, 65వ వార్డు టిడిపి మహిళా అధ్యక్షురాలు కాకి స్వరూప రాణి, సమ్మిడి ఉమా, రట్టి జయమ్మ. బోసర శాంతి, తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తుఫాన్ బీభత్సం

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి

మిగ్‌జామ్ తుపాను బాపట్ల వద్ద తీరం దాటిన తర్వాత ఉత్తరదిశగా పయనిస్తోంది. ఈ ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుసా్తయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్‌జామ్ తీవ్ర తుఫాను ప్రభావంతో ఉమ్మడి జిల్లాల్లో ముసురు వాతావరణం నెలకొంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే చలిగాలులు వీచాయి. చలిగాలులుతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. విశాఖ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలికపాటి నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. సాయంత్రం తర్వాత వర్షం జోరుందుకుంది. సముద్రం అల్లకల్లోలంగా మారడంతో పాటు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. మంగళవారం 45-65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. తుఫాను నేపథ్యంలో విశాఖపోర్టుకు మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు మరో రెండురోజులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తుఫాను తీరం దాటిన తర్వాత విశాఖపై ప్రభావం కనిపించింది. మంగళవారం సాయంత్రం నుంచి నగరంలో భారీ వర్షం కురిసింది. విశాఖ సముద్రతీరం మంగళవారం కెరటాల ఉధృతితో అల్లకల్లోలంగా మారింది. దీంతో సహజ సిద్ధమైన అందాలకు నిలయమైన ఇసుకతిన్నెలు జలమయమై కనుచూపు మేర తీరం కోతకు గురయ్యాయి. సాగరంలో భారీ ఈదురుగాలులు , కెరటాల ఉధృతి తదితర ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈనేపథ్యంలో ఇక్కడి బోటింగ్ కంట్రోల్ రూం పర్యవేక్షణలో పర్యాటక శాఖతోపాటు ప్రవైవేటు వ్యక్తులు నడిపే నాలుగు సీ్పడు బోట్లను ముందు జాగ్రత్త చర్యగా నిలిపివేశారు. తుఫానుతో మత్స్యశాఖ కూడా అప్రమత్తమైంది. పలుచోట్ల వేటసాగిస్తున్న బోట్లను వెనుక్కివ రప్పించారు. చేపలరేవులో సుమారు 650 బోట్లు ఉండగా, 85 మినహా మిగిలిన వన్నీ వెనక్కి వచ్చాయి. దీంతో రేవులోని 11 జెట్టీలు కిటకిటలాడుతున్నాయి. ఇలా ఉండగా, మిగ్‌జాం తుపానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పలు చర్యలు చేపట్టింది. ముంపు, లోతట్టు ప్రాంతాల ప్రజలు కోసం 64 తుపాను సహాయం కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్యలు ఎదురకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. విశాఖపై తుపాను ప్రభావం పడడంతో, ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖ నుంచి 26 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, బెంగుళూరు, ముంబాయి, ఢిల్లీ నుంచి వైజాగ్ రావాల్సిన విమానాలు కూడా రద్దయ్యాయి. ప్రస్తుతం విశాఖ ఎయిర్‌పోర్టును అత్యవసర సర్వీసుల కోసమే వినియోగిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రాత్రి ఎనిమిది గంటల తర్వాత కార్యకలాపాలకు అనుమతించడంలేదు.

# అమరావతే రాష్ట్ర రాజధాని

7వ పేజీ తరువాయి..

నిజంగా గుర్తుంటే ఈ 4సంవత్సరాల 8 నెలల పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడే భోగాపురం ఎయిర్పోర్ట్ గురించి కానీ రైల్వే జోన్ గురించి కానీ మెట్రో గురించి కానీ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి కానీ ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు తాగునీరు కష్టాలను తీర్చగలిగే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు గురించి పాటుపడేవారు. ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా జగన్మోహన్‌రెడ్డి... రాష్ట్రానికి వేల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే ఐటీ కంపెనీలను మిలినియం టవర్ నుంచి తరిమేసి అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు పెడుతున్నారు. ఇప్పటి వరకు విశాఖ సాగరతీరంలో నగర ప్రజలు ప్రశాంతంగా నిద్ర పోయేవారు. కానీ మీరొచ్చాక భూ కబ్జాలు, సెటిల్మెంట్లు హత్యలతో నగరం ఉలిక్కిపడుతోంది మీ రాజధాని ప్రకటనతో విశాఖలో కొత్తగా గ్యాంగ్‌వార్ సంస్కృతికి తెరలేపారు.. నేరాల సంఖ్య పెరిగిపోయి ప్రశాంత విశాఖ నగరంలో అశాంతి రేకెత్తెలా చేశారు. ఏజెన్సీలో గంజాయిసాగు అక్రమ మైనింగ్‌తో పాటు విశాఖలో 40వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారు. మీ రాజధాని మాకొద్దు మహాప్రభో... మా విశాఖలో మునుపటి ప్రశాంతతను మిగల్చండని విశాఖ వాసులు వాపోతున్నారు. మా విశాఖ ప్రజలు అన్నీ ప్రాంతాల అభివృద్ధి కోరుకుంటున్నారు కానీ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే రాజధాని కాదు... రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులను రోడ్డున పడేశారు. మాకు రాజధాని వద్దంటున్నా విశాఖ ప్రజల మనోవేదనను అర్థం చేసుకోకుండా అన్నీ ప్రాంతాల వారిని ఇబ్బంది పెడుతూ మీరు సాధించేది ఏంటో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పండి విశాఖ ప్రజలు చాలా తెలివైన వారు.. మీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు...చేస్తున్న మోసాన్ని విశాఖ వాసులు పసిగట్టేశారు. 2024లో మీ ప్రభుత్వం పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని గుర్తుంచుకోండి అని జగన్మోహన్‌రెడ్డి మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు

# పలు రైళ్లు రద్దు, కొన్ని దారి మళ్లింపు

విశాఖసిటీ డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా పలురైళ్లు రద్దుచేస్తూ , మరి కొన్ని రైళ్లు దారిమళ్లించి నడుపుతున్నాట్లు రైల్వే సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజరు ఎకె.త్రిపాఠి తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొత్తవలస-కిరండూల్ లైన్‌లోని త్యాడ శివలింగపురం సెక్షన్‌లో బండరాయి పడిపోవడంతో రైళ్లు రద్దు చేస్తూన్నామని తెలిపారు. రైలు నెంబరు 18514 విశాఖపట్నం - కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం రద్దు చేసారు. రైలు నెంబరు 18513 కిండూల్ - విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం రద్దుచేసారు. రైలు నెంబరు 08551 విశాఖపట్నం - కిరండూల్ ప్యాసింజర్ ప్రత్యేక రైలు బుధవారం విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది. రైలు నెంబరు 08552 కిరండూల్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ గురువారం కిండూల్ నుండి బయలుదేరుతుంది. రైలు నెంబరు 12861 విశాఖపట్నం -మహబూబ్ నగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16,17 తేదీలులోనూ రైలునెంబరు 12862 మహబూబ్‌నగర్ -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ 17,18 తేదీలలో మహబూబ్‌నగర్ లో నుండి బయలుదేరుతుందని తెలిపారు.

**దారి మళ్లించి నడుపుతున్న రైళ్లు**

రైలు నెంబరు 18513 కిరండూల్ - విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం కిండూల్‌లో బయలుదేరుతుందని ఈ రైలు కిరండూల్, రాయగడ, విజయనగరం ,కొత్తవలస, మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. రైలు నెంబరు 18464 కెఎస్ఆర్ బెంగళూరు- భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ కెఎస్ఆర్ బెంగళూరు నుండి బుధవారం 13.40 గంటలకు బయలుదేరాల్సిన రైలు 17.30 గంటలకు బయలుదేరుతుందని రైలు నెంబరు 12665 హౌరా-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ హౌరా నుంచి బయలుదేరే గుంటూరు,నంద్యాల,రేణిగుంట,కాట్పాడి, చెంగల్పట్టు మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

7వ పేజీ తరువాయి..

వరకు గుర్తించిన సమాచారం మేరకు ప్రధానంగా రాజమండ్రి సర్కిల్ లో రాజమండ్రి టౌన్ 153 గ్రామాల్లో 40,080 సర్వీసులకు విద్యుత్తు అంతరాయం ఏర్పడిన నెలకొనిన విద్యుత్ అంతరాయం ఏర్పడిన నెలకొనిన విద్యుత్ స్తంభాలను తెగిపడిన తీగలను పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల ప్రక్షాళను యుద్ధప్రాతిపదికన సరిచేయడం జరిగిందని వినియోగదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబరు 1912కు కంట్రోల్ రూమ్‌నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్‌సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయడం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పునరుద్ధరించగలుగుతున్నామని వివరించారు. ఈ వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా రాజమండ్రి సర్కిల్లోనే ఎక్కువ నష్టం వాటిల్లిందని తెలిపారు. 33శాతం 11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు 10దెబ్బతినగా పదింటిని పునరుద్ధరించామని 33కెవి ఫీడర్స్ 37కి 37, 11కె ఫీడర్స్ 143కి 143, 33కెవి పోల్స్ 4కి 4, 11కెవి ఫీడర్స్ 143కి 143, 33కెవి పోల్స్ 4కి 4, 11కెవి లైన్స్ 8.84 కిలోమీటర్ల కి 446సర్వీస్ కనెక్షన్స్ 40,080 కి 40, 062, వ్యవసాయ కనెక్షన్లు 376 కి 332 సర్వీసులను అతితక్కువ సమయంలో 256 ప్రత్యేక బృందాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు ఈపీఈపీడీసీఎల్ పరిధిలోని ఏలూరు సర్కిల్ నుంచి 60మందిని 5బృందాలుగా ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు సర్కిల్ కు విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో పాల్గొనేందుకు అవసరమైన సామాగ్రితో పంపించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం.1912కు, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు కార్పొరేట్ ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490610102, విశాఖపట్నం, 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926 మరియు సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేశారు.

# మిలీనియం మెరిటోరియస్
# స్కాలర్‌షిప్‌కు 1000 మంది ఎంపిక

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మిలీనియమ్ ఎప్టిట్యూడ్ టెస్ట్ 2023 మరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షకు 2562మంది హాజరైతే వేయి మంది పరీక్షల్లో విజయం సాధించినట్లు మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన మొదటి 5మంది విద్యార్థులకు ప్రతిభించిన రీతిలో బహుమతులు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. వీటిలో మొదటి బహుమతులు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. వీటిలో మొదటి బహుమతి సిహెచ్ మనోజ్, (గీతం యూనివర్సిటీ) రూ. 50000/- 2వ బహుమతి జి వి ఎస్ ఎస్ మధులిత (ఆంధ్రయూనివర్సిటీ) ల్యాప్ టాప్, 3వ బహుమతి ఆర్ అర్చనరావు బాలాజీ డిగ్రీ కాలేజ్, ట్యాబ్, 4వ బహుమతి వి అమృతశాయ (సీతం కాలేజ్) వాచ్, ఐదవ బహుమతి ఎస్ సంతోష్‌కుమార్ (బాలాజీ డిగ్రీ కాలేజీ) బ్యాగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 6నుంచి 500ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు ఆయా కోర్సుల్లో చేరిన వారికి 35శాతం ఫీజురాయితీ ఇస్తామన్నారు. మిగిలిన 500ర్యాంకులు సాధించిన వారికి 25శాతం ఫీజు రాయితీ వర్తిస్తుందని వివరించారు. ఈ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ సహకారంతో (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భంగా మేనేజ్మెంట్ కేక్ కట చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. అదేవిధంగా స్కాలర్‌షిప్ పరీక్షల సహకరించిన ఆయా మేనేజ్మెంట్ వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బలీయమైన ఆర్థిక శక్తిగా భారత్ : విజయసాయి

7వ పేజీ తరువాయి..

పోతోందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది మన జిడిపి భారీగా పెరిగి 7.2 శాతంగా నమోదైంది ఆవిర్భవిసు్తన్న ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే ఇది రెండు రెట్లు ఎక్కువ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం రెండవ క్వార్టర్లో దేశ జిడిపి 7.6శాతం వృద్ధితో మార్కెట్ అంచనాలను మించిపోయిందని అన్నారు. పన్నుల వసూళ్ళలో గణనీయమైన వృద్ధి... పన్నులు నానాటికి సాధిసు్తన్న గణనీయమైన వృద్ధి భారత్ ఆర్థిక పురోగతికి ఇంధనంలా మారింది పదేళ్ళలో ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 160శాతం పెరిగాయి 2013-14 మధ్య 6.4 లక్షల కోట్ల రూపాయలు ఉన్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2022-23 నాటికి 16.6లక్షల కోట్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో పన్నుల వసూళ్ళు 18శాతం పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో జీఎస్టి వసూళ్ళు 13.3లక్షల కోట్లు అంటే సగటున 1.66లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్ళు జరుగుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 12శాతం పెరిగింది. పన్నులు పెద్దగా పెంచకుండానే ఇంత భారీగా పన్నులు వసూళ్ళు జరగడం వెనుక ప్రభుత్వం సామర్థ్యం పనితీరు స్పష్టం అవుతున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. డిజిటల్ చెలి్లంపల్లో రికార్డులు... డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రదేశాలను అధిగమించి భారత్ దూసుకుపోతోంది 2022 లో దేశంలో 89మిలియన్ల డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అనుసరిస్తున్న అన్ని దేశాలను కలుపుకున్నా భారత్ లో జరిగినన్ని డిజిటల్ లావాదేవీలు జరగలేదు అంటే ప్రపంచ దేశాలలో జరిగిన రియల్ టైం పేమెంట్లలో సగానికి పైగా భారత్‌లోనే జరిగాయిని పేర్కొన్నారు. పడిపోతున్న రూపాయి మారకం విలువ దేశ ఆర్థిక రంగం శరవేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో డాలర్ తో రూపాయి మారకం విలువ కూడా అంతే వేగంగా పడిపోవడం పట్ల విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 2022 లో ఆసియా కరెన్సీలోకెల్లా మారకం విలువలో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన కరెన్సీ రూపాయి మారకం విలువ 80 రూపాయలు దాటేసింది ప్రస్తుతం ఒక డాలర్‌కు రాపాయి విలువ 83రూపాయల 40పైసలకు చేరిందని అన్నారు. గడిచిన అయిదేళ్ళుగా రూపాయి మారకం విలువ ఇలా క్షీణిస్తూనే ఉంది ముడి సరుకులు ఆయిల్ దిగుమతులపై భారత్ భారీగా ఆధారపడినందకు దీనీ ప్రభావం దేశంలోని ఉత్పాదక రంగంపై తీ వ్రంగా పడిందని అన్నారు. రూపాయి మారక విలువ క్షీణత ప్రభావంతో ఉత్పాదక రంగం తీవ్ర ఒడిదుకులను ఎదుర్కోంటోంది రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం రూపాయి మారక విలువతో ద్రవ్యోల్బణం 15బేసిస్ పాయింట్లు పెరిగి సామాన్యుడిపై మరింత భారం పడింది. విదేశి మదుపుదార్లు భారత మార్కెట్ల నుంచి 18మిలియన్ డాలర్లను వెన్కి తీసుకునానరు 2008 లో ప్రపంచవ్యాప్తంగా సంభవించిన ఆర్థిక మాంద్యంలో భారత మార్కెట్లు నుంచి విదేశి మదుపుదార్లు వెనక్కి తీసున్న మొత్తం 12 బిలియన్ డాలర్లు మాత్రమే అంటే రూపాయి మారక విలువ క్షీనత దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి దుష్ప్రభావం చూపగలదో ఇంతకంటే ఉదాహరణ లేదని ఆయన అన్నారు. ఆదాయం, సంపద మధ్య పెరుగుతున్న అగాధం... దేశంలోని 60శాతం సంపద దేశ జనాభాలో కేవలం 10శాతం మంది చేతుల్లో ఉందన్నది కఠోర వాస్తవం జనాభాలో 50శాతం ప్రజల చేతుల్లో ఉన్న సంపద కేవలం 6శాతం మాత్రమే 2014నుంచి తలసరి ఆదాయం రెట్టింపు అయి ఒక లక్షా 97వేల రూపాయలకు చేరినప్పటికీ 197దేశాల తలసరి ఆదాయంతో పోలిస్టే భారత్ 142వ స్థానంలో ఉండటం పట్ల విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశ వాణిజ్య లోటు గత అక్టోబర్ లో రికార్డు స్థాయికి చేరింది. చైనాతో వాణిజ్య లోటు నానాటికీ విస్తరిస్తూ ఆందోళకర స్థాయికి చేరుకుంది. 2022లో చైనాతో ఇండియా వాణిజ్య లోటు 83బిలియన్ డాలర్లకు చేరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నాట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మేల్కోని తగిన విధంగా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కాల్సినేడ్ అల్యూమినా హ్యాండ్లింగ్‌లో నూతన రికార్డు

7వ పేజీ తరువాయి..

తిరగరాశారు. ఎంవిహెచ్పిసి నౌకకు శ్రావణ్ షిప్పింగ్ సర్వీస్ , ఈశ్వర్ షిప్పింగ్ సర్వీసులు సీమర్ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారు. ఈరికార్డ్‌ను సాధించడంలో కృషి చేసిన స్టీమర్ ఏజెంట్లను స్టివెడోర్స్‌ను పోర్టు చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు అభినందించారు. పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి రత్నశేఖర్‌రావు ను పోర్టు చైర్‌పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో పోర్టు మరింత ప్రగతిని కనబరచాలని చైర్‌పర్సన్ ఆకాంక్షించారు. పోర్టు సిబ్బంది మరింత కృషి చేయడం ద్వారా మంత్రిత్వ శాఖ విధించిన టార్గెట్ ను అధిగమించాలని సూచించారు. రికార్డును సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబె కార్యదర్శి వేణుగోపాల్ అభినందించారు. పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

# రైతుల పాలిట శాపంగా మిచౌంగ్ తుఫాన్

**- భారీ వర్షాలతో విలీన మండలాల్లో వేలాది - ఎకరాల్లో పంట నష్టం**

కూనవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :



మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల కారణంగా విలీన మండలాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. సోమవారం నుండి ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురుసు్తన్న వర్షాలతో పంటపొలాల్లో నీరు నిల్వ ఉండటంతో పంటలు పూర్తిగా దెబ్బతినే అవకా శాలున్నాయి. కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాక మండలాల్లో ప్రధానంగా మిర్చి, పొగాకు, మొక్కజొన్న , వరి మిను ము, పెసర తదితర పంటలు వేయడం జరిగింది. వరిపంట చేతికందే సమయంలో నీటి పాలైందని రైతులు వాపోతున్నారు. ఇక మిర్చి, పొగాకు, పంట పోలాల్లో నీరు నిల్వ ఉండటంతో అవి పూర్తి్తగా దెబ్బతినే అవకాశాలున్నాయి. ఎకరానికి ఇప్పటికే లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన మిర్చి, పొగాకు పంట పోలాల్లో నీరు చేరడం వల్ల మొక్కలు చనిపోయే అవకాశాలున్నాయని, రైతులకు కోలుకోని తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆందోళన చెందుతున్నారు. వేలాది ఎకరాల్లో వేసిన మొక్కజొన్న పంట సైతం వర్షపు నీటిలో మునిగిపోయి ఉన్నాయి. కోతకోసి పనల మీద ఉన్న మినుము, పెసర తదితర పంటలు వర్షపు నీటితో మునిగి ఉన్నాయి. రైతే కోలుకోని పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. ఇప్పటికే లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి్టన రైతాంగం కళ్ళముందు పంట నీటి పాలవుతుంటే వారి భాధ వర్ణణా తీతం. ఇదిలా ఉండగా గోదావరి, శబరి పరివాహక ప్రాంతాల్లోని పంట పోలాలకు పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురి అయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే నదులకు ఇరువైపులా నిండుగా ఉన్నాయి. వర్షం కారణంగా వరద నీరు పెరిగితే పంట పోలాలలోకి నీరు చేరే అవకాశాలున్నాయి. పోలవరం బ్యాక్ వాటర్ స్టోరేజ్ చేయకుండా దిగువకు నీరు విడుదల చేయాలని, లేకపోతే పంట పొలాలు మునిగిపోయే ప్రమాదం ఉందని రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా భారీ వర్షాల కార ణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. వర్షం కారణంగా ఇంటి నుండి బయటకు రాని పరిస్థితి నెలకొంది. బుధవారం కూడా వర్ష ప్రభావం ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ మిచౌంగ్ తుఫాన్ రైతుల పాలిట శాపంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని చెప్పవచ్చు. ఇకనైనా పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# కార్యకర్తల అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటా

**- టిడిపి యువ నాయకుడు సివేరి అబ్రహం**




అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన తనకు న్యాయం చేయలేదని, చివరికి తమ అభిప్రాయాలు తీసుకోకుండానే అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి పేరును ప్రకటించారని అరకులోయ నియోజకవర్గం యువ నేత, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మాజీ కమీషన్ సభ్యుడు సివేరి అబ్రహం ఆవేదనను వ్యక్తం చేసారు. మంగళవారం తన స్వగృహంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో తనకు అన్యాయం జరిగిందన్నారు. తన తండ్రి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ పార్టీ కోసం ఎంతగానో పాడుపడ్డారన్నారు. మావోలు చేతిలో తన తండ్రి ప్రాణాలు కోల్పోయిన తరువాత పార్టీ అధిష్టానం తనకు న్యాయం చేస్తానని, రాజకీయంగా తనకు గుర్తింపు ఇస్తానని హామి కూడా ఇచ్చినట్లు తెలిపారు. అయితే చివరికి అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి పేరు ప్రకటించే ముందు తన అభిప్రాయాలను అడగలేదని, ఇది తనకు, తన కార్యకర్తలకు ఎంతగానో మనోవేదనకు గురిచేసందని చెప్పారు. ఇంకా ఎన్నికలకు మూడు, నాలుగు నెలలు ఉండడంతో టిక్కెట్టు విషయమై పార్టీ అధినాయకుడు, నారా లోకేష్, అచ్చెం నాయుడులను ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనప్పటికీ తన అనుచరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎలా చెబితే అలా చేస్తానని, వారి అభిప్రాయం మేరకు త్వరలో తన నిర్నయాన్ని తెలియజేస్తానని అబ్రహం అన్నారు. సమావేశంలో పార్టీ అరకులోయ నియోజకవర్గం నాయకులు సివేరి సురేష్, ఎస్ఏ రహమాన్, కిమిడి సుబ్బారావు, స్వామి, త్రినాధ్, దొన్ను, కూడా భూషణ్, శాస్త్రి బాబు, వెంకటరావు, కామేష్, ఎస్ దొన్ను, చిరంజీవి, దయానిధి, బాలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నకు దొన్నుదొర ధన్యవాదాలు

అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి అరకు నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర తెలిపారు. మంగళవారం విలేకరులతో ఫోన్‌లో ఆయన మాట్లాడుతూ పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జిగా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, పార్టీ బలోపేతానికి, గెలుపుకు తన వంతు కృషి జరుపుతానని చెపా్రు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అన్ని వర్గాల వారిని, అన్ని కులాలు, మతాలు వారిని కలుపుకుంటూ అత్యాదిక మెజార్టీ సాదించే దిశగా రేయింబవళ్ళు శ్రమిస్తానని చెప్పారు. కష్టాల్లో ఉన్నపుఉ పార్టీ తనకు అండగా నిలిచిందని, తనను నమ్మి తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల రాష్ట్ర అధ్యక్షులుగా భాద్యతలు అప్పగించిందని, పార్టీ నియమ, నిబంధనలు ఆదేశాలు అనుసారంగా ఆ భాద్యతను విజయవంతంగా పూర్తి చేయగలిగాను అని తాను నమ్ముతున్నట్లుగా తెలిపారు. అరకు లో టిడిపి జెండా రెపరెపలాడేలా అందరితో కలిసి పనిచేస్తానని , అరకు టిడిపి గెలుపును నాయకుడు చంద్రబాబుకు బహుమతిగా ఇస్తానని తెలిపారు.

# అరకు టిడిపి పార్లమెంట్, అసెంబ్లీ ఇంచార్జిల నియామకంతో సంబరాలు



అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఇంచారి్జగా కిడారి శ్రావణ్ కుమార్, అసెంబ్లీ ఇంచార్జి గా సివేరి దొన్నుదొర లను నియమిస్తూ పార్టీ అధిష్టానం పేర్లను ప్రకటించడంతో అరకులోయ లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంచార్జిలకు తమ మద్దతును తెలియజేసి, సంబరాలు జరుపుకున్నారు. దీనిలో బాగంగా అరకులోయ లో పద్మాపురం మాజీ సర్పంచ్ లొకోయి మహదేవ్, పెదలబుడు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ విజయనిర్మల, సీనియర్ నాయకురాలు బొరిబొరి లక్ష్మి, మాజీ ఎంపిటిసి కుమార్, ఒనాది, వార్డు సభ్యులు గంగ, త్రినాధ్ తదితరుల ఆద్వర్యంలో సంబరాలు జరుపుకుని, స్వీట్లును ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మహదేవ్ మాట్లాడుతూ టిడిపి అరకు పార్లమెంట్, అసెంబ్లీ ఇంచార్జిలుగా కిడారి శ్రావణ్ కుమార్, సివేరి దొన్నుదొర లను నియమిస్తున్నట్లు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అరకు లో టిడిపి గెలుపు తథ్యమని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాదించేలా తాము తీవ్రంగా కృషి చేస్తామన్నారు. అరకు పార్లమెంట్, అరకు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపిని తెలిపించి తమ అధినాయకుడు చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో చందు పాడి, విజయ్, తులావతి, నీరజ, రాము, విజయ్, రాజు, లైకోన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో నార్కోటిక్స్ శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్‌లు

విశాఖసిటీ డిసెంబర్ 5, ప్రభాతవార్త



వాల్తేరు డివిజన్‌లో నార్కోటిక్స్ శిక్షణ పొందిన స్నీఫర్ నార్కోటిక్స్ శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్‌లను ప్రవేశపెట్టారు. మంగళవారం మొదటి రోజు 12 కిలోల గంజాయి పట్టుకున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఈ కర్యక్రమంలో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ రఘువీర్, విశాఖపోలీసు కమిషనర్ ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఐజి కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ , ఆర్‌పిఎఫ్ మార్గదర్శకాల ఆధారంగా తీసుకున్న చొరవ తీసుకోవడంలో పనిచేస్తూన్నాట్లు అన్నాట్లు తెలిపారు.

# యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి


**అధికారులకు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశాలు**

విశాఖసిటీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డిఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, ఎంపిడిఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 17,18 ఏళ్ళు నిండిన యువతకు అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 ఏళ్ళు నిండిన వారితో పాటు 2024 జనవరి నాటికి 18 ఏళ్ళ నిండబోయే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆయా కళాశాలల్లో అవగాహన సద స్సులను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంబంధిత పోలింగు బూత్‌లు , బిఎల్‌ఓలు తదితర సమా చారాన్ని ఆయా కళాశాలలకు మెరుగైన ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఓటరు నమోదు కార్యక్రమం ఫిజికల్ గాను , ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని ఫిజికల్ గా నమోదు చేసుకోలేని వారు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. 18 ఏళ్ళు నిండిన యువతతోపాటు నిండబోయే యువతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఓటరుగా నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపిడిఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**మాజీమంత్రి బాలరాజు ఆదేశాలతో...**

# అగ్నిప్రమాద వృద్ధురాలికి నిత్యావసరాలు



కొయ్యూరు, డిసెంబర్5, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని చిట్టింపాడులో జరిగిన ఒకఅగ్రిప్రమాదంలో పూరిల్లు కాలిపోయి నిరాశ్రయురాలుగా మారిన అంధ వృద్ధురాలు భీమవరపు తలుపులమ్మకు మాజీమంత్రి పసుపులేటి బాలరాజు ఆదేశాలతో అతని మద్ధతుదారులు, వైసిపినేతలు మంగళవారం నిత్యావసర సరుకులు అందజేసారు. బాధిత వృద్ధురాలు దయనీయ పరిస్తితిని మాజీమంత్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా సాయంచేయాలంటూ ఆదేశించారని శరభన్నపాలెం, చిట్టింపాడు గ్రామాలకు చెందిన స్థానికనేతలు పొట్ల సింహాచలం, కూడాపండయ్య, బిత్తరి కళ్యాణం, సుర్లలోవరాజు, జుర్రా గౌరేష్, పండా నాగరాజు, పొడుగుశివాజీ తదితరులు వివరించారు.

6-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:18 AM Page 1



# అన్నమయ్య జిల్లాలో 6 వేల ఎకరాల్లో అరటి పంట ధ్వంసం

## అన్నదాతలను ఆదుకుంటామని కలెక్టర్ గిరీషా హామీ

## ఎకరాకు 30 వేలు పరిహారం ఇవ్వాలని తెలుగుదేశం డిమాండ్

**రాజంపేట అర్బన్, డిసెంబరు 5 ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాను అన్నమయ్య జిల్లాపై విరుచుకుపడింది. అన్నదాతల వెన్ను విరిచింది. అరటి రైతులను కోలుకోకుండా దెబ్బ తీసింది. తుఫాను ఈదురు గాలులతో 6 వేల ఎకరాల్లో అరటి తోటలు ధ్వంసమయ్యాయి. ఉద్యానవనశాఖ అధికారులు 4153 ఎకరాల్లో అన్నమయ్య జిల్లాలో పంటనష్టం వాటిల్లినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. మంగళవారం దెబ్బతిన్న అరటితోటలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పరిశీలించారు. పంటనష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అరటి రైతులకు ఎకరాకు 30 వేలు పంటనష్టపరిహారం చెల్లించాలని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి తుఫాను ప్రభావంతో పెద్దఎత్తున వీచిన ఈదురు గాలులు, రాజంపేట డివిజన్‌లోని రాజంపేట నియోజకవర్గంలో 1344 ఎకరాల్లో అరటి తోటలు ధ్వంసమయ్యాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో 1250 ఎకరాల్లో అరటి తోటలు పెద్దఎత్తున దెబ్బతినగా ఒక్క పుల్లంపేట మండలంలోనే 1326 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు రాజంపేట ఉద్యానవనశాఖ అధికారి సురేష్‌రెడ్డి తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 2767 ఎకరాల్లో పంటనష్టం



జరిగింది. మొత్తం 2 నియోజకవర్గాల్లో 4153 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. అరటి పంటకు 40.49 కోట్లు నష్టం వాటిల్లినట్లు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నియోజకవర్గంలో పంటనష్టం గురించి జిల్లా కలెక్టర్ గిరీషాకు వివరించారు. రాజంపేట నియోజకవర్గంలో పెద్దఎత్తున అరటి పంటలు ధ్వంసమైనా మేడావారిపల్లె, కొత్తపల్లె, ఆకేపాడు, కొమ్మివారిపల్లె గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు పర్యటించారు. ప్రభుత్వం ఎకరాకు 10 వేలు మాత్రమే ఆర్థికసాయం అందిస్తుందని, ఈ మొత్తాన్ని 30 వేలకు పెంచితే తప్ప అరటి రైతులు గట్టెక్కలేరని పేర్కొన్నారు.

మరోవైపు తుఫాను ప్రభావంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని గుంజననది పొంగి ప్రవహిస్తోంది. రాజంపేట నియోజకవరగ ంలో పింఛా ప్రాజెక్టు నుంచి 1235 క్యూసెక్కుల వరదనీటిని చెయ్యేరు నదిలోకి విడుదల చేశారు.



# ఆగని వర్షం - అంతటా కష్టం నానిన గింజలు - కూలిన ఆశలు

## భారీ వర్షంతో ఏకమైన వాగులు, దారులు తీర గ్రామాల్లో పునరావాస కేంద్రాలు

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ.** మిచౌంగ్ తుఫాను మంగళవారం సాయింత్రానికి తీరాన్ని దాటింది. ఈలోగా గడిచిన 36 గంటలలో ప్రళయాన్ని సృష్టించింది. జోరు వర్షంతో వాగులు దారులు ఏకమయ్యాయి. గుమ్మం దిగితే బయటకి వెళ్ళే దారేలేదు. పరిస్థితి ఆగమ్యగోచరం కొయ్యని వరికి ఇక గ్యారెంటీలేదు. నీరు లాగేసరికి గింజలు, గడ్డి కూడా కుళ్లిపోతాయి. గట్టుకొచ్చిన ధాన్యానికి గండం గడిచింది. ఇక చేలో మిగిలిన వరి బాతుల పరమే. రెండు జిల్లాల్లోను ఇంకా 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వబ్బిడికావల్సి వుంది. ఏలూరు, పశ్చిమ జిల్లాలలో అత్యధికంగా కృష్ణా పరివాహక ప్రాంతంలోను, పశ్చిమలో బంగాళాఖాతం పరివాహక ప్రాంత మండలాలలోను అత్యధిక వర్షపాతం నమోదయ్యింది. కొల్లేరు సమీపంలోని ఆకివీడులో గడిచిన 24 గంటలలో 250 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. సగటున గంటకు సెంటిమీటరు వర్షం కురిసింది. కాళ్ళ, ఉండి, భీమవరం, మొగల్తూరు, నరసాపురం, ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయింత్రానికి ఈ మండలాల్లో 20 సెంటిమీటర్ల పైగా వర్షపాతం నమోదు కావడం విశేషం. ఈ ఏడాదిలో ఇదే అత్యధికం. జూన్ నెల నుండి డిశెంబర్ నెల వరకు వర్షం మొఖం చాటేసింది తీరా వరి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం రైతు పాలిట శాపంగా మారింది. ఏలూరు జిల్లాలో ఇంతవరకు 261 రైతు భరోసా కేంద్రాల నుండి రూ. 225 కోట్ల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. పశ్చిమ గోదావరిలో ఇంతవరకు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తుఫాను తీవ్రత ఎక్కువ కావడంతో నరసాపురం, మొగల్తూరు, భీమవరం,ఆకివీడు మండలాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొగల్తూరు మండలంలో 7, నరసాపురం మండలంలో 5 పునరావాస కేంద్రాలను తెరిచారు. జిల్లాల్లో 9 మండలాల్లో 24 పునరావాస కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఏలూరు జిల్లాల్లో జంగారెడ్డిగుడెం, జీలుగుమిల్లి, ముదినేపల్లి, మండవల్లి తదితర మండలాల్లో వరి పంట దారుణంగా నష్టపోయింది. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ భీమడోలు, పెదపాడు మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ఏలూరు జనరల్ ఆస్పత్రిలోకి ముంపునీరు చేరడంతో సత్వర చర్యలు చేపట్టారు. తుఫాను పరిస్థితిని పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా కె. కన్నబాబును నియమించింది. ఆయన తీర గ్రామాల్లోను, ఆచంట మండలాల్లోను విస్తృతంగా పర్యటించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఆర్డీఓ అంబరీష్ ఆయన వెంట పాల్గొన్నారు.

తుఫాను తీరం దాటే సమయంలో జిల్లాలోని వీరవాసరం మండలంలోని టోర్నడో సుడిగాలి మీద పడడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల కరెంటు స్తంబాలు, రేకుల షెడ్లు నేలకూలాయి. ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో ఎవరు బయటకు రాలేదు. దీంతో ప్రాణనష్టం వాటిల్లలేదు. ఉమ్మడి పశ్చిమలో 48 మండలాలలోను తఫాను తీవ్రత ఎక్కువుగా కనబడింది. గతంలో తుఫానులు వచ్చిన ఏదో ప్రాంతానికి పరిమితం అయ్యేది. అయితే ఈసారి అత్యధిక జిల్లాలపై తుఫాను ప్రభావం పడింది. పనల మీద వున్న చేలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దువ్వ, వరిగేడు, బల్లిపాడు మండలాల్లో పర్యటించారు. ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇప్పటికే 880 కోట్లు జమచేయడం జరిగిందన్నారు. మరో 2 వేల మంది రైతులకు రెండు రోజుల్లో 200 కోట్లు జమ చేయగలమని తెలిపారు.

# సామాజిక సాధికారత బస్సు యాత్ర నిర్వహించే అర్హత వైఎస్సార్సీకి లేదు

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు ధ్వజం

**అనంతపురం, డిసెంబర్ 05 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరుకే పేదల ప్రభుత్వమని బడుగు వర్గాలకు చేసిందేమీ లేదని, ప్రస్తుతం సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించే అర్హత వైసీపీ వారికి లేదని ఈ యాత్ర వైసీపీ నయవంచక యాత్ర అని, దగాకోరుల దండయాత్ర అని, మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సామాజిక సాధికారత బస్సు యాత్రను నిర్వహించే అర్హత లేదని, వైసీపీ పేరుకే పేదల ప్రభుత్వం అని ఇది రెడ్ల రాజ్యమని అందులో నలుగురు రెడ్లది కీలకంగా జరుగుతోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సామాజిక సాధికారత బస్సు యాత్రను నిర్వహించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిన మేలు ఏమీ లేదని పేరుకు మాత్రమే బడుగుల ప్రభుత్వమని ఆయన ఆక్రోశం వెల్లగక్కారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు దద్దమ్మలుగా తయారయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్న బిసి మంత్రి వేణుగోపాల కృష్ణ, మాజీ టిటిడి బోర్డు మెంబర్ సుబ్బారెడ్డికి కాళ్లు మొక్కారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుర్చీలో కూర్చుంటే వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నారాయణస్వామి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పక్కన చేతులు కట్టుకుని కూర్చుంటారని, ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీ మంత్రులు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఊడిగం చేస్తున్నారని ఆయన ఆరో పించారు. వైసీపీ ప్రభుత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఏమీ జరగలేదని ఆలోచించాలన్నారు. వైసీపీలో ఉన్న ఎస్సీ, బిసి, ఎస్టీ నాయకులు మొనగాళ్లమంటూ బస్సు యాత్రలు చేస్తున్నారని నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఆయా వర్గాలకు ఏమి జరగలేదని బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రక్షణ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో 74 మంది బిసిలను కిరాతకంగా హత్య చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిందేమీ లేదన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గత నాలుగున్నరేళ్ల కాలంలో ఎస్టీలకు ఎన్ని భూములు కొనిచ్చారు, ఎంత మందికి పంచి ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు. వివిధ సంక్షేమ కార్పోరేషన్ల ద్వారా అభివృద్దే జరగలేదన్నారు. పేరుకే కార్పోరేషన్ల ఏర్పాటు చేశారని, అందులో కూర్చునే కుర్చీలు కూడా లేవన్నారు. ఈ పరిస్థితుల్లో




ఎంసిఆర్‌డి వారి రిపోర్టు ప్రకారం 2020 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రలో దళితులపై దాడులు పెరిగినట్లు తెలిపారు. 2020లో 1950 జరిగితే 2022లో 2315 దాడులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మహిళలపై జరిగిన దాడుల్లో కూడా ఏపిలో ఎక్కువని, 169 రేటింగ్ ఉందని ఆయన గుర్తు చేశారు. రాయదుర్గంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిపై స్థానిక నాయకులే అసంతృప్తితో ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు ఆయన కూడా చేసిందేమీ లేదని కాలవ ధ్వజమెత్తారు.

# బలీయమైన ఆర్థిక శక్తిగా భారత్

## -దేశ ఆర్థిక వ్యవస్థపై చర్చలో విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు

**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** ప్రపంచంలో భారతదేశం బలీయమైన ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతోందని వైఎస్సార్సీపీ సభ్యులు వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అత్యధిక జిడిపి కలిగిన దేశాలలో 10వ స్థానంలో ఉన్న భారత్ పదేళ్ళ వ్యవధిలో 5వ స్థానానికి చేరిందని అన్నారు వచ్చే అయిదేళ్ళలో భారత్ 5ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించి ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక స్థితిగదులు అన్న అంశంపై మంగళవారం రాజ్యసభలో జరిగిన స్వల్ప వ్యవధి చర్చలో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి.. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు యావత్తు మందకొడిగా కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు పోతోందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది మన జిడిపి భారీగా పెరిగి 7.2 శాతంగా నమోదైంది ఆవిర్భవిసు్తన్న ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే ఇది రెండు రెట్లు ఎక్కువ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం రెండవ క్వార్టర్లో దేశ జిడిపి 7.6శాతం వృద్ధితో మార్కెట్ అంచనాలను మించిపోయిందని అన్నారు. పన్నుల వసూళ్ళలో గణనీయమైన వృద్ధి... పన్నులు నానాటికి సాధిసు్తన్న గణనీయమైన వృద్ధి భారత్ ఆర్థిక పురోగతికి ఇంధనంలా మారింది పదేళ్ళలో ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 160శాతం పెరిగాయి 2013-14 మధ్య 6.4 లక్షల కోట్ల రూపాయలు ఉన్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2022-23 నాటికి 16.6లక్షల కోట్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో పన్నుల వసూళ్ళు 18శాతం పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో జిఎస్టి వసూళ్ళు 13.3లక్షల కోట్లు అంటే సగటున 1.66లక్షల కోట్లు జిఎస్టీ వసూళ్ళు జరుగుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 12శాతం పెరిగింది. పన్నులు పెద్దగా పెంచకుండానే ఇంత భారీగా పన్నులు వసూళ్ళు జరగడం వెనుక ప్రభుత్వం సామర్థ్యం పనితీరు స్పష్టం అవుతున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. డిజిటల్ చెలి ్లంపల్లో రికార్డులు... డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రదేశాలను అధిగమించి భారత్ దూసుకుపోతోంది 2022 లో దేశంలో 89మిలియన్ల డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అనుసరిస్తున్న అన్ని దేశాలను కలుపుకున్నా భారత్ లో జరిగినన్ని డిజిటల్ లావాదేవీలు జరగలేదు అంటే ప్రపంచ దేశాలలో జరిగిన రియల్ టైం పేమెంట్లలో సగానికి పైగా భారత్‌లోనే జరిగాయిని పేర్కొన్నారు. పడిపోతున్న రూపాయి మారకం విలువ దేశ ఆర్థిక రంగం శరవేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో డాలర్ తో రూపాయి మారకం విలువ కూడా అంతే వేగంగా పడిపోవడం పట్ల విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.



2022 లో ఆసియా కరెన్సీలలోకెల్లా మారకం విలువలో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన కరెన్సీ రూపాయి మారకం విలువ 80 రూపాయలు దాటేసింది ప్రస్తుతం ఒక డాలర్‌కు రాపాయి విలువ 83రూపాయల 40పైసలకు చేరిందని అన్నారు. గడిచిన అయిదేళ్ళుగా రూపాయి మారకం విలువ ఇలా క్షీణిస్తూనే ఉంది ముడి సరుకులు ఆయిల్ దిగుమతులపై భారత్ భారీగా ఆధారపడినందకు దీనీ ప్రభావం దేశంలోని ఉత్పాదక రంగంపై తీ ్రవంగా పడిందని అన్నారు. రూపాయి మారక విలువ క్షీణత ప్రభావంతో ఉత్పాదక రంగం తీవ్ర ఒడిదుకులను ఎదుర్కోంటోంది రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం రూపాయి మారక విలువ ే్తో ద్రవ్యోల్బణం 15బేసిస్ పాయింట్లు పెరిగి సామాన్యుడిపై మరింత భారం పడింది.



# కొండెవరంలో సుడిగాలి భీభత్సం - సుమారు 40 పైగా ఇళ్లకు ఎగిరిపోయిన పై కప్పులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన ఈదురు గాలులు కారణంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత ్తపల్లి మండలం కొండెవరం ఇందిరా కాలనీలో సుమారు 30 పెంకుటిళ్ళకు పైగా పై కప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరగడంతో విద్యుత్తుకు అంతరాయం కల్గింది. దీంతో సుమారు 40 కుటుంబాలకు పైగా నిరాశ్రయులు అయ్యారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో పాటు సుడిగాలి చెలరేగడంతో పెంకిటిళ్ళ పైకప్పులు గాలిలోకి లేచిపోవడంతో పాటు నేలరాలాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామానికి భయ కంపితులమై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ ్ల మీదకు పరుగులు తీశామన్నారు. చిన్నపిల్లలు , వృద్ధులతో పాటు ఇళ్లలోంచి బయటపడటానికి అవస్థలు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహసీల్దార్ జివిఎస్ ప్రసాద్‌ను వివరణ కోరగా పై కప్పులో నేలరాలి దెబ్బతిన్న ఇళు ్ల, నిరాశ్రయులైన కుటుంబాల గణన జరుగుతుందని తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు 175 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

**రేణిగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ సూచనల మేరకు అర్బన్ సీఐ సుబ్బారెడ్డి తమ సిబ్బందితో వలపన్ని మంగళవారం నలుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని వారి వద్ద 175 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం దిండికల్ జిల్లాకు చెందిన గురునాథం(37), మయకాలై(57), తేనె జిల్లాకు చెందిన పాలిస్వామి(57), కరుణానిధి(55)లు ఇళ్ళలో ఎవరూ లేని సమయం చూసుకుని దొంగతనాలు చేసేవారన్నారు. వీరిపై ఇతర రాష్ట్రాల్లో కూడా కేసులు నమోదయ్యాయన్నారు. వీరు నలుగురు పాత నేరస్తులుగా తెలిపారు. గత సంవత్సరం డిసెంబరు 16వ తేదీ రాత్రి మయకాలై, పాలిస్వాములు రేణిగుంట మండలం అన్నసంపల్లిలో ఓ ఇంటికి సంబంధించిన మెయిన్ డోర్ లాక్ పగులగొట్టి బీరువా తాళాలు విరగొట్టి బీరువాలో ఉన్న 27 గ్రాముల బంగారు నగలను తస్కరించారు. మరల ఈ ఇద్దరు నేరస్తులు గత సంవత్సరం డిసెంబరు నెల 27వ తేదీ రాత్రి రేణిగుంట పాంచాలి నగర్‌లో 72 గ్రాముల బంగారు నగలను అపహరించారు. ఈ క్రమంలోనే గత నె 7వ తేదీఅర్ధరాత్రి గురునాథం, పాలిస్వామి, మయకాలై, కరుణానిధి, నలుగురు కలసి వెదల చెరువు గ్రామంలోని ఓ ఇంట్లోకి ప్రవేశించి 76 గ్రాముల బంగారు నగలను అపహరించారన్నారు. ఈ మూడు దొంగతనాలపై రేణిగుంట అర్బన్ స్టేషన్‌లోకేసులు నమోదయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరి ఆచూకి తెలుసుకోవడం కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు వేగవంతం చేశామన్నారు. ఈ క్రమంలో వీరిని మంగళవారం ఉదయం రమణ విలాస్ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకుని వారు దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుందామన్నారు.

ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన స్టేషన్ రైటర్ కృష్ణమూర్తి , సిబ్బంది బారుషా, రాజశేఖర్, సోము, సూర్యనారాయణ, గోపాల్‌రెడ్డి, షణ్ముగం, శ్రీనివాసులు, గౌరిలను అభినందిస్తూ వీరికి రివార్డుల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

## - పంటలను పరిశీలించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కొత్తపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట చేతికొచ్చిన పంట తుఫాన్ ప్రభావంతో కురుసు్తన్న వర్షాలకు నీటి పాలై రైతులు తీవ్రంగా నష్టపోయారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్త ్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం శివారు చిన్నగూళ్ళపాలెంలో నేలకొరిగిన పంట పొలాలను మంగళవారం ఆయన పార్టీ్ట శ్రేణులతో కలిసి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాటా ్లడుతూ ముందు నుంచి తుఫాను హెచ్చరికలు ఉన్నా రైతులను అ ప్రమత్తం చేయడంలోనూ, పండిన పంట కొనుగోలు చేయడంలోనూ జగన్ ప్రభుత్వం నిద్రమత్తులో ఉందన్నారు. దీంతో తుఫాను ప్రభావంతో రైతులు నిండా మునిగిపోయారన్నారు. కోతకు రాని పంటలు రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంట పూర్తి ్తగా దెబ్బతిన్నాయని రైతులు పూర్తిగా నష్టపోయారని వాపోయారు. అలాగే అరటి, తమలపాకు తదితర ఉద్యాన పంటలు కూడా ఈ తుఫానుకి దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే కొంతమేర ఉపయోగం ఉండేదన్నారు.

తక్షణమే ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా, తేమతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని మద్ ్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సత్యానందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎడతెరపిలేని వర్షంతో నిలిచిన బొగ్గుఉత్పత్తి

## - నిర్విరామంగా కురుస్తున్న వర్షంతో ఉపరితలగనుల్లోకి భారీగా నీరు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగిందనే చెప్పొచ్చు. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ఉపరితలగనిలోకి భారీగా నిరుచేరడంతో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. బొగ్గు ఉత్పత్తితోపాటు మట్టితొలగింపు (ఓబీ) పనులు సైతం ఆగిపోయాయి. ఉపరితలగనిలో షిఫ్టుకు 3వేల టన్నుల బొగ్గుఉత్పత్తి జరగాల్సి ఉన్న నేపథ్యంలో వర్షం కారణంగా మూడు షిఫ్టుల్లో బొగ్గు ఉత్పత్తి పనులను నిలిచిపోవడంతో సుమారు 10వేల టన్నుల బొగ్గుఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగింది. అంతే కాదు బొగ్గు ఉత్పత్తికి సంబందించి ముందుగా ఉపరితలగనిలో మట్టితొలగింపు (ఓవర్ బర్డెన్) పనులు జరగాల్సి ఉంటుంది. షిఫ్టుకు 11వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉంటుంది. వర్షం ఎడతెరపిలేకుండా కురుస్తుండటంతో మూడు షిఫ్టుల్లో సుమారు 35వేల క్యూబిక్ మీటర్ల మట్టితొలగింపు పనులు నిలిచిపోయాయి. బుధవారం సైతం వర్షం కొనసాగితే ఉపరితలగనిలోకి భారీగా నీరు వచ్చే చేరే అవకాశం ఉన్నందున నీటిని తొలగించి పనులను ప్రారంభించేందుకు మరో రెండు రోజులు పనులకు ఆటంకం కలిగే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో సింగరేణికి వర్ష ప్రభావంతో 30వేల మేర



బొగ్గుఉత్పత్తికి, 1లక్ష క్యూబిక్ మీటర్ల మేర మట్టితొలగించే పనులకు ఆటంకం కలిగే అవకాశం లేకపోలేదని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా తుఫాన్ ఎఫెక్ట్‌తో సింగరేణి ఇల్లెందు ఏరియాకు భారీగా నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు. వర్షం ఆగిన వెంటనే అధికారులు ఉపరితలగనిలో నీటిని తొలగించి పనులను వేగవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# పండ్ల తోటలు ధ్వంసం - రూ. 2 కోట్లు నష్టం - తెగిన రహదారులు - విరిగిన చెట్లు

రాజంపేట, డిసెంబర్ 5ప్రభాతవార్త:

గత సోమవారం కురిసిన మీచౌక్ తుఫాన్ వేగవంతంగా ఈదురు గాలులు వీచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు సుమారు 300ల హెక్టార్లలో పండ్ల తోటలు ధ్వంసమయ్యాయి. రెండు కోట్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది. ఈ వరద గాలులకు పెద్దపెద్ద చెట్లు విరిగి రహదారులకు అడ్డంగా పడ్డాయి. దీంతో కొన్ని గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. పరికొన్ని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు తెగిపోయి వర్షపునీటితో వాగులను, వంకలను తలపించాయి. సుమారు 27 గ్రామాలకు పైగా రాజంపేట, కోడూరు ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు విరిగిపడి 24 గంటల పాటు చీకటిని అలుముకున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలకు రహదారి తెగిపోవడం ఒక ఎత్తైయితే విద్యుత్ అంతరాయంతో సెల్ ఫోన్ల కమిషన్ కూడా తీవ్ర అంతరాయం కలిగింది. గత సోమవారం మధ్యాహ్నం నుంచో మంగళవారం సాయంత్రం వరకు చీకట్లో ఉన్న గ్రామాల పరిస్థితి. వరద తాకిడికి దెబ్బతిన్న గ్రామాల వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి లేకుండా పోయాయి. ఇది ఇలా ఉంటే రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో అధిక శాతం రైతులు పండ్ల తోటల సాగుపైనే ఆధారపడతారు. గత ఆరు నెలలు, ఏడాది పాటు రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా పండ్లతోటలను సాగు చేసుకునే రైతులకు తీరా దిగుబడులు ఇచ్చే సమయంలో ప్రకృతి కన్నె ్ర చేసి తుఫాన్ రూపంలో అతి వేగంగా వీచిన ఈదురు గాలులకు పండ్ల తోటలు నెలమట్టమయ్యాయి. దీంతో రైతు పరిస్థితి ముందున్న అప్పుల కంటే మరో రెండింతలు అప్పులు కలవని, ములిగే నక్కపై తాటికాయపడ్డట్లు ధయనీయంగా తయారైంది.

బాధితులను ఆదుకుంటాం : కలెక్టర్

తుఫాన్ వరదలకు దెబ్బతిన్న పండ్ల తోటల రైతులను అన్ని రకాల ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్. గిరీష్ అన్నారు. సోమవారం కురిసిన వర్షాలకు, పెనుగాలులకు దెబ్బతిన్న అరటి, బొప్పాయి, ఆకు తోటలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాజంపేట, రైల్వేకోడూరు రహదారుల్లో సుడిగాలి పర్యటన చేశారు. దెబ్బతిన్న పండ ్ల తోటలను , పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను, దెబ్బతిన్న గ్రామీణ రహదారులను పరిశీలించారు. మీచౌక్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులకు, ప్రజలకు అన్ని రకాల ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈయనతో పాటు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఆర్డీవో రామ క్రిష్ణారెడ్డి, అన్ని శాఖల అధికారులు కలెక్టర్ సుడిగాలి పర్యటనలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు సహాయం



గజపతినగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ప్రీ స్కూల్ పిల్లలకు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ మంగళవారం వారికి అవసరమైన బ్యాగులు, కుర్చీలు, వాటర్ బాటిల్స్, స్నాక్స్‌ను వితరణ అందజేశారు. ఇక్కడ అంగన్వాడీ కార్యకర్త సుభాషిణి చేతికి ఈ ఐటమ్స్ అన్నింటినీ సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంత్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు అంగన్వాడీ స్కూల్‌లో ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకోవాలని, అదేవిధంగా వారు చదువుకోవడానికి ఉపయోగపడేలా బ్యాగులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు స్ఫూర్తి దాయకమని కేంద్రం కార్యకర్త సుభాషిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు తాతినాయుడు, రామునాయుడు, ఆషిక్, మహిళ పోలీసు రేణుక, అంగన్వాడీ సహాయకురాలు రాధ పిల్లలు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫాన్‌తో నీట మునిగిన వరి పంట

కురుపాం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురుపాం నియోజకవర్గంలో గల గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో నేలకొరిగిన వరి పంట పూర్తిగా తడిచి రైతు పూర్తిగా నష్ట పోయారు. కురుపాం మండల గుమ్మ గ్రామానికి చెందిన నిమ్మక రాములు పొలంలో కోతకోసి నూర్పుకు సిద్దంగా ఉన్న వరిపంట నీట మునగడంతో లబోదిబోముంటున్న గిరిజన రైతు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## ఆండ్ర జలాశయాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



మెంటాడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలో ఉన్న ఆండ్ర జలాశాయన్ని అసిస్టెంట్ కలెక్టర సహరత్ వెంకట్ త్రివినాగ్, మండల తహ శీల్దార్ రామకృష్ణ మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో జలా శయ సిబ్బందితో నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. జలాశయం సామర్థ్యం ఇంట్లో అవుట్ ఫ్లో వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ కలెక్టర్ పరిస్థితులు బట్టి అలెర్ట్‌గా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.

## పాచిపెంట మండంలో జిల్లా కలెక్టర్ పర్యటన

పాచిపెంట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పాచిపెంట మండలంపై తుఫాన్ ప్రభావం చూపిస్తోంది సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ పాచిపెంట మండలాన్ని మంగళవారం పర్యటించారు. మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్: రూమ్ ఏర్పాటుపై ఆరా తీశారు. మండల వివిధశాఖాధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, ఎంఇఒ జోగారావు, సబ్ ఇన్స్పెక్టర్ పక్రుద్దీన్, ఐసిడిఎస్పిఒ అనంతలక్ష్మి, విద్యుత్‌శాఖ, అలాగే మరికొన్ని శాఖల అధికారులతో తుఫాన్ ఎఫెక్ట్ విశదీకరించారు. గతంలో ఆయన అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్ తెలియజేసిన సలహాలు సూచనలు అమలు చేశారా లేదన్నది ప్రశ్నించారు. కలెక్టర్‌తో అధికారులు ఈ విధంగా చెపాపరు. మండలంలో 212 తాగునీటి బ్యాంకులను క్లోరినేషన్ చేయించి తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. పెద్దగెడ్డ జలాశయంలో రెండు రోజులు పాటు ఏ ఒక్క మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళ కూడదని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కేసలి, కొటికిపెంట గ్రామాల్లో దండోర వేచించినట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జనసరేటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విపత్తుల పరిస్థితి సమయంలో ఇద్దరు గత ఈతగాళ్లను అవసరమైన మేరకు ఏర్పాటు చేశామని తెలిపారు. భూతాల ప్రసాదు, మోసూరు చిన్నారావు, ఎ ర్రగడ సురేష్‌లను, ఈతగాలని ఏర్పాటు చేయమని తెలిపారు. పక్కా గృహాలు నిర్మిస్తున్న లబ్దిదారులకు సిమ్మెంటు జాగ్రత్త పరుచుకోవాలని హౌసింగ్ సిబ్బందితో సూచనలు ఇప్పించినట్లు చెప్పారు. బ్లీచింగ్ సిద్దం చేశామని తెలిపారు. పశువైద్యశాఖ అధికారులను అందుబాటులో ఉంటామని తెలిపారు. పశువులు ప్రాణం నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులు ప్రాణం నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు. అధికారులు చెప్పిన విషయాలన్నీ విని ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ పెద్దగెడ్డ జలాశయంలో నీటి మట్టం గురించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులును అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, ఎస్.ఐ పక్రుద్దీన్ ఆయనతో పాటు మండలంలో పర్యటించారు. మీరంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉన్నాం : జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి

భారీ తుఫాన్‌ను ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందని, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసి అన్ని రకాల జాగ్రత్త చర్యలను తీసుకున్నారని ఆయన వెల్లడించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ నిరంతరం అధకారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావాన్ని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తీర ప్రాంతంలో హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా ఎటువంటి పరిస్థితి తలెత్తిన ఎదుర్కొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ దళాలను సిద్దంగా ఉంచారని తెలిపారు. వాతావరణశాఖ సూచనల బట్టి మిచాంగ్ తుఫాన్ ప్రభావం విజయనగరం జిల్లాపై పెద్దగా ఉండే అవకాశం లేదన్నారు. అయితే భారీ వర్షాలు పడవచ్చన్న సూచనలు మాత్రం ఉన్నాయని, కోతకు వచ్చిన వరి పంట నష్టపోయే అవకాశం ఉందని చెబుతూ రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లోనైనా కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, పార్టీ నాయకుడు అంబళ్ళ శ్రీరాములు నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పక్కాగా తయారుచేయాలి



### టిడిపి పోల్ మేనేజ్‌మెంటు కో-ఆర్డినేటర్ రవిశేఖర్

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలను పక్కాగా తయారు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి సీనియర్ నాయకుడు, నెల్లిమర్ల నియోజక వర్గ పోల్‌మేనేజ్‌మెంటు కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూకరాజుకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పలు రాజకీయ పక్షాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవిశేఖర్ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా జాబితా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. దాదాపు నివాస ప్రాంతాలకు దగ్గరలోనే పోలింగ్ కేంద్రం ఉండేలాచర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మేరకు ఇఆర్ఒ నూకరాజుకు రవిశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), తహసీల్దార్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీలోని ఖాళీగా ఉన్న 7 వలంటీర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు నగరపంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జరజాపుపేట వార్డు సచివాలయం -1 లో 1, మొయిద జంక్షన్ సచివాలయం 1లో 1, అగురువీధి సచివాలయంలో 3, ఇందిరాకాలనీ సచివాలయంలో 1, గాంధీనగర్ కాలనీ సచివాలయంలో 1 ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 7వ తేదీ నుంచి 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులకు 14న మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని, ఎంపికయిన వారికి 15న నియామక పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

సీతంపేట,డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపీవో రంగలక్ష్మి తెలిపారు. మంగళవారం అంగన్‌వాడీ ఖాళీలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. మినీ అంగన్‌వాడీ కార్యకర్త 5,హెల్పర్ 7 పోస్టులకు సంబంధించి ధరఖాస్తులను చేసుకోవొచ్చునన్నారు. ఈ పోస్టులకు ఈనెల 6తేది నుండి 14వతేది వరకు ధరఖాస్తులు చేసుకోవొచ్చునని ఆమె పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జాకీలు పెట్టి లేపినా బాబు లేవడు...!

విజయనగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి




వచ్చే ఏడాది జరుగుతున్న ఎన్నికల్లో అధికారం మళ్ళీ తమదేనని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ పనైపోయిందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీని, చంద్రబాబుని పైకి లేపాలని ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని జాకీలు పెట్టి అధికారంలోకి తేవాలని ప్రయత్నించినా అస్సలు ఉపయోగం లేదని స్పష్టం చేశారు. సీఎం జగన్ నేతృత్వంలో 2024 ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలపై అవగాహన కల్పించాలి

### నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త



వార్డుల్లో క్రీడాసక్తి ఉన్న వారిని, క్రీడాకారులకు 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీల పై అవగాహన కల్పించి వారి పేర్లను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలని నగరపంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. తన కార్యాలయంలో వార్డు ఎమినిటీస్ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఈ పోటీల్లో క్రీడాకారులు అందరూ శత శాతం పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆటలను చూసే వారి పేర్లను కూడా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి వార్డు వలంటీర్ల ద్వారా ఇకెవైసి చేయించాలని అన్నారు. జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. తుఫాన్ దృష్ట్యా ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. ముంపుకు గురైన వారికి, నష్టపోయిన వారికి సహాయకార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని కమీషనర్ ఆదేశించారు. తాగు నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి , వార్డు సచివాలయ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతోనే ప్రయోజనం ఎక్కువ



### భూసార పరీక్ష కేంద్రం ఎడిఎ భానులత

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త

వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల కన్నా సేంద్రియ ఎరువుల వల్లనే ప్రయోజనం ఎక్కువ అని విజయనగరం భూసార పరీక్ష కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ భానులత సూచించారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రసాయన ఎరువులను విచక్షణా రహితంగా వినియోగించడం వల్ల నేల పాడవుతుందని ఈ విషయాన్ని రైతులు గమనించాలని అన్నారు. దీని ఫలితంగా దిగుబడులు తగ్గుతాయని అన్నారు. భూసార పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి రైతు తెలుసుకోవాలని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులను కూడా రైతులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయాధికారి ఎం.సింహాచలం, వ్యవసాయ విస్తరణాధికారి పి.జగనా ్నధరావు, నాగరాజు,మహేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు కారుకొండ శ్యామ్‌కుమార్‌యాదవ్,పంచాయితీ కార్యదర్శి అనూష రైతులు పాల్గొన్నారు.

## సూర్యపీఠంలో విశేష పూజలు

పార్వతీపురం, డిసెంబరు 5 ప్రభాతవార్త



కారీ ్తక మాసం సందర్భంగా బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటినరహరి శాస్త్రి ఆద్వర్యంలో స్థానిక రాయగడ రోడ్‌లో ఉన్న సూర్యపీఠంలోవిశేష పూజలను నిర్వహించారు. శ్రీ సూర్య పీఠంలో సూర్యనమ స్కారములు, సౌర హోమం సుదర్శన హోమం, ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం, మిత్ర రవి సూర్యభాను ఖగ పూష హిరణ్య గర్భ మరీచి ఆదిత్య సావిత్ర అర్క భాస్కర దేవతలకు పూజలు జరిగాయి. నవనాగ అర్చన నవగ్రహ హోమాలు, విశ్వశాంతి మంత్ర హోమాలు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో జరిగాయి. వేమకోటి వివేకానంద టి.ఆర్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావంతో వరి పంటకు నష్టం

శృంగవరపు కోట, డిసెంబరు 5 ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో వరి పంటకు నష్టం ఏర్పడింది. సోమవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో మండలంలోని వినాయకపల్లి, తలారి , వెంకటరమణపేట తదితర గ్రామాల్లో కొంత వరకు వరి పంట నీట మునిగింది అయితే వర్షం నేపథ్యంలోకోసిన పంటను రైతులు పొలాల్లో చిన్నచిన్న కుప్పలుగా వేసుకున ్నప్పటికీ కురుస్తున్న భారీ వర్షానికి పొలాల్లో నీరు చేరుతుంది. దీంతో వరి పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్ని ఎకరాల వరకు వరి పంటకు నష్టం వాటిల్లిందో అంచనా వేయాల్సి ఉంది. మరో 24 గంటల వరకు తుఫాన్ హెచ్చరికలు ఉండడంతో కొందరు రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. మరో విషయమేమిటంటే తుఫాన్‌కు ముందే మండలంలోని చాలా వరకు రైతులు వరి కోతలు పూర్తి చేసుకున్నట్లు సమాచారం.

## నూతన భూ హక్కు చట్టాలన్ని ఉపసంహరించుకోవాలి



శృంగవరపు కోట, డిసెంబరు 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని (ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022) తక్షణం ఉపసంహరించుకోవాలని శృంగవరపుకోట బార్ అసోసియేషన్ న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. విజయనగరం జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎస్.కోట బార్‌అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న టైటిలింగ్ యాక్ట్‌ను నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లు సత్యాజీ, డబ్ల్యు ఎస్.శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోగం ఉండబోదన్నారు. సామాన్యులకు అన్యాయం జరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్దంగా తీసుకువచ్చిన ఈ చట్ట ంలో స్థానిక సివిల్ కోర్టులకు విచారణ పరిధి (జ్యూరిడిక్షన్') లేకుండా చేశారని అన్నారు. కేవలం టైటిలింగ్ అధికారులకే అధికారం కట్టబెట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ల్యాండ్ టైటిలింగ్ అధికారులపై రాజకీయ జోక్యం ఉండే అవకాశం ఉండవచ్చని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సుళబంగా వేగంగా కేసులు పరిష్కారం చేయాలని భావిస్తే కోర్టులను పెంచి, సిబ్బందినినియమించాలని డిమాండ్ చేశారు. సివిల్ కోర్టులు చేయాల్సిన పనిని ల్యాండ్ టైటిలింగ్ అధికారులకు అప్పజెప్పడం ద్వారా పేదలకు మేలు కన్నా నష్టమే ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఆందోలన వ్యక్తంచేశారు. ల్యాండ్‌టైటిలింగ్ అధికారులకు ఇచ్చిన తీర్పుపై హైకోర్టుకు మాత్రమే వెళ్లే అవకాశం ఉందని అన్నారు. సామాన్యులు వ్యయ ప్రయాసలకు పడి హైకోర్టుకు వెళ్లి న్యాయం పొందడం కష్టతరంగా మారుతుందని అన్నారు. డబ్బులేని కారణంగా హైకోర్టులకు వెళ్లలేక సామాన్యులకున్యాయం అందని ద్రాక్షగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే టైటిలింగ్ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలని, లేదంటే రాష్ట్రంలోని న్యాయవాదులంతా కలిసే పోరాడుతామని హెచ్చరించారు. బుధవారం కూడా కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జి.సూరిదేముడు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు జి.చిట్టిబాబు, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బి.వెంకటరావు, బొబ్బిలి రామకృష్ణ, పిడిది రామకృష్ణ, బోని శివశేఖర బాబు తదితరులు పాల్గొన్నారు

## రెండుచోట్ల ఉన్న ఓట్లను తొలగిస్తాం



సీతంపేట,డిసెంబర్ 5 ప్రభాతవార్త

రెండు చోట్ల ఓటుహక్కు కలిగి ఉన్నవారి ఓట్లను తొలగించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ పీవో, ఇఆర్ఓ అన్నారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతు చని పోయిన వారి ఓట్లను ఇప్పటికే తొలగించామని, ఇంకా ఏమైన ఉంటే వాటిని కూడ తొలగిస్తామన్నారు. ఇంకా కొత్తగా ఎవరైనా ఓటు నమోదు చేసుకోదలచిన వారు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారి ఓట్లపై విచారణ చేపట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తహశీల్దార్ నర్సింహమూర్తి, పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ, డిటి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## వైఎస్ఆర్ భీమా సొమ్ము అందజేత



నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న వైఎస్ఆర్ భీమా పేదలకు ఆర్థికంగా అండగా ఉంటుందని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట కు చెందిన బూడి సత్యనారాయణ ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబీకులకు మంజూరైన వైఎస్ఆర్ భీమా తొలి విడత సొమ్ము పది వేల రూపాయిలను మృతుని భార్య పద్మకు మంగళవారం తన చేతుల మీదుగా రామారావు అందజేశారు. మిగిలిన 90 వేల రూపాయిల బ్యాంకులో జమ అవుతాయని అన్నారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని, మనో ధైర్యంతోఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకుడు తుమ్మ నారాయణమూర్తి, మృతుని తండ్రి బూడి సూర్యనారాయణ, సచివాలయ సంక్షేమ కార్యదర్శి లావేటి రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నదిలో వృద్దురాలి మృతదేహం



మక్కువ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని లోవరకండి గ్రామానికి చెందిన ఒప్పంగి పార్వతమ్మ (74) అనే వృద్దురాలు డి.సిర్లం గ్రామ సమీపంలో గోముఖీ నదిలో చనిపోయినట్లుగా స్థానిక ఉలు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్.ఐ పైడిరాజు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తేలికపాటి వర్షాలతో సరిపెట్టిన తుఫాన్

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలోని తుఫాన్ ప్రభావం అంతంత మాత్రంగానే కనిపించింది. తుఫాన్ కారణంగా సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం రాత్రి వరకు కారు మబ్బులతో ఆకాశం మేఘవృతమై తేలికపాటి చిరు జల్లులు కురిశాయి. నిరంతరం కురిసిన తేలికపాటి వర్షాలకు మండల కేంద్రంలోని జనసంచారం, స్తంభించుకుపోయింది. తుఫాన్ వల్ల ఎక్కడ ఎలాంటి నష్టం వాటిల్లకపోవడంతో ఇటు ప్రజలు అటు రైతన్నలకు తుఫాన్ ముప్పు తప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## ముందుగానే అప్రమత్తమైన రైతులు



గరివిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

చీరుపల్లి నియోజకవర్గం రైతాంగంపై పడలేదు. ఆశించిన స్థాయిలో వర్షం, కురవలేదు. అలాగే గాలి కూడా అధికంగా లేకపోవడతో రైతులు ఊపిరిపీల్చు కున్నారు. ముందుస్తుగా వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులు అప్రమత్తం చేయడంతో రైతాంగం పండిన వరి పంటకు కోతలు చేపట్టారు. మరికొంతమంది కోతలు చేపట్టకుండా పొలాల్లో ఉంచారు. వరి పంట నీట మునిగే వర ్షం లేదు, పొలాల్లో నీరు చేరటంత చినుకులు పడలేదు. గత రెండు రోజులుగా తేలికపాటి వర్షాలు కురవడంతో వరి పంటకు ఏ మాత్రం నష్టం జరగలేదు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల్లోనూ రైతులు మిచాంగ్ తుఫాన్ ప్రభావం వల్ల నష్ట పోయే పరిస్థితిని ఎదుర్కోలేదు. కొద్దిపాటి చినుకులు వలన చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు చేయకపోగా, కాలువల్లోనీరు ప్రవహించే పరిస్థితి నెలకొంది. గతంలో కంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు ఇప్పటికే నీటి కొరతతనే సాగు చేసుకునే స్థితిని కొనసాగిస్తున్నారు. తేలిక పాటి వర్షాలు రావడంతో వరి రైతుకి ఇబ్బంది కలగలేదు. అయితే అధికారులు రైతులకు అప్రమత్తం చేయడంతో వరి పంట ముందుగా కోతలు చేపట్టి, పొలాల్లో నిల్వ ఉంచి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడ్డారని చెప్పవచ్చు ప్రకృతి కరుణించడంతో రైతు పండిన పంటను నష్ట పడకుండా జాగ్రత్త పరుచుకున్నారని పేర్కొనక తప్పదు.

## తుఫాన్ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి : పివో

మక్కువ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని ప్రత్యేక అధికారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ పర్యటించారు. వాతావరణశాఖ హెచ్చరికల మేరకు వివిధ శాఖలు చేపట్టాల్సిన పనులను అధికారులకు స్పష్టంగా తెలియజేశారు. వరకి కళ్ళాలలో దాన్యం ఉండరాదని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా దాన్యం ఉంటే వ్యవసాయ సహాయకునికి సమాచారం అందించాలని ఆయన కోరారు. వరద అవకాశం ఉన్న చెరువులు, వాగులు, వంకల వద్ద, ప్రమాదకర క్రాసిగ్‌ల వద్ద వాలటీర్లను ఏర్పాటు చేసి ఎవరూ దాటకుండా చూడాలని ఆయన చెప్పారు. రవాణాకు, తాగునీటికి, విద్యుత్‌కు, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ఎటువంటి సమస్య ఏర్పడకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికలు, పరికరాలు ఉండాలని ఆయన ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో పర్యటించి సంబందిత అధికారులు, సిబ్బందతో సమీక్ష జరిపారు. పూర్తి అప్రమత్తంగా ఉండాలని పంటనష్టం, జంతు ప్రాణ నష్టం జరగరాదని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



దత్తిరాజేరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

దత్తిరాజేరు మిచాంగ్ తుఫాన్ కారణంగా నూర్పు అయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జెడిఎ వి.టి.రామారావు అన్నారు. మండలంలోని రామచంద్రపురం రైతుభరోసా కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతుల వద్ద ఉన్న నూర్పు అయిన ధాన్యాన్నిప ట్రక్ సీట్ జనరేట్ చేసి పెదమానాపురం సంతతోట వద్ద వెంకట గాయత్రి రైస్ మిల్లికి దాన్యాన్ని పంపించారు. క్వింటా దాన్యం ధర 2183 రూపాయలు మీ ఖాతాలో జమవుతాయన్నారు. రైతులకు ఎటువంటి నష్టం జరగదన్నారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ మహరాజన్, వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ గ్రామ సహాయకులు రాము రైతులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

గజపతినగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

భారతదేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, ఈ మేరకు దేశ ప్రజలు కూడా విశ్వసిస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో తమ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన వల్లనే రాజస్తాన్, చత్తీస్‌గడ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో బారీ విజయాలు సాధించలిగామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఛై కేతనం ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలు అభ్యున్నతే బిజెపి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అప్పలాచారి, దత్తిరాజేరు మండల అధ్యక్షుడు సింహచలం, జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, జిల్లా ఎస్సీమోర్చ ఉపాధ్యక్షుడు పొగిరి గౌరి, బిజెపి నాయకులు ప్రగడ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.


## తుఫాన్‌పై ముందస్తు చర్యలు

సీతంపేట,డిసెంబర్ 5 ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండల అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. మంగళవారం తుఫాన్ ప్రభావంతో ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో మండల ఎంపిడివో గీతాంజలి, తహశీల్దార్ నర్సింహమూర్తిలు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. గొయిది గ్రామ సమీపంలోని గెడ్డ పాలకొండ-హడ్డుబంగి రహదారి పైకి వచ్చే ప్రమాదం ఉండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా జేసిబితో గెడ్డ పరిసరాల్లో ఉన్న మొక్కలను తొలగించారు. అలాగే మట్టి దిబ్బలను కూడ తొలగించి నీరు నిల్వా ఉండకుండా చర్యలు తీసుకున్నారు. పీవో ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# 'ఫైటర్' నుంచి దీపికా లుక్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా, యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న సాలిడ్‌యాక్షన్ డ్రామా ఫైటర్... అందరికీ తెలిసిందే.. సిద్ధార్థ్ నుంచి పఠాన్ తర్వాత వస్తున్న సినిమా కావటం, హృతిక్‌తో 'వార్' తర్వాత చేస్తున్న రెండో సినిమా కావటంతో ఈచిత్రంపై భారీ హైప్ నెలకొంది.. ఈచిత్రం నుంచి మేకర్స్ సోమవారం హృతిక్‌రోషన్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు మంగళవారం ఈచిత్రంలో




హీరోయిన్ దీపికా పదుకొనే పాత్ర, ఆమె లుక్‌ను రిలీల్ చేశారు.. దీంతో ఆమె కూడ ఇందులో ఓ సోల్జర్‌గా కన్పించనున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.. ఆమె మిన్నీ అనే పాత్రలో కన్పించనున్నట్టు మేకర్స్ రివీల్ చేశారు.. ఇక ఈ అవైటెడ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 25న గ్రాండ్ ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో విడుదల కాబోతోంది. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'పుష్ప-2' తాజా ముచ్చట్లు



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికమందన్న హీరోయిన్‌గా నటిస్తు న్న పాన్‌ఇండియా మూవీ పుష్ప2.. భారీ అంచనాలు నెల కొల్పుతూ ఈచిత్రం షూటింగ్‌ను దర్శకుడు సుకుమార్ శరవేగంగా పూర్తిచేస్తున్నారు. రీసెంట్‌గా ఓ భారీ షెడ్యూల్‌ను మేకర్స్ స్టార్ట్‌చే శారు.. తదుపరి వారం నుంచి పుష్పలో ఓ సాంగ్‌ను మేకర్స్ ప్రారంభించ నున్నారని తెలిసింది. దీంతో ఇప్పటి వరకు సినిమా సుమారు 65 నుంచి 70శాతం మేరకు పూర్తయిందని తెలు స్తోం ది.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుకు మార్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తోంది.

# ప్రభాస్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ లాక్

స్టార్ హీరోస్‌లో ఒకరైన పాన్‌ఇండియా స్టార్, రెబల్‌స్టార్ ప్రభాస్ కూడ ఒకరు.. ఇపుడు ఆయన నుంచి ఈ ఏడాది రెండో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీని తర్వాత ఆయన తదుపరి ప్రాజెక్టులు తెరపైకి రాబోతున్నాయి... ఈచిత్రాన్ని సీతారామం దర్శకుడు హను రాఘవ పూడితో ఓ భారీ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రంపై పలు ఆసక్తికరమైన అప్‌డేట్స్ వస్తున్నాయి... ప్రస్తుతం ఈచిత్రం ప్రీపొడక్షన్ పనులు స్టార్ట్ చేసుకోగా, వచ్చే ఏడాది వేసవి నుంచి షూట్ స్టార్ట్ కానుందనే టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ పేరు లాక్ అయినట్టు తెలిసింది.. విశాల్ చంద్ర శేఖర్‌నే ఈ భారీ ప్రాజెక్టును చేయనున్నారని అంటున్నారు.. పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.



# నాని ఆసక్తికర పోస్ట్..



నాచురల్‌స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం హాయ్ నాన్న.. దర్శకుడు శౌర్యున్ తెరకెక్కిం చారు.. ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయను న్నారు. ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకుఅనుహ్యాస్పందన వచ్చిం ది... సినిమాపైమంచి హైప్‌ను తీసుకొచ్చాయి... తాజాగా ఈచిత్రానికి సంబంధించిన విషయాలను ఆడియెన్స్ కు వెల్లడించేందుకు నాని రెడీ అయ్యా రు.తాజాగా విక్టరీ వెంకటేష్‌తో చిట్‌చాట్ వీడియోను రిలీజ్ చేయగా , మంచి స్పందన అందుకుంది.. వెంకటేష్ షేర్ చేసిన పోస్ట్‌పై నాని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.. మనం ఒకరిని చూస్తూ ఎదిగిన వాళ్లతో కూర్చొని మాట్లాడటం డిఫరెంట్ ఫీలింగ్ అన్నారు.. హాయ్ నాన్న మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.

# సాలిడ్ కాన్ఫిడెన్స్



టాలీవుడ్ యూత్‌స్టార్ నితిన్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరో యిన్‌గా తెరకెక్కిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్.. వక్కంతం శ్రీధర్ తెరకెక్కించారు.. ఆసక్తికరమైన ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు ట్రైలర్ కూడ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరి వీటి తర్వాత మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అయితే ఈ ఈవెంట్‌లో నితిన్‌కి ఈసినిమాపై పూర్తి కాన్ఫి డెన్స్ ఉందనేది తెలుస్తోంది.. హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ నిర్మాణం వహిస్తున్నాయి..




# ఆగస్టు నుంచి 'అఖండ 2' స్టార్ట్!?

క్రియేటివ్, మాస్ సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, నటసింహ నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సంగతి విదితమే.. అప్పటి నుంచి అఖండ2 మూవీ రాబోతున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి.. అయితే ఈ సీక్వెల్ ఎపుడు ప్రారంభం కానుంది , ఎపుడు రిలీజ్ చేస్తారు వంటి విషయాలపై క్లారిటీ ఇప్పటివరకు రాలేదు.. తాజాగా బోయపాటి శ్రీను అఖండ2 స్క్రిప్టు వర్క్‌చేస్తున్నారని వచ్చే ఆగస్టులో ఈసినిమా అధికా రికంగా స్టార్ట్ చేయాలని ప్లాన్‌లో ఉన్నారని తెలిసింది. ఈ కథలో సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్



ఉంటాయని, మెయిన్ కథాంశతమే చాలా కొత్తగా ఉంటుందని తెలిసింది.. బాలయ్య నుంచి మరో వినూత్న సినిమా రాబోతోందని అంటున్నారు. అంతేకాకుండా బోయపాటి మార్క్ యాక్షన్‌సీన్స్, పొలిటికల్ పంచ్‌లు ఈచిత్రంలో భారీగా ఉంటాయని తెలిసింది.. ప్రస్తుతం బాలయ్య, డైరెక్టర్ బాబీతో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా తర్వాత బాలయ్య, దర్శకుడు బోయ పాటి శ్రీను కలయికలో అఖండ2 సినిమా రాబోతోందని టాక్ విన్పిస్తోంది. అధికారికంగా వివరాలు తెలియాల్సి ఉంది.

# చెన్నై వరద బాధితులకు సూర్య సోదరులు ఆర్థికసాయం

తాజాగా తమిళనాట భారీ వర్షాలతో లోతట్టు ప్రాం తాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్న సంగతి తెలిసిందే. కొన్నిచోట్ల ప్రజలు వరదల్లో ఇరుక్కు పోయారు. దీంతో వారి కోసం ఇపుడు కోలీవుడ్ స్టార్ హీరోలు సూర్య, ఆయన తమ్ముడు కార్తీలు వరద బాధితుల సహా యార్థం రూ.10లక్షలు ఆర్థికసాయం అందిం చి వారి ఉదారతను మరోసారి చాటుకున్నారు.. ఇదిలా ఉండగా సూర్య తన భారీ చిత్రం కంగువ తో బిజీగా ఉన్నారు. కార్తీ రీసెం ట్‌గా జపాన్ చిత్రంలో నటించి, తెలుగు, తమిళ ప్రేక్షకులకు చేరువైన విషయం విదితమే.



# 25 మిలియన్ వ్యూస్...

యువతరం నటుడు విశ్వక్‌సేన్ హీరోగా నేహాశెట్టి హీరోయిన్‌గా కృష్ణచైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా మాస్ యాక్షన్ రస్టిక్ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'.. ఈచిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంస్థలపై నాగవంశీ, సాయిసౌజన్య గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ 'సుట్టంగా.. సుసి ..' మెలో డియస్‌గా అందరినీ ఆకట్టుకుంటూ ప్రస్తుతం యూట్యూబ్‌లో 25 మిలి యన్‌కు పైగా వ్యూస్‌తో దూసుకు పోతోందని మేకర్స్ తెలిపారు. అను రాగ్ కులకర్ణి అద్భుతంగా పాడిన ఈ పాటకు శ్రీహర్ష ఈమని అద్భుతమైన లిరిక్స్ రాశారు..వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా మార్చి 8న విడుదల చేయ టానికి మేకర్స్ ఏర్పాట్లు ముమ్మ రం చేస్తున్నారు.



# కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు: నితిన్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్..ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ఠ్ మూవీస్ ,రుచిత ఎంరట్‌టైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్ మూవీస్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి, నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహ రించారు.. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా స్పెషల్ అన్నారు. ఇంతవరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదన్నారు.. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీ గారికి థాంక్స్ అన్నారు రాజశేఖర్‌గారు చేసిన మగాడు సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారని, ఆసినిమా హిట్ అయ్యిందికాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో



ఉన్నారని తెలిపారు.. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబటేన నేను హీరోగా ఉన్నానని అన్నారు. ఈసినిమా చూసిన నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారని . డిసెంబర్8న గట్టిగా కొట్టబోతున్నామని అన్నారు. నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తోందన్నారు. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సూపర్‌హిట్ కాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీలీల,సుధాకర్‌రెడ్డి, దర్శకుడు వక్కంతం వంశీ, రాజశేఖర్, జీవిత, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# ప్రామిసింగ్‌గా షారూఖ్ 'డంకీ' ట్రైలర్

బాలీవుడ్ స్టార్ హీరో షారూక్‌ఖాన్ హీరోగా ఈ ఏడాదిలో నటించిన మూడవ చిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. బాలీవుడ్ టాప్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీతో ప్లాన్ చేసిన చిత్రం డంకీ... మొదటి నుంచి మంచి బజ్ ఏర్పరచుకుంది.. ఈచిత్రాన్ని మంచి ఫన్‌ప్రోమోస్ పాటలతో ప్రమోట్ చేస్తూ వచ్చిన మేకర్స్ ఇపుడు సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ అదిరిపోయేలా ప్రామిసింగ్‌గా ఉంది.. షారూఖ్ తన గ్యాంగ్‌తో కలిసి ఇండియా నుంచి లండన్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో వారు వెళ్లటానికి ఎలా ప్రిపేర్ అయ్యారు. వారికి కచ్చితమైన ఇంగ్లీషు



రాదు,, అని వారిని రిజెక్ట్ చేయటం,,అలాగే ఎన్నో ఏళ్ల క్రితం భారత్‌లోకి అడుగుపెట్టినపుడు తెల్లవారిని వాళ్లకి హిందీ వచ్చా అని మనం అడిగామా? అని అలాంటివి హిరానీ మార్క్‌ను చూపిస్తు న్నాయి.. అలాగే వారు బోర్డర్ దాటే సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు లాంటివి డీసెంట్ యాన్‌ను కూడ దర్శకుడు ప్రజెంట్ చేశారు. షారూక్‌లో మూడు డిఫరెంట్ షేడ్ లుక్స్‌లో కూడ కన్పించటం, వీటితో సినిమా మంచి ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాజ్‌కుమార్ హిరానీ గౌరిఖాన్‌లు నిర్మాణం వహించగా, ప్రపంచ వ్యాప్తంగా మేకర్స్ డిసెంబర్ 21న సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

# మరింత పెరిగిన క్రేజ్

బాలీవుడ్‌లో ప్రస్తుతం బాగా విన్పిస్తున్న చిత్రాల పేర్లలో 'యానిమల్' ఒకటి.. భారీ అంచనాల మధ్యవిడుదలైంది. ఈచిత్రంలో బాలీవుడ్ సూపర్‌స్టార్ రణబీర్‌కపూర్ హీరోగా, రష్మిక మంద న్న హీరోయిన్‌గా నటిం చారు. కాగా టాలీవుడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రష్మికతోపాటు మరో యంగ్ నటి ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. ఆమే నటి త్రిప్తి దిమ్రి.. ఈసినిమా తర్వాత ఆమెకు భారీగా క్రేజ్ పెరిగినట్టు తెలిసింది. సోషల్ మీడియా లో కూడ ఈ భామకోసం చాలా మాట్లాడుతూ ఉండగా, ఆమెకు తన సోషల్ మీడియాలో కూడ సాలిడ్ లెవల్‌లో క్రేజ్ అమాంతంగా పెరిగింది. సినిమా రిలీజ్‌కు ముందుకు వరకు 6లక్షలమేరకు ఆమెకు ఫాలోవర్‌న ఉంటే ఈసినిమా రిలీజ్ అయినతర్వాత 1.5 మిలియన్‌కు చేరుకుంది.. దీంతో ఈ భామ ఇపుడు మంచి హాట్‌టాపిక్‌గా మారింది.



# యుఎస్‌లో మరో మార్క్ క్రాస్




రెబల్‌స్టార్ ప్రభాస్, శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం సలార్.. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించారు.. ఈచిత్రం నుంచి రీసెంట్‌ఆ వచ్చిన ట్రైలర్ సెన్సేష నల్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో అభిమానులు మరింత ఎగ్జయిటెడ్‌గా ఉన్నారు.. కాగా యుఎస్‌లో ప్రీమియర్‌లలో సలార్ తన హవా చాటుకుంటున్నట్టు తెలిసింది.. ఈసినిమా ఇపుడు జస్ట్ అడ్వాన్స్ సేల్స్‌లోనే నాలుగు లక్షల డాలర్లు మార్క్‌ను క్రాస్ చేసి హాఫ్ మిలియన్ దిశగా దూసుకెళ్తోంది.దీంతో సలార్‌పై ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది..

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తులాహ్వానం

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిమ్మాలమ్మ



వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టుల భర్తీకి ధరఖాస్తులాహ్వానిస్తున్నట్లు పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి.సిమ్మాలమ్మ మంగళవారం విలేకరులకు తెలిపారు. పాలకొండ మండలంలోని వి.ఆర్.వలస అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్టుకు, అలాగే వీరఘట్టం మండలం లోని మూలలంక మినీ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు. అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థినులు ధరఖాస్తులను ఈ నెల 6 నుంచి 14వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. నియమ నిబంధనల మేరకు వచ్చిన ధరఖాస్తుదారులను మాత్రమే ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుందన్నారు. పోస్టులకు ధరఖాస్తు చేసే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2023 జూలై 1 నాటికి 21-35 మధ్య వయస్సు కలిగి, స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత మహిళలు ఈ పోస్టులకు అర్హులని అన్నారు.

# 396 రూపాయలకే రూ.10లక్షల ప్రమాద బీమా

## -పోస్ట్ ఆఫీసులు సరికొత్త పథకం

వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

సంవత్సరానికి కేవలం 396 రూపాయలు చెల్లిస్తే 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా పొందే సరికొత్త పథకాన్ని పోస్ట్ ఆఫీసులో రూపొందించారు. పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్ వున్నవారు ఈ పథకాన్ని పొందవచ్చన్నారు. ఒకవేళ అకౌంట్ లేకపోతే 200 రూపాయలు అదనంగా చెల్లించి అకౌంట్‌ను ప్రారంభించి ఈ బీమా పొందవచ్చన్నారు. ఈ బీమా చెల్లించిన వారు అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందినా లేదా ప్రమాదవశాత్తు అంగచ్ఛేదం, పక్షవాతం గాని సంభవిస్తే 10లక్షల రూపాయలు ప్రమాదబీమా వర్తిస్తుందని పోస్టల్ శాఖ ప్రకటనలో తెలిపింది. అలాగే విద్యా ప్రయోజనం అమలు ఖర్చులు కింద లక్షల రూపాయలు, ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో వైద్యానికి రూ.60వేలు, బయట వైద్యం పొందితే రూ.30వేలు, కుటుంబ రవాణా ప్రయోజనం కింద రూ.25వేలు చెల్లించడం జరుగుతుందని వారు ప్రకటనలో తెలిపారు. అలాగే ఆసుపత్రుల్లో ఉండి వైద్యం చేయించుకుంటే రోజుకు వెయ్యి రూపాయలు వంతున 10 రోజులకు పదివేల రూపాయలు అంతే కాకుండా అంత్యక్రియ ప్రయోజనం కింద ఐదు వేల రూపాయలు పొందవచ్చునని వారు తెలిపారు. ఈ బీమా పథకంలో చేరవల్సిన వారు పోస్టు ఆఫీసులో సంప్రదించవచ్చని వారు ఆ ప్రకటనలో పొందుపరిచారు.

# ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు అప్‌గ్రేడ్‌కు రూ.100 కోట్లతో ప్రణాళికలు

ఎల్.ఎన్.పేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు సిద్ధమయ్యాయని ఆర్థిక మంత్రి బుగన్న రాజేంద్రనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్డిసీ) నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థలను పునర్నిర్మించడానికి సిద్ధమవుతుందన్నారు. అధిక నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని రూపొందించడంలో ఎపిఎస్ఎస్డిసీ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కియా మోటార్స్ ఎల్అండ్‌టీ, జెఎస్‌డబ్ల్యు, శామ్‌సంగ్, అల్ట్రాటెక్, షిండియర్ ఎలక్ట్రిక్, హ్యోండయ్ స్టీల్, జాన్సన్ లిఫ్ట్స్ అండ్ ఎస్కలేటర్స్ వంటి ప్రధాన పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం కూడా ఈ ప్రాజెక్టులో ఉంటుందన్నారు. ఇవన్నీ నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.

# ఆడుదాం ఆంధ్ర గేమ్స్ కిట్లు పంపిణీ

సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర గేమ్స్‌కు సంబంధించి కిట్లును ఎంపీడీఓ ప్రేమలీల ఆధ్వర్యంలో సచివాలయాలకు మంగళవారం పంపిణీ చేశారు. ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు చేతుల మీదుగా ఈ క్రికెట్ కిట్లు మండల పరిధిలోని అన్ని సచివాలయాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఉద్యోగులు కోసం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర గేమ్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొందల రామకృష్ణ, ఈఓపిఆర్‌డి గోపాలరావు, దండుగోపాలపురం పంచాయతీ సర్పంచ్ మార్పు అశోక్‌కుమార్, సచివాలయం డిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిపశువుల్లో శ్వాసకోశ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆముదాలవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త

శీతాకాలంలో పాడి పశువులు శ్వాసకోశ వ్యాధులు బారిన పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ రోణంకి ఆనందరావు అన్నారు. మంగళవారం కట్యాచార్యులపేట సచివాలయంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అధ్యక్షతన పశు విజ్ఞానబడి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏడి ఆనందరావు మాట్లాడుతూ చలి, మంచు, గాలి ఎక్కువగా ఉన్నందున శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పశువుల శాల చుట్టు తెరలు, గోనె సంచులు కట్టి లోపలకు గాలి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరు బయట ఆవును కడితే ఎండ తగిలేలా చూడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరాలి

## సచివాలయ నోడల్ ఆఫీసర్, ఏపిఎం కూర్మారావు



ఆముదాలవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంలో అతి ముఖ్యమైన అర్హత గల పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరాలని సచివాలయ నోడల్ ఆఫీసర్ ఏపిఎం పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం కొర్లకోట సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి విజయసాగర్ ఆధ్వర్యంలో జరిగిన వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో సిబ్బంది అందరూ బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓపిఆర్‌డి గోవిందరావు సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో గల 8 అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలు పూర్తి కావాలని హౌసింగ్ ఏఈ వి.ధర్మేంద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్‌కు సూచించారు. ఇంటి నిర్మాణం కోసం స్వయంశక్తి సంఘాలలో సభ్యులకు పెట్టుబడి అవసరాలకు 35వేలు రూపాయలు సంఘం ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతున్నట్లు ఎపిఎం కూర్మారావు వెల్ఫేర్ అసిస్టెంట్ అనూషకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు రంగారావు, రామకృష్ణతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతు గుండెల్లో మిచౌంగ్



శ్రీకాకుళం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్‌తో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొంత మేర వరి పంట కోతలు జరగడంతో నిద్రాహారాలు మాని పంట పొలాల్లో పంటను కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు చేతికొచ్చిన పంట వర్షపునీటిలో తడిచి పోతుందని భయంతో కుప్పలు పెడుతున్నారు. మండలంలో 10,200 ఎకరాల్లో వరిసాగు చేయగా ఇప్పటి వరకు సుమారు 600 ఎకరాల్లో కోతలు జరిగాయి. తుపాన్ హెచ్చరికతో రైతు గుండెల్లో మిచౌంగ్ తుపాన్ కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక సాగునీరు అందక రైతులు అతి కష్టమ్మీద వరి పంట సాగు చేశారు. పంట కోసం వేలకు వేలు పెట్టుబడి పెట్టారు. పండిన అరకొర పంట వస్తుందన్న సమయంలో మిచౌంగ్ తుపాన్ రైతులకు దడ పుట్టిస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో డబ్బులు వెచ్చించి రైతు కూలీలు పెట్టి కోత కోసంన పంటను కుప్పలు పెడుతున్నామని రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ తుపాన్ రైతులకు కంటిపై కునుకు లేకుండా చేస్తుంది.

# విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి



కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని రెండో అతిపెద్ద కూడలి అయిన మెట్టూరులో మంగళవారం విద్యుత్ షాక్ తగిలి కోడిపాత్రుని ప్రశాంత్ (21) అనే యువకుడు మృతి చెందాడు. మిచౌంగ్ తుపాన్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ స్తంభం వద్ద మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే చికిత్స కోసం కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. ప్రశాంత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతుడు ప్రశాంత్ గులివిందలపేటకు చెందిన వాడిగా తెలుస్తోంది. మృతుడు అయ్యప్ప మాలధారణలో ఉన్నాడు. ప్రశాంత్ కుటుంబం పేదింటి కుటుంబం కాగా చేతికి అంది వచ్చిన ఒక్కగానొక్క కొడుకు తుపాన్ కారణంగా అనంత లోకాలకు పోయాడని తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. మృతుడు తల్లిదండ్రులు రోదన చూపరులను కలచివేస్తుంది.

# అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల అధ్యక్షులు వి.వి.నాయుడు అన్నారు. స్థానిక బస్టాండ్‌లో అగ్రిగోల్డ్ వినియోగదారులు, ఏజెంట్ల నియోజకవర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. డిపాజిటర్ల, ఏజెంట్ల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. బాధితుల సొమ్మును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంస్థ సంక్షోభంలోకి వెళ్లి 9 ఏళ్లు పూర్తవుతున్నా న్యాయం జరగలేదని అన్నారు. ఈ నెల 11 వరకు దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. 14న కలక్టరేట్ ఎదుట ప్రదర్శన నిర్వహించి స్పందనలో ఫిర్యాదు చేస్తామని అన్నారు. డిసెంబర్ 29, 30 తేదీల్లో 30 గంటల విమోచన దీక్షలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయసింహా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆరేలమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాలిన నారాయణస్వామి, పసుపురెడ్డి వెంకటరావు, దున్న ప్రసాద్, గిరిబాబు, బాలకృష్ణ, బిద్యాదర బెహరా, తదితరులు పాల్గొన్నారు. వీరికి తెలుగుదేశం పార్టీ తరపున నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నందికి జాని, వూనా సంతోష్, జన్నెల సంతోష్, గిలాని, పైల నారాయణ, తదితరులు సంఘీభావం తెలిపారు.

# 7వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి స్పందన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకుఅవసరమో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బర్ల లక్ష్మణరావు, పటాన కృష్ణ, నందికి సోమేష్, గుజ్జు హనుమ, పటాన హరి, పటాన నీలాద్రి, నారాయణ, వలంటీర్లు పాల్గొన్నారు.

# కులగణనతో సామాజిక సుస్థిరత : కమిషనర్ రవిసుధాకర్



ఆముదాలవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సామాజిక సుస్థిరతకు కులగణన దోహదపడుతుందని కమిషనర్ ఎం.రవిసుధాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, తహశీల్దార్ అధ్యక్షతన కుల గణన సర్వే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాభివృద్ధిలో కులగణన ముఖ్య భూమిక అన్నారు. సర్వే చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి వివరించారు. కులగణనపై ఎటువంటి అపోహలకు తావు లేకుండా ఇంటింటికి వచ్చే సచివాలయ సిబ్బందికి ప్రజలు సహకరించి తగు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.గణపతిరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవినాగ్, నాయకులు డి.శ్యామలరావు, ఎ.ఉమామహేశ్వరరావు, జె.కె.వెంకటేశ్వరరావు, ఎస్.కామేశ్వరరావు, కె.రామకృష్ణ తదితర వార్డు సచివాలయ అడ్మిన్, రెవెన్యూ కార్యదర్శులు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ సైకాలజికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ రాజేశ్వరరావు

పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం జరిగిన అడ్వాన్స్‌డ్ సైకాలజికల్ అసోసియేషన్ (ఏపీఎ ఇండియా) రాష్ట్ర జాతీయ కార్యవర్గ ఎన్నికల్లో పాతపట్నంకు చెందిన ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణుడు, క్విస్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రాజేశ్వరరావు జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ బి.కృష్ణ భరత్ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది. అనంతరం నూతన జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు నేటి విద్యార్థుల్లో ఉత్పన్నమవుతున్న అనేక మానసిక రుగ్మతల ప్రభావం వ్యక్తులు, వ్యవస్థలపై ఎలా ఉంటుందన్న అంశంపై చర్చించారు. అనంతరం సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ బి.కృష్ణ భరత్ మాట్లాడుతూ ఎపిఎ ఇండియా ఇప్పటికే అనేక విశ్వ విద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలతో ఒప్పందం చేసుకుని విద్యార్థులకు ఉచితంగా మానసిక సేవలు అందిస్తుందన్నారు. యోగా రంగంలో, విద్యారంగంలో మానసిక శాస్త్రంలో రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో అనేక అవార్డులు పఅందుకున్న రాజేశ్వరరావు గొప్ప వ్యక్తి అని అన్నారు. కాగా ఎపిఎ ఇండియా జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ జి.రాజేశ్వరరావు ఎంపిక పట్ల పాతపట్నంకు చెందిన ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కె.చక్రపతి, కొల్లి లక్ష్మీనారాయణ, కాళ్ల రాజు, శాసనపురి మధుబాబు, తూలుగు తిరుపతిరావు, పూతి చంద్రభూషణం మాస్టారు అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంజీఆర్



పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

తుపాన్ నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంట చేతికి వచ్చే సమయమంటూ రైతులు ఇబ్బంది పడుతున్నారు. వరి ధాన్యం తడిసిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు నియోజకవర్గం ప్రజలకు మరియు ముఖ్యంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు తెలిపారు.

# పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో బైక్ వేలంపాట

పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పాతపటనం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఈ నెల 8వ తారీఖున ఫ్యాషన్‌ప్రో మోడల్ మోటార్ సైకిల్ వేలం పాట నిర్వహించబడుతుంది. కనుక ఎవరైనా ఆసక్తి కలవారు ఉంటే బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చని వేలం పాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని పాతపట్నం ఎస్సై మహమ్మద్ యాసిన్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బగ్గు

జలుమూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని కోనసింహాద్రిపేట, కిల్లివానిపేట, బోరవానిపేట, ఎచ్చెర్లవానిపేట గ్రామాల్లో రైతులు వద్ద ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం దారుణమని నేటికి చేతికి వచ్చిన పంటను బస్తాలలో నిల్వ చేసి రోడ్డులపై వేసి ఎదురు చూసి నిరీక్షిస్తున్న తరుణంలో మిచౌంగ్ పెను తుపాన్ వలన పంటకు నష్టం వాటిల్లుతుందన్నారు. రైతులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఇటువంటి సమయంలో రైతాంగానికి ఆదుకోవల్సిన పరిస్థితి ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# భూవివాదాల పరిష్కారంనకు రీసర్వే : ఎమ్మెల్యే కృష్ణదాసు



సారవకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

సారవకోట మండలంలో జగనన్న భూమి హక్కు పట్టాలు పంపిణీ కార్యక్రమం ఎంఎల్ఎ ధర్మాన కృష్ణదాసు చేతుల మీదుగా సమావేశ భవనంలో మంగళవారం ప్రారంభించారు. బ్రిటిష్‌వారి పరిపాలన అనంతరం భూరీసర్వే కార్యక్రమం సిఎం జగన్మోహన్‌రెడ్డి వంద కోట్లు నిధులు వెచ్చించి భూతగాదాలు లేకుండా పరిష్కరించే దిశగా ప్రారంభించానన్నారు. దీనిపై రైతు భరోసా పథకం ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందవచ్చన్నారు. ప్రజల సంక్షేమం కోసం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో 2లక్షల 40 వేల కోట్లు జమ చేశారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పాలన కొనసాగిస్తున్నారని గత ప్రభుత్వం పార్టీలు పరంగా ప్రజలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయించేవారన్నారు. వైస్ ఎంపీపీ రామారావు, పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు జి.వెంకటరావు, ఎఎంసి ఉపాధ్యక్షులు కొండయ్య, సర్పంచ్‌లు కృష్ణారావు, శంకర్‌బాబు, జెసిఎస్ అధ్యక్షులు తులసీదాసు, రాందాసు, ఐ.షన్ముఖరావు, కె.బాబూరావు, నిక్కు వెంకటకృష్ణారావు, వైకుంఠరావు, జె.అనిరుద్రుడు, రంజిత్,పార్టీ నాయకులు, అధికారులు, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్‌కమార్, ఎమ్మార్వో హనుమంతురావు, ఎంపీడీఓ రాంబాబు పాల్గొని 224 మంది లబ్ధిదారులకు 150 మందికి పట్టాలు ఇచ్చారు. మిగతా వారికి వారం రోజుల్లో పంపిణీ చేస్తామని తెలియజేశారు.

# ఎరువుల విక్రయాల్లో అక్రమాలపై ఆరోపణ

సంతకవిటి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



సంతకవిటి మండలం తలాడలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మి అక్రమంగా ఎరువులు విక్రయాలు చేస్తున్నారని ఐటిడిపి రాజాం నియోజకవర్గం అధ్యక్షులు బి.శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ మేరకు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నవీన్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మి ఎరువుల విక్రయాల్లో అక్రమాలు చేస్తున్నారని, ఈమె విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదన్నారు. తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# నేడు కూడా పాఠశాలలకు సెలవు

## -జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్

వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో పాఠశాలలకు బుధవారం కూడా సెలవును ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటన విడుదల ఏశారు. తుపాన్ ప్రభావం వలన భారీ వర్షాలు, 80 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న దృష్ట్యా పిల్లల సురక్షిత చర్యల్లో భాగంగా సెలవు ప్రకటించుటకు జిల్లా కలెక్టర్ అనుమతించారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు, సిబ్బంది వంట ఏజెన్సీలు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన పేర్కొన్నారు. కంపెన్సేటరీ సెలవుగా ప్రకటించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

# సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి



పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

సామాజిక సాధికార యాత్ర మూడవ విడతలో భాగంగా ఈనెల 29 వరకు మూడు ప్రాంతాల్లో 33 నియోజకవర్గాల్లో బస్సుయాత్ర చేపడుతున్నారు. దీనిలో భాగంగా డిసెంబర్ 12న పాతపట్నం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్ర చేపడుతున్నారని, నియోజకవర్గం 5 మండలాలకు సంబంధించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు డిసెంబర్ 12వ తేదీన జరిగే సామాజిక బస్సుయాత్రలో పాల్గొని దిగ్విజయం చేయాలని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు పిరియా విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలను చర్చించి సమస్యలను ప్రస్తావించి సమస్యల పరిష్కారం కొరకు సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అండ్ మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు పాల్గొన్నారు.

# మిచౌంగ్ తుపాన్ వలన జరిగిన పంట నష్టం అంచనా

మెళియాపుట్టి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల పరిధిలో సుమారు 16వేల ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు ఈ ఏడాది అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో పాటు నీటి సదుపాయం లేక ఇప్పటికే రైతులకి తీవ్ర నష్టం మరోవైపు మిచౌంగ్ తుపాన్ కారణంగా అకాల వర్షాలు పడటంతో చేతికందిన పంటను పలువురు పొలాల్లో వున్న చేనుకుప్పలు, అలాగే కోత యంత్రాల ద్వారా నూర్పిడి చేసిన ధాన్యంరాశులు, పంట పొలాల్లోనే పడిపోయిన చేనుతో రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లింది. కావున దయచేసి జరిగిన నష్టంపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులు తక్షణమే ప్రాథమిక దర్యాప్తు జరిపి అంచనాలను వేసి రైతన్నలకి తగు న్యాయం చేసే దిశగా ముఖ్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు నష్టపరిహారం అందేలా కృషి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగుదేశం, జనసేన పార్టీల తరపున కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం, జనసేన పార్టీ అధ్యక్షులు భాస్కర్‌గౌడ్, దుక్క బాలరాజు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, సీనియర్ నాయకులు బసవ భాస్కర్‌రెడ్డి, సవలాపురం చంటి, శశిభూషణ్, శోభన్‌బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల మరో స్వాతంత్ర్య పోరాట రథాయాత్ర



కంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో గల బీసీ కులాల మరో స్వాతంత్ర పోరాట రథాయాత్ర విజయవంతం చేయాలని ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. మంగళవారం కంచిలి రాధాకృష్ణ మందిరంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం బిసి కుల సంఘాల నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 7వ తేదీన కంచిలి జగన్నాథస్వామి దేవాలయం వద్ద బిసి కులస్తుల పిలుపు మేరకు మరో స్వాతంత్ర పోరాట రథాయాత్ర కార్యక్రమంను ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని బిసి కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిసిలకు 90 అసెంబ్లీ, 13 పార్లమెంటు స్థానాలు రాష్ట్ర రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని జాతీయ పార్టీలు 275 పార్లమెంట్ స్థానాలను బిసిలకు కేటాయించాలని ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసిలకు మహిళ సబ్‌కోటా కల్పించాలని కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గుణన చేపట్టాలి. బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు పని చేయుచున్న బిసి నాయకులు, కార్యకర్తలు అన్ని బిసి సంఘాలు, అన్ని కుల సంఘాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్రయాదవ్, సోంపేట జెడ్పీటీసీ నిమ్మన దాసు, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పిలక సంతు కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, కంచిలి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, రాష్ట్ర బిసి సంఘం యువజన ప్రధాన కార్యదర్శి కె.శివగోపి, కొత్తకోట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే భవిష్యత్తు

కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. మంగళవారం అదే పంచాయతీలో చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ఇంటింటా వివరించి ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలే ఆసక్తికరంగా ముందుకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు బూత్ కన్వీనర్ ఉప్పాడ జయరాం, కోట అప్పన్న, సీనియర్ కార్యకర్తలు బమ్మిడి ఫల్గుణరావు, ఉప్పాడ చలపతిరావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడు తున్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగిం చుకోవాలని ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ కోరారు. మంగళవారం మండలంలోని చీపుర్లుపాడు, శ్రీజగ న్నాథపురం పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి జన్ ఆరోగ్య కార్డులను మరియు 2024 క్యాలెండర్ ఆవిష్కరణ, ఉజ్వల పథకం ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, శ్రీజగన్నాథపురం సర్పంచ్ ప్రతినిధి నూక సత్యరాజు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, ఎఫ్ఎ భాను, డా.వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# శిష్టు వారి రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎంజీఆర్

కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం కొత్త పొన్నుటూరు గ్రామానికి చెందిన శిష్టు యుగంధర్ రేవతి దంపతుల కుమార్తె జ్ఞానితి రజస్వత మహోత్సవంలో మంగళవారం పాతపట్నం నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు రజస్వల ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆహ్వానం మేరకు రజస్వల కార్యక్రమానికి హాజరైన ఎంజీఆర్ రాక పట్ల శిష్టు కుటుంబీకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మామిడి గోవిందరావు వెంట పలువురు తెదేపా నేతలు, ఎంజీఆర్ మిత్ర బృంద సభ్యులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొరియాను ఓండించిన భారత్ జూనియర్ హాకీ టీమ్

**కౌలాలంపూర్:** జూనియర్ హాకీ ప్రపంచకప్‌లోభారత్‌శుభారంభంచేసింది. మంగళవారం జరిగిన తొలిపూల్ మానయచ్‌లో కొరియాను 4-2తో ఓడించింది. భారత ఆటగాడు అరైజీత్‌సింగ్ హుందాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగాడు. 11,16,41నిమిషాల్లోమూడు గోల్స్‌చేసాడు.అమన్‌దీప్ 30వ నిమిషంలో గోల్‌సాధించాడు. కొరియా తరపున దోహ్యాన్‌లిమ్ 38వ నిమిషంలోను,మింక్వాన్‌కిమ్ 45వ నిమిషంలోను గోల్స్‌చేసారు. మొదటి క్వార్టర్‌లో అరైజీత్‌పెనాల్టీ కార్నర్‌తో గోల్‌చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. రెండో క్వార్టర్‌లో అరైజీత్,అమన్‌దీప్ ఫీల్డ్ గోల్స్‌చేయడంతో మ్యాయచ్ అర్థభాగం ముగిసేసరికి భారత్ 3-0 ఆధిక్యంలో నిలిచింది. అనంతరం కొరియా ఆటగాళ్ల పుంజుకుని వెంటవెంటనే రెండు గోల్స్‌చేసారు. దీనికి కౌంటర్‌గా అరైజీత్ మరో ఫీల్డ్‌గోల్‌చేసి హ్యాట్రిక్‌సాధించాడు. ఈటోర్నీలో భారత్ 2001, 2016లో విజేతగా నిలిచింది. రెండేళ్లక్రితం భువనేశ్వర్‌లోజరిగినపోటీల్లో నాలుగోప్లేస్‌తో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం మెరుగైన ప్రదర్శనతో విజేత కావాలన్నలక్ష్యంతో ఉంది. కొరియాతోపాటు, కెనడా, స్పెయిన్‌తోకలిసి భారత్ పూల్‌సిలో ఆడుతుంది. పూల్‌ఎలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఆస్ట్రేలియా, చిలీ, మలేసియా, పూల్‌బిలో ఈజిప్టు, ఫ్రాన్స్, జర్మనీ, దక్షిణాఫ్రికా,పూల్ డిలో బెల్జియం, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లు ఉన్నాయి. ప్రతిపూల్‌లో తొలిరెండుస్థానాల్లో నిలిచినజట్లు క్వార్టర్స్ చేరతాయి.

# వార్నర్‌పై జాన్సన్ విమర్శలు మిస్‌ఫైర్!





**కాన్‌బెర్రా:** పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌కు డేవిడ్ వార్నర్ ఎంపికను తప్పుపడుతూ ఆసీస్ మాజీ పేసర్ మిచెల్ జాన్సన్‌చేసిన వ్యాఖ్యలు మిస్‌ఫైర్ అయ్యాయి. సొంతగడ్డపై ఆసీస్‌జట్టు పాకిస్థాన్‌తో టెస్టుమ్యాచ్ సిరీస్ ఆడనుంది. ఈనెల 14నుంచి మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం అవుతుంది. ఈసిరీస్‌లో టెస్టు ఫారానమట్‌కు వీడ్కోలు పలకనున్నట్లు వార్నర్‌ప్రకటించాడు. దీనితో ఆతడిని కూడా ఈసిరీస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపికచేసింది. ఘనంగా వీడ్కోలుపలకాలని చూస్తోంది. దీనిపై జాన్సన్ స్పందిస్తూ అసలు వార్నర్‌ను ఎందుకు ఎంపికచేసారు. ఫామ్‌లో లేక టస్టుల్లో ఆడటానికి ఇబ్బందిపడుతున్న ఒక వ్యక్తికి ఎందుకు తన చివరి టెస్ట్ ఆడే ఛాన్స్ ఇచ్చారు అని ప్రశ్నించాడు. బాల్‌టాంపరింగ్‌లోప్రధానపాత్రపోషించిన వార్నర్‌కు ఘన వీడ్కోలు అవసరమనా అని అన్నాడు. దీనిపై మాజీ ప్లేయర్లు జాన్సన్ తీరు తప్పుపడుతున్నారు. వార్నర్‌కు మద్దతుగా నిలిచారు. డేవిడ్ వార్నర్, స్టీవ్‌స్మిత్‌లు ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఎన్నో సేవలందించారని, వారు దేశానికి ఎలాంటి సేవలుచేసారు గుర్తించాలేకానీ విమర్శించడం పద్ధతికాదని ఉస్మాన్ ఖవాజా అన్నాడు. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ అసలు జాన్సన్ బాగానే ఉన్నాడా అని ప్రశ్నించాడు. మాజీ కెప్టెన్ క్లార్క్ కూడా వార్నర్‌కు మద్దతుగానిలిచాడు. వ్యక్తిగత దాడికి దిగడం మంచిది కాదన్నాడు.

# బ్యాడ్మింటన్‌తోనే నా జీవితం

## రిలేషన్‌షిప్‌పై పివిసింధు



**ముంబయి:** భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివిసింధు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై సూటిగా స్పందించింది. నేను ప్రస్తుతం సింగిల్.నాకు బ్యాడ్మింటన్ తప్ప మరో ఆలోచనలేదు. నా లక్ష్యంన ఒలింపిక్స్ దానికోసమే కష్టపడుతున్నా అని సిందు చెప్పింది.

బ్యాడ్మింటన్ కాకుండా మరో భాగస్వామి ఉండాలని మీరు భావిస్తున్నారా అని అడిగితే దానిగురించి నేనెప్పుడూ అంతగా ఆలోచించలేదని, అదంతా విధి అని భావిస్తా ఎలా రాసిపెట్టి ఉంటే అలాజరుగుతుందని సింధు జవాబిచ్చింది. ఎవరితోనైనా డేటింగ్‌చేసారి అన్న ప్రశ్నకు లేదు అని బదులిచ్చింది. ఇప్పటికే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన సింధు వచ్చే ఏడాదిజరగబోయే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవోతంద.ఇ మూడో ఒలింపిక్ పతకంపై గురిపెట్టిన ఈ సింధు ప్రస్తుతం బానయడినమంటన్ లెజెండ్ ప్రకాష్ పదుకొణె ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. ఇటీవల ఈ విషయాన్ని సింధు ఎక్స్‌లో పోస్టుచేస్తూప్రకాష్ పదుకొణెను తన మెంటార్‌గా పేర్కొంటూ పోస్టుపెట్టింది. మోకాలి గాయం కారణంగా ఇటీవలి ఫ్రెంచ్ ప్రీక్వార్టర్ ఫైనల్‌నుంచి మధ్యలోనే వైదొలిగిన సింధూ ఆ తర్వాత సయ్యద్ మోడీ టోర్నీకి దూరం అయింది. ఇపుడు ఆమె గాయంఉంచి కోలుకుంటోంది.

# మల్టీసిటీ ఫార్మాట్‌లో మహిళా ప్రీమియర్‌లీగ్

## ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన



**బెంగళూరు:** ఐపిఎల్ తరహాలోనే మహిళాప్రీమియర్‌లీగ్‌ను కూడా విభిన్న నగరాల్లోనిర్వహించాలని ఆర్సీబీ మహిళా జట్టు కెప్టెన్ స్మృతి మంధాన వెల్ల డించింది. అప్పుడే మహిళా లీగ్‌కూడా ప్రేక్షకుల ఆదరణచూరగొంటుందన్నారు. విభిన్న నగరాల్లో మా లీగ్ జరగాలనేది నాకోరిక అప్పుడు డబ్ల్యుపిఎల్ మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది. నిర్వాహకులు ఆదిశగా ఆలోచిస్తారని భావిస్తున్నానని అన్నది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆర్సీబీ నినాదాలమధ్య ఆడటం అంటే ఎంతో ఇష్టపడతానని స్మృతి వెల్లడించింది. భారత్‌లో మహిళలు క్రీడల్లో సతానత చాటుతున్నారని క్రికెట్‌లో ఇప్పటికే కామన్వెల్త్‌గేమ్స్, ఆసియా గేమ్స్‌లో పతకాలుసాధించామని తెలిపింది. పదేళ్లనుంచి పురుషులక్రికెట్‌తోపోలిస్తే మహిళాక్రికెట్ వృద్ధిలోకి వచినచందన్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ వరల్డ్‌గేమ్స్, ఆసియా క్రీడల్లో మహిళలు ఎక్కువ పతకాలు సాధించారని, చిన్న గ్రామాలు, పట్టణాలనుంచి వచ్చిన ఎంతోమంది క్రీడలను ఇష్టపడుతున్నారని అన్నది. అందుకే మహిళా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరింత మంచి ప్రదర్శన చూపిసానతరని స్మృతి మందాన అన్నది. డిజిటల్ హాకునకలు, టికెట్ల విక్రయాలతో రాబడికూడా భారీగానే వస్తుందని తెలిపింది. ఈనెల తొమ్మిదవ తేదీ ముంబయిలో మహిళాప్రీమియర్ లీగ్‌కు సంబంధించి వేలం జరగనున్న సంగతి తెలిసిందే.

# ఆఫ్రికా రికార్డును కొనసాగిస్తాం: షుక్రీ కాన్రాడ్



**జోహాన్స్‌బర్గ్:** నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలో పర్యటనకు వెళుతున్న భారత్‌తో ఒక కొత్త సీజన్‌ప్రారంభించబోతున్నామని దక్షిణాఫ్రికా కోచ్ షుక్రీ కాన్రాడ్ అన్నాడు. టెస్టుల్లో భారత్‌పై ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నిసానతమన్నాడు. బవుమా కెప్టెన్సీలోని సఫారీజట్టు రోహిత్ సేనతో టెస్టుల్లో తలపడుతుంది. స్వదేశంలో కాబటి మాపై ఒత్తిడి ఉన్నా పరిస్థితులు సానుకూలంగా ఉంటాయనిభావిస్తున్నట్లు తెలిపాడు. మంచి ఆరంభం దక్కితే దానిని కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుతో తలపడేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నామని, టెస్టుల్లో భారత్‌పై మాకు మంచి రికార్డు ఉంది. ఇపుడు బరిలోకి దిగుతున్న జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నాడు. దక్షిణాఫ్రికాకే గర్వకారణమైన రికార్డు కొనసాగిస్తామని కాన్రాడ్ అన్నాడు. రెండు జట్లు 42 టెస్టుల్లో తలపడ్డాయని, టీమిండియా 15 మానయచ్‌లు, దక్షిణాఫ్రికా 17 మానయచ్‌ల్లో గెలిచాయి. ఇక సఫారీజట్టు స్వదేశంలోనే 12 టెస్టుల్లో భారత్‌పై విజయం సాధించింది.



# బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తాం

## లండన్ కోచ్ బ్రెండెన్ మెక్‌కల్లం

**లండన్:** భారత్‌కు వచ్చే ఏడాదిజనవరిలో రానున్న ఇంగ్లండ్ జట్లు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ తలపడనుంది. 2023-25 సైకిల్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉండాలని ఇరుజట్లకు ఈసిరీస్ కీలకమైనది. ఈనేపథ్యంలో ఇందుకోసం ఇప్పటికే ఆయా జట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఎంపికపై ఇప్పటినుంచే దృష్టిసారించాయి. గత రెండేళ్లుగా ఇంగ్లండ్ టీమ్ టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్‌క్రికెట్‌తో దూసుకుపోతోంది. ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌మాట్లాడుతూ ఇంగ్లండ్ జట్టు భారత్‌లో కూడా బజ్‌బాల్ క్రికెట్‌తోనే గెలుసానతమని ప్రకటించాడు. బజ్‌బాల్‌తోకొన్ని మ్యాచ్‌ల్లో ఓటమిపాలయినా ఇంగ్లండ్ మాత్రం తన పంథా మార్చలేదు. ఆరీనసటీ ఇన్నొవేషన్ ల్యాబ్‌లీడర్స్ మీట్ ఇండియాలో పాల్గొన్న బ్రెండెన్ మెక్‌కల్లమ్ బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తామని ధీమా ప్రకటించాడు. గతంలోనే ఎన్నోసార్లు రుజువయిందన్నాడు. బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని, ఇంగ్లండ్ జట్టుపై మాకు నమ్మకం ఉందన్నాడు. తొలిటెస్టు జనవరి 25-29హైదరాబాద్‌లోజరుగుతుంది. రెండోటెస్టు విశాఖలో ఫిబ్రవరి 2-6మధ్య మూడో టెస్టుఫిబ్రవరి 15-19 తేదీల్లో రాజ్‌కోట్‌లోను, నాలుగోటెస్టు ఫిబ్రవరి 23-27మధ్య రాంచీలోను, ఐదోటెస్టు మార్చి 7-11 తేదీలలో ధర్మశాలలోను జరుగుతాయి.

# వాణిజ్యం

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ఎస్అండ్‌పి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్ 2030నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్' అంచనా వేసింది. 2023-24లో దేశ జిడిపి వృద్ధి 6.4శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే యేడాది ఇది 6.9శాతానికి, 2026-27 నాటికి ఏడు శాతానికి చేరుతుందని లెక్కగట్టింది. ఈ క్రమంలో 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదికను విడుదల చేసింది. వచ్చే మూడేళ్లలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని ఎస్అండ్‌పి తెలిపింది. ప్రస్తుతం మన దేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. మన కంటే ముందు అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అతిపెద్ద తయారీ కేంద్రంగా నిలవడమే ఇప్పు డు భారత్ ముందున్న సవాల్ అని ఎస్అండ్‌పి తెలిపింది. ఇది దేశానికి ఒక పెద్ద అవకాశమని పేర్కొంది. సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాల్సి న అవసరం ఉందని ఎస్అండ్‌పి నివేదిక అభిప్రాయపడింది. దీనికి బలమైన లాజిస్టిక్స్ ఫ్రేమ్‌వర్క్ అవసరమని పేర్కొంది. మరోవైపు భారత శ్రామిక వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ఇంకా వెలికితీయాల్సి ఉందని తెలిపింది. అందుకోసం కార్మికులు, ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చాలని సూచించింది. మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపింది. వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ విస్తరణకు ఉపకరిస్తుందని ఎస్అండ్‌పి తెలిపింది. ముఖ్యంగా ఆర్థిక, వినియోగదారు ఆధారిత సాంకేతికతల వృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొంది. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఆవిష్కరణల నేపథ్యంలో దేశ వాహన రంగం వృద్ధి దశలో ఉందని తెలిపింది.



# స్వస్తిక్ ప్లాస్కాన్ లిస్టింగ్ భేష్




**ముంబై, డిసెంబరు 5:** ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ బిఎస్ఇ ఎస్ఎంఇలో 39.65శాతంతో రూ.120.10 రేటు వద్ద బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. అయితే కొంతసేపటికే ఐపిఒ షేర్ ధర రూ.16.10 స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో కొంత క్షీణతను స్టాక్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరుకు ఐపిఒ విక్రయ ధరను రూ.80 నుంచి రూ.86గా ప్రకటించింది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించింది. దీని ప్రకారం ఒక లాట్ పెట్టుబడి కోసం పెట్టుబడిదారులు రూ.1,37,600 కనీసం పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ ముందుగా యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.11.60 కోట్లను సమీకరించింది. స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ నవంబరు 24 నుంచి నవంబరు 29 వరకు పెట్టుబడిదారులకోసం తెరవబడింది. తాజా ఐపిఒ నుంచి రూ.40,76 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 47.39 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఐపిఒకి ముందర కంపెనీలో 60 శాతం వాటాను కలిగి ఉన్న ప్రమోటర్లు ప్రస్తుతం 43.81 శాతం వాటాను కలిగి ఉన్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు, మెషినరీ కొనుగోలుకు, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, మూలధన అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది.

# జీతాల కోసం ఇల్లు తాకట్టు!

**ముంబై, డిసెంబరు 5:** దేశంలో అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ అయిన బైజూస్ దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఉద్యోగుల జీతాలు, ఇతర చెల్లింపులకు కూడా డబ్బులు కొరవడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్ ఉద్యోగుల జీతాలకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకునేందుకు ఏకంగా తన ఇంటిని తాకట్టుపెట్టినట్లు వెల్లడైంది. తన పేరుమీద ఉన్న ఇంటితో పాటు కుటుంబసభ్యుల పేరుపై ఉన్న ఇతర ఆస్తులను కూడా తాకట్టుకి వినియోగించినట్లు వెల్లడైంది. 12 మిలియన్ డాలర్లను అప్పుగా పొందేందుకు బెంగళూరులో రెండు ఇళ్లతో పాటు నిర్మాణంలో ఉన్న మరో విల్లాను దీనికోసం తాకట్టుపెట్టారని వినికిడి. గత వారాంతంలో కొంతమంది ఉద్యోగులకు జీతాలు అందనిమాట నిజమే. మిగిలిన వారికి తాకట్టు ద్వారా వచ్చిన డబ్బుతో చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిసింది. కంపెనీ మునిగిపోకుండా ఉండేలా చూసేందుకు వ్యవస్థాపకుడు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపి స్తోంది. ఇదే క్రమంలో స్టార్టప్ తన అమెరికా ఆధారిత పిల్లల డిజిటల్ రీడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను సుమారు 400 మిలియన్ డాలర్లకు విక్రయించే ప్రక్రియలో ఉంది. ఇదే క్రమంలో బైజూస్ 2022 ఆడిటెడ్ ఫైనాన్షి యల్ రిపోర్టులను ఆమోదించేందుకు యాన్యువల్ జనరల్ మీటింగ్ కోసం తాజాగా పిలుపునిచ్చింది. ఫైనాన్షియల్ లను ఆమోదించడం సహా పలు విషయాలను సమావేశంలో చర్చించాలని కంపెనీ యోచిస్తోంది. గతంలో బైజూస్ మేనేజ్‌మెంట్ తన పెట్టుబడిదారులతో కంపెనీ సెప్టెంబర్ చివరి నాటికి 2022 ఫలితాలను, డిసెంబరు చివరి నాటికి 2023 ఫలితాలను విడుదల చేస్తుందని అంగీకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత తరుణంలో కంపెనీ లిక్విడిటీ కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. లిక్విడిటీ పరిస్థితి ప్రమాదకరంగా మారినవేళ ఆస్తుల విక్రయంపై సీనియర్ మేనేజ్‌మెంట్‌ను కలవడానికి బైజు రవీంద్రన్ చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.




# యేడాది కనిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** భారత సేవల రంగం వరుసగా రెండవ నెలా యేడాది కనిష్టానికి బలహీనపడింది. ఈ మేరకు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ సర్వేలో వెల్లడించింది. కొత్త ప్రాజెక్టులు నెమ్మదించడం, ఔట్‌పుట్ తగ్గిన కారణంగా అక్టోబర్ నెలలో పిఎంఐ సూచి 58.4 పాయింట్ల నుంచి నవంబర్‌కు 56.9పాయింట్లకు తగ్గింది. ట్రాన్స్‌పోర్ట్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ సహా దాదాపు 400 సేవల రంగ కంపెనీలకు చెందిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను ఎస్అండ్‌పి గ్లోబల్ మంగళవారం విడుదల చేసింది. దేశీయంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గడం, డిమాండ్ స్థిరంగా ఉండడంతో సేవల రంగ కార్యకలాపాలు పెరిగాయి. కొత్త ప్రాజెక్టులు, ఔట్‌పుట్ తక్కువ విస్తరణ వల్లే వృద్ధి నెమ్మదించింది. అయినప్పటికీ వృద్ధి దీర్ఘకాల సగటు ఎక్కువగానే ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఈ యేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య సేవల రంగ పిఎంఐ సగటున 60 పాయింట్ల కంటే ఎక్కువగానే నమోదైంది. కొత్త క్లయింట్స్, డిమాండ్ మద్దతుతో ఈ వృద్ధి కొనసాగింది. కానీ మూడవ త్రైమాసికంలో ఇది నెమ్మదించింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎక్కువగా నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 431 పాయింట్లు పెరిగి 69,381 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 168 పాయింట్లు పెరిగి 20,855.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 581 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 204 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు లాభాల విధ్వంసాన్ని సృష్టించాయి. అదానీ స్టాక్స్ దాదాపు 17శాతం మేర లాభపడ్డాయి. దీంతో వాటి మార్కెట్ విలువ 14 లక్షల కోట్ల రూపాయలను అధిగమించింది. ఎన్ఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్, బ్రిటానియా, కోటాన్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్‌తోపాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ గెయినర్లుగా నిలిచాయి. ఇదే క్రమంలో ఎల్‌టిఐఎం, హిందుస్థాన్ యూనిలీవర్, దివీస్‌ల్యాబ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఒఎన్‌జిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# మెటాకు స్పానిష్ మీడియా ఝలక్..

**వాషింగ్టన్, డిసెంబరు 5:** నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో గూగుల్ వంటి పలు దిగ్గజ కంపెనీలు విచారణను ఎదుర్కొంటున్నాయి. తాజాగా ఈ జాబితాలోకి ఫేస్‌బుక్ కూడా వచ్చిచేరింది. ప్రస్తుతానికి ఓ దేశమే గొంతెత్తినా, రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఫేస్‌బుక్ బాస్ మెటాకు గట్టి షాక్ తగిలింది. స్పానిష్ మీడియా ఏకంగా 5వేల కోట్ల మేర దావా వేసింది. భవిష్యత్తులో యూరోపియన్ యూనియన్ అంతటా ఇదే చర్య పునరావృతం కావచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. అడ్వర్టైజింగ్ మార్కెట్లో అనైతిక పోటీతత్వం విషయమై ఈ దుమారం చెలరేగినట్లు తెలుస్తోంది. స్పెయిన్‌కు చెందిన 83 మీడియా అవుట్‌లెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సమూహం, ఫేస్‌బుక్ యాజమాన్యం చర్యలను ఖండించింది. 2018-2023 మధ్య ఈయూ డేటా ప్రొటెక్షన్ నియమాలను మెటా ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని కోరుతూ కమర్షియల్ కోర్టులో వార్తాపత్రికలు సమిష్టిగా దావా వేసినట్లు ఓ మీడియా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారుల వ్యక్తిగత డేటాను మెటా మితిమీరి ఉపయోగించినట్లు స్పానిష్ మీడియా సంస్థలు ఆరోపించాయి. ఈ సమాచారం ఆధారంగా పర్సనల్ యాడ్స్ రూపొందించి, అన్యాయంగా ప్రయోజనాలను పొందినట్లు వాదించాయి. అయితే ఇప్పటివరకు దీనిపై తమకు లీగల్ నోటీసులేవీ అందలేదని మెటా వర్గాలు వెల్లడించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.